

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 429 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 26 ఫిబ్రవరి 2026 | వెల : 4/-




# రైతు భరోసా లేనట్టేనా?

యాసంగి సాగు మధ్య దశలోకి వచ్చినా అందని పెట్టుబడి సాయం

నిరాశ చెందుతున్న రైతులు

ప్రస్తుత యాసంగి సీజన్ పంటల సాగు మధ్య దశకు చేరుకున్నా పెట్టుబడి సాయంపై ప్రభుత్వం నుంచి ప్రకటన వెలువడకపోవడంపై రైతులు నిరాశ

## పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నిధుల విడుదల ఆలస్యం




హైదరాబాద్

అర్హులైన రైతులందరికీ పెట్టుబడి సాయం కింద రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా అందిస్తోంది. అయితే, ప్రస్తుత యాసంగి సీజన్ పంటల సాగు మధ్య దశకు చేరుకున్నా పెట్టుబడి సాయంపై ప్రభుత్వం నుంచి ప్రకటన వెలువడకపోవడంపై రైతులు నిరాశ చెందుతున్నారు. తాజాగా జరిగిన మంత్రివర్గ సమావేశంలో భరోసాపై నిర్ణయం తీసుకుంటారని రైతులు భావించారు. అయితే పెట్టుబడిసాయం విడుదలపై ఎలాంటి సమాచారం రాకపోవడంతో ఈసారి రైతు భరోసా లేనట్లేనా అనే సందేహం రైతుల్లో వ్యక్తమవుతోంది.

**షెడ్యూల్ దాటినా..**

గడిచిన వానాకాలం సీజన్‌లో జిల్లాలోని 2,98,472 మంది రైతులకు పెట్టుబడి సాయం కింద రూ. 326.03 కోట్లు జమ చేశారు. యాసంగి సీజన్ కోసం షెడ్యూల్ ప్రకారం గతేడాది డిసెంబర్‌లోనే రైతుల ఖాతాల్లో ఎకరానికి రూ. 6వేల చొప్పున సాయం సొమ్ము జమ చేయాల్సి ఉంది. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నిధుల విడుదల ఆలస్యమైందని రైతులు భావించారు. ఎన్నికల తంతు ముగియడంతో పెట్టుబడి సాయం వస్తుందని నిరీక్షించినా నిరాశే మిగిలిందని రైతులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం స్పందించి రైతు భరోసాకు నిధులు విడుదల చేస్తే ఊరట లభిస్తుందని అంటున్నారు.



## రైతుబంధుకు ఎగనామం

- రైతన్నల ఉసురు పోసుకుంటున్న కాంగ్రెస్ సర్కార్ : హరీష్‌రావు
- ఓట్ల కోసం అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాధాన్యతలు ఇప్పుడు పూర్తిగా మారిపోయాయి
- పాలకుల విలాసాలకు, బడా కాంట్రాక్టర్ల కమీషన్లకు ప్రజాధనాన్ని మంచినీళ్లలా ఖర్చు చేస్తున్నారు
- ఎన్నికల ముందు ఎకరానికి రూ.15వేలు ఇస్తామని రైతులను నిలువునా మోసం చేసి, ఇప్పటికే రెండు సీజన్ల రైతుబంధుకు ఎగనామం పెట్టారు

### పింఛన్ల పెంపు, మహిళలకు సాయం..

# డేట్ ఫిక్స్?

- 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ సమావేశాలు మార్చి 16 నుంచి ప్రారంభం కానున్నాయి
- మార్చి 20వ తేదీన ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు
- ఈ బడ్జెట్‌లో మూడు కీలక పథకాలకు భారీగా నిధులు కేటాయించనున్నట్లు సమాచారం
- మహిళా సాధికారత లక్ష్యంగా ప్రతి అర్హులైన మహిళకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం అందించే పథకంపై ప్రభుత్వం తుది కసరత్తు
- ప్రభుత్వ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచిత ల్యాప్‌టాప్‌లు అందించే కొత్త స్కీమ్‌ను ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రవేశపెట్టనుంది



హైదరాబాద్


రాష్ట్రంలోని లబ్ధిదారులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న వృద్ధాప్య పింఛన్ల పెంపు, మహాలక్ష్మి పథకం (నగదు సాయం) మరియు విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల పంపిణీ వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చేందుకు సిద్ధమైంది. రానున్న బడ్జెట్ సమావేశాల్లో వీటికి నిధులు కేటాయించి, అధికారికంగా ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. నిధుల అందుబాటుపై ఆర్థిక శాఖ ఇప్పటికే సీఎంకు నివేదించింది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ సమావేశాలు మార్చి 16 నుంచి ప్రారంభం కానున్నాయి. మార్చి 20వ తేదీన ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క - మిగతా3లో



## ఇద్దరు రష్యన్ మహిళలతో సంబంధాలు ఉన్నాయి కానీ

- ఎప్‌స్టీన్ కుంభకోణంపై బిల్‌గేట్స్
- ఎప్‌స్టీన్స్‌తో సంబంధాలు ఉండటంపై క్షమాపణలు చెప్పిన బిల్‌గేట్స్
- ఆయన నేరాల్లో భాగస్వామ్యం కాలేదని స్పష్టీకరణ

2



## ఎన్నికల కోసం లగ్జరీ ప్రచార వాహనాలు

- రోల్స్ రాయిస్ తరహా ఫీచర్లు
- ధర రూ.కోట్లకు పైనే!
- కోయంబత్తూరులో అత్యాధునిక ఎన్నికల ప్రచార వాహనాలు తయారీ
- అందులో కంప్యూటర్లు, ఎల్ఈడీ స్క్రీన్లు
- రోల్స్ రాయిస్ తరహా ఫీచర్లు!

2



## ఇళ్లంతా నోట్ల కట్టలే!

- ప్రభుత్వ అధికారి ఇంట్లో రూ.4 కోట్ల నగదు స్వాధీనం
- చరిత్రలో ఇదే తొలిసారి!
- ఒడిశాలో బయటపడ్డ మరో అధికారి బాగోతం
- గనుల శాఖ అధికారి ఇంట్లో రూ.4 కోట్ల నగదు స్వాధీనం
- దేబబ్రత మహంతిని అరెస్టు చేసిన పోలీసులు
- భువనేశ్వర్‌లో రెండంతస్తుల భవనంలో 130 గ్రా.బంగారం గుర్తింప

## 'పాత నేతలు శాశ్వతంగా ఉండలేరు



- కొత్త తరాన్ని ఆహ్వానించాల్సిందే'
- డీకే శివకుమార్ కీలక వ్యాఖ్యలు
- కర్ణాటక ఉపముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు
- కొత్త ఎమ్మెల్యేల డిమాండ్‌కు పూర్తి మద్దతు

## ఇళ్లంతా నోట్ల కట్టలే!




ఒడిశాలో ఓ చిన్న లంచం కేసు దర్యాప్తు భారీ అవినీతి కుంభకోణాన్ని బయటపెట్టింది. రూ.30 వేల లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ప్రభుత్వ అధికారి ఇంట్లో కోట్ల రూపాయల నగదు లభించడంతో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేగింది. విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్న నగదు పరిమాణం చూసి వారు కూడా ఆశ్చర్యానికి గురయ్యారు. ఒడిశాలోని కటక్ సర్కిల్ గనులశాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేస్తున్న దేబ్రత మహంతి అవినీతి ఆరోపణలపై అరెస్టయ్యాడు. లైసెన్స్ పొందిన ఓ బొగ్గు వ్యాపారి నుంచి డిపో నిర్వహణ, రవాణా అనుమతుల కోసం రూ.30 వేల లంచం డిమాండ్ చేసినట్లు ఫిర్యాదు అందడంతో ఒడిశా విజిలెన్స్ డైరెక్టరేట్ అధికారులు ఉచ్చు వేశారు. మంగళవారం రాత్రి లంచం తీసుకుంటున్న సమయంలోనే ఆయనను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అరెస్టు అనంతరం కేసు నమోదు చేసి, బుధవారం ఉదయం నుంచి మూడు చోట్ల ఏకకాలంలో సోదాలు చేపట్టారు. భువనేశ్వర్?లోని ఆయన నివాస ఫ్లాట్, భద్రక్ జిల్లాలోని స్వగ్రామ ఇల్లు, అలాగే కటక్‌లోని కార్యాలయంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సోదాల్లో బయటపడిన నగదు చూసి అధికారులు షాక్‌కు గురయ్యారు. భువనేశ్వర్‌లోని అపార్ట్‌మెంట్‌లో ట్రాలీ బ్యాగులు, అల్మారాలు, డ్రాయర్లలో దాచిపెట్టిన నగదును లెక్కించగా రూ.4 కోట్లకు పైగా ఉన్నట్లు గుర్తించారు. లెక్కల్లో చూపించని ఈ మొత్తం నగదును స్వాధీనం చేసుకున్నారు. ఇంకా లెక్కింపు ప్రక్రియ కొనసాగుతుందని విజిలెన్స్ వర్గాలు తెలిపాయి. అదనంగా ఆయన కార్యాలయంలోని టేబుల్ డ్రాయర్‌లో మరో రూ.1.20 లక్షల నగదు కూడా పట్టుబడింది. ఇదే కాకుండా మహంతికి చెందిన మరిన్ని ఆస్తులు కూడా వెలుగులోకి వచ్చాయి. భువనేశ్వర్ సమీపంలోని పహాలా ప్రాంతంలో సుమారు 2,400 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న రెండంతస్తుల భవనం, దాదాపు 130 గ్రాముల బంగారు ఆభరణాలను అధికారులు గుర్తించారు. ఇవన్నీ ఆయన అధికారిక ఆదాయానికి మించి ఉన్నాయని అనుమానిస్తున్నారు. స్థిర, చరాస్తుల పూర్తి వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. విజిలెన్స్ అధికారులు చెబుతున్న ప్రకారం, ఒడిశా చరిత్రలో ఒకే అధికారి ఇంటి నుంచి ఇంత పెద్ద మొత్తంలో నగదు స్వాధీనం కావడం ఇదే తొలిసారి. గతంలో కూడా పలువురు అధికారులపై సోదాలు జరిగి కోట్లు బయటపడినప్పటికీ, ఈ స్థాయి నగదు ఎప్పుడూ దొరకలేదని పేర్కొన్నారు.

మహంతి ఉద్యోగ ప్రస్థానం కూడా పరిశీలనలోకి వచ్చింది. 2004లో జూనియర్ మైనింగ్ ఆఫీసర్‌గా ప్రభుత్వ సేవలో చేరిన ఆయన బాలంగీర్, బారిపద, బెర్హంపూర్, కటక్, భువనేశ్వర్ తదితర ప్రాంతాల్లో విధులు నిర్వర్తించారు. తరువాత ప్రమోషన్లు పొందుతూ ఇటీవలే కటక్ సర్కిల్ డిప్యూటీ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అయితే కొద్ది కాలంలోనే అవినీతి ఆరోపణలతో చిక్కుకోవడం సంచలనంగా మారింది. భువనేశ్వర్ విజిలెన్స్ విభాగం ఎస్పీ సరోజ్ కుమార్ సామల్ మీడియాతో మాట్లాడుతూ, మహంతిని స్పెషల్ విజిలెన్స్ కోర్టులో హాజరుపరుస్తామని, అతని ఆస్తులపై సమగ్ర విచారణ చేపడతామని తెలిపారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసి మరిన్ని వివరాలు సేకరిస్తున్నామని చెప్పారు. రూ.30 వేల లంచం కేసుతో మొదలైన ఈ దర్యాప్తు కోట్ల రూపాయల అక్రమ సంపాదనను బయటపెట్టడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ప్రభుత్వ శాఖల్లో అవినీతి ఎంతగా వేర్లు వేసిందనే ప్రశ్న మళ్లీ ముందుకు వచ్చింది. విజిలెన్స్ శాఖ చర్యలతో ఇతర అవినీతి అధికారులకు ఇది గట్టి హెచ్చరికగా మారింది.

## ఇద్దరు రష్యన్ మహిళలతో సంబంధాలు ఉన్నాయి కానీ

సంచలనం సృష్టించిన ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణంలో తన పేరు ఉండటంపై మైక్రోసాఫ్ట్ సహవ్యవస్థాపకుడు బిల్ గేట్స్ స్పందించారు. ఎప్‌స్టీన్స్‌తో సంబంధాలు ఉన్నాయని, కానీ ఆయన నేరాల్లో భాగస్వామ్యం కాలేదని స్పష్టం చేశారు. జెఫ్రీ ఎప్‌స్టీన్స్‌తో తనకు సంబంధం ఉండటంపై బిల్ గేట్స్ తన గేట్స్ ఫౌండేషన్ సిబ్బందికి క్షమాపణలు చెప్పారు. తాను చట్టవిరుద్ధంగా ఏ పని చేయలేదని ఆయన స్పష్టం చేశారు. అయితే ఇద్దరు రష్యన్ మహిళలతో సంబంధాలు ఉన్నాయని ఆయన అంగీకరించడం గమనార్హం. నేరాల్లో మాత్రం భాగస్వామ్యం లేదని 'ది వాల్ స్ట్రీట్ జర్నల్' ఇంటర్వ్యూలో ఈ అంశాలను పేర్కొన్నారు. ఎప్‌స్టీన్స్‌తో సంబంధాలు, అతని సమావేశాలలో గేట్స్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్‌లు పాల్గొనడం తాను చేసిన తప్పు అని అంగీకరించారు. ఎప్‌స్టీన్ నేరాలు తమ ఫౌండేషన్ విలువలకు, లక్ష్యాలకు వ్యతిరేకమని తెలిపారు. ఎప్‌స్టీన్‌తో సంబంధాలు తమ ప్రతిష్ఠకు సంబంధించిన అంశమని పేర్కొన్నారు.

## 8వ తరగతిలో వివాదాస్పద పాఠం.. స్పందించిన కేంద్ర ప్రభుత్వం




'నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రిసెర్చ్ అండ్ ట్రెయినింగ్ 8వ తరగతి సోషల్ పుస్తకంలో 'న్యాయవ్యవస్థలో అవినీతి' అనే అంశాన్ని ప్రవేశపెట్టింది. అయితే ఇలాంటి పాఠ్యాంశాన్ని పాఠ్య పుస్తకంలో చేర్చడం వివాదానికి దారితీసింది. ఈ విషయంపై సుప్రీంకోర్టు కూడా తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. న్యాయవ్యవస్థ ప్రతిష్ఠకు భంగం కలిగించే చర్యలను తాము సహించబోమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి హెచ్చరించారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ వర్గాలు స్పందించాయి. వివాదాస్పదమైన ఆ పాఠ్యాంశాన్ని తొలగించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నాయి. అలాంటి అంశాలను చేర్చకుండా ఉండాల్సిందన్న అభిప్రాయం వ్యక్తంచేశాయి. అవి ఆమోదయోగ్యమైనవి కావని, వాటి స్థానంలో స్ఫూర్తిదాయక అంశాలు చేర్చాల్సిందని అభిప్రాయపడ్డాయి. ఈ మేరకు జాతీయ మీడియాలో కథనాలు ప్రచురితమయ్యాయి. ఎన్సీఈఆర్టీ 8వ తరగతి విద్యార్థులకు న్యాయవ్యవస్థలో అవినీతి గురించి బోధిస్తోందని సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సుప్రీంకోర్టు దృష్టికి తీసుకురావడంతో.. దీనిపై అత్యున్నత న్యాయస్థానం తీవ్రంగా స్పందించింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆ పాఠ్యాంశాన్ని తొలగించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

# 'పాత నేతలు శాశ్వతంగా ఉండలేరు

కర్ణాటక మంత్రివర్గంలోకి కొత్త రక్తానికి అవకాశం కల్పించాలని ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పష్టం చేశారు. పాత తరం నాయకులు ఎప్పటికీ కొనసాగలేరని, పార్టీ భవిష్యత్తు కోసం తాజా ఆలోచనలు అవసరమని పేర్కొన్నారు. మంగళవారం మీడియా సమావేశంలో పాల్గొన్న శివకుమార్ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. తొలిసారి ఎన్నికైన ఎమ్మెల్యేలకు కేబినేట్?లో స్థానం కల్పించాలన్న డిమాండ్‌కు మద్దతు తెలిపారు. తన కేబినేట్ సహచరుడు హెచ్‌సీ మహాదేవప్ప చేసిన దళిత ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై స్పందిస్తూ, రాష్ట్రంలో నాయకత్వ మార్పు గురించి తనకు ఎలాంటి సమాచారం లేదని శివకుమార్ తెలిపారు. మహాదేవప్ప చేసిన వ్యాఖ్యలను వినినట్లు చెప్పారు. ఆయన హైకమాండ్‌కు దగ్గరగా ఉంటారని, మార్పునకు సంబంధించి మంత్రి మహదేవప్ప వద్ద సమాచారం ఉండి ఉంటుందని తెలిపారు. అందుకే దళిత నాయకుడు ముఖ్యమంత్రి కావాలని వ్యాఖ్యలు చేసి ఉంటారని అన్నారు. కానీ తన దగ్గర మాత్రం ఎలాంటి సమాచారం లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా మంత్రుల వ్యాఖ్యలపై నిశ్శబ్దంగా ఉన్నారన్న విమర్శలపై శివకుమార్ స్పందించారు. మంత్రులు, ఎమ్మెల్యేలను నియంత్రించాల్సింది ముఖ్యమంత్రే అని తెలిపారు. పార్టీకి సంబంధించిన విషయాలను తాను ఎప్పటికప్పుడు అధిష్ఠానంతో చర్చిస్తూ వస్తున్నానని తెలిపారు.



### దిల్లీకి వెళ్తా- అందులో కొత్త ఏం లేదు : డీకే

తనను, ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను దిల్లీకి పిలిచారనే వార్తలపై స్పందిస్తూ, తనకు ఎలాంటి కాల్స్? రాలేదని స్పష్టం చేశారు. తన శాఖకు సంబంధించిన పనుల కోసం దిల్లీకి వెళ్లాల్సి ఉందని శివకుమార్ తెలిపారు. మంత్రి సతీశ్ జార్ఖిహొళి సీనియరు నాయకుడని, తనతో కలిసి కార్యాధ్యక్షునిగా సేవలు అందించారని పేర్కొన్నారు. వారానికి ఒకసారైనా తామిద్దరం మాట్లాడుకుంటామన్నారు. పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకురావడమే మా నాయకులందరి ఏకైక అజెండా అని చెప్పారు. "నేను దిల్లీకి వెళ్తాను. దాని గురించి కొత్తగా ఏదైనా ఉందా? నేను ఎవరి అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదు. నేను అనేక విద్యా సంస్థలను నిర్వహిస్తున్నా. ఆ విషయాలకు సంబంధించి నేను దిల్లీకి వెళ్తున్నా. హైకమాండ్ నాయకులను కూడా కలుస్తాను. అలాగే రాహుల్ గాంధీ, సోనియా గాంధీను కూడా కలుస్తా. ఇక మల్లికార్జున ఖర్గే ఇక్కడ బెంగళూరులో ఉంటారు. నేను ఆయనను ఇక్కడ కలుస్తాను' అని డీకే తెలిపారు.

మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ నేపథ్యంలో, తమకూ అవకాశం కల్పించాలని కోరుతూ తొలిసారి ఎన్నికైన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సీఎం సిద్ధరామయ్య, శివకుమార్ సహా పార్టీ అధిష్ఠానానికి లేఖ రాశారు. ఈసారి 38 మందిని కొత్తగా అసెంబ్లీకి పంపడం ద్వారా ప్రజలు యువ నాయకత్వం కోరుకుంటున్నారని, ఆ మేరకు కనీసం నూతనంగా ఎన్నికైన ఐదుగురికి మంత్రి పదవులు ఇవ్వాలని కోరారు. కొత్త ఎమ్మెల్యేల డిమాండ్‌కు పూర్తి మద్దతు ప్రకటించిన శివకుమార్ కేబినెట్‌లోకి కొత్త తరాన్ని ఆహ్వానించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.

### ఐదేళ్లూ నేనే సీఎంగా ఉంటా!

గతేడాది, నవంబర్? 20తో కర్ణాటకలోని కాంగ్రెస్? ప్రభుత్వం తన ఐదేళ్ల పదవీకాలంలో సగం పూర్తి చేసుకుంది. దీంతో ముఖ్యమంత్రి పదవీపై గత కొద్దిరోజులుగా టాక్? నడుస్తోంది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి పదవిపై కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్?లో తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది. సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లు రెండున్నరేళ్ల పాటు పదవిలో కొనసాగేలా అంగీకారానికి వచ్చారని అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే, ఈ ఊహాగానాలను సిద్ధరామయ్య ఖండించారు. ఐదేళ్లూ తానే సీఎంగా ఉంటానని పలుమార్లు స్పష్టం చేశారు. అదే సమయంలో డీకే కూడా ఈ విషయంపై హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందని అనేక సార్లు చెప్పారు.

# ఎన్నికల కోసం లగ్జరీ ప్రచార వాహనాలు

తమిళనాడులో అప్పుడే ఎన్నికల వేడి మొదలైంది. రాజకీయ పార్టీలు తమ ప్రచార వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నాయి. అయితే గతంలో మాదిరిగా కాకుండా ఈసారి లగ్జరీ లుక్స్?తో అత్యాధునిక సౌకర్యాలు కలిగిన ప్రచార వాహనాలను సిద్ధం చేయిస్తున్నాయి. అందులో కంప్యూటర్లు, స్మార్ట్? ఎల్?ఈడీలు, రోల్స్? రాయిస్? కారులోని పుష్? క్యాబిన్? తరహా ఇంటీరియర్?ను ఏర్పాటు చేస్తున్నారు. ఏంటీ ఆశ్చర్యంగా ఉందా? అయితే ఈ పూర్తి కథనం చదవండి.



తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల కోసం ప్రధాన పార్టీలు ఓ వైపు పొత్తులు, సీట్ల సర్దుబాటు చర్చలు చూస్తూనే, మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా క్షేత్రస్థాయి కార్యకలాపాలు మొదలుపెట్టాయి. ఇప్పటికే పలు ప్రాంతాల్లో గోడలపై ఆయా పార్టీలు చిహ్నాలు దర్శనమిస్తున్నాయి. ఏప్రిల్?లో ఎన్నికలు జరిగే అవకాశం ఉండడంతో, రాజకీయ పార్టీలు ప్రజలను ప్రసన్నం చేసుకునేందుకు ముమ్మరంగా ప్రచారం చేయడానికి సిద్ధమవుతున్నాయి.

### లగ్జరీ ప్రచార వాహనాల కోసం ఆర్డర్స్

అందుకే పలు రాజకీయ పార్టీలు కోయంబత్తూరులోని శివానంద కాలనీలో ఉన్న ఓ ప్రైవేటు సంస్థకు భారీగా ఆర్డర్లు ఇస్తున్నాయి. తమ నాయకుల కోసం ప్రత్యేకంగా అత్యంత విలాసవంతమైన ప్రచార రథాలను తయారు చేయమని అడుగుతున్నాయి. తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్?లకు చెందిన నాయకుల కోసం ఎన్నికల ప్రచార వాహనాలు డిజైన్ చేసిన అనుభవం ఈ ప్రైవేట్ సంస్థకు ఉంది. క్రమంగా ఇది రాజకీయ నాయకుల కోసం క్యాంపెయిన్? వెహికల్స్? తయారుచేసే అగ్రగామి సంస్థగా ఎదిగింది. అందుకే ఇప్పుడు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నేతలు తమ కోసం అత్యాధునిక సౌకర్యాలున్న వ్యాన్?ల కోసం ఆ సంస్థను ఆశ్రయిస్తున్నాయి. "గతంలో రాజకీయ నాయకులు తమ ఎన్నికల ప్రచారం కోసం ఎక్కువగా 'టెంపో ట్రావెలర్ల'ను ఉపయోగించేవారు. కానీ ఇప్పుడు మార్కెట్లోకి 'ఫోర్స్? అర్బానియా' వ్యాన్?లు వచ్చేశాయి. ఇవి చాలా సౌకర్యవంతంగా ఉంటాయి. అందుకే వారి అవసరాలకు అనుగుణంగా వీటిని అప్‌గ్రేడ్ చేస్తున్నాం. మేము రీమోలింగ్ చేసిన వాహనాలను పరిశీలిస్తే, అందులో అత్యాధునిక సాంకేతికతతో, లగ్జరీ ఫిట్టింగ్‌లతో అద్భుతంగా ఉంటుంది." రియాస్, ఎన్నికల ప్రచార వాహనాలను రీమోడలింగ్ చేసే ప్రైవేటు సంస్థ యజమాని

### డిజైన్ చేశారిలా!

"రాజకీయ నాయకులు ఎన్నికల కోసం దీర్ఘకాలంపాటు ప్రచారం నిర్వహించాల్సి ఉంటుంది. అందుకే వారికి సౌకర్యవంతంగా ఉండేందుకు, ఫోర్స్? అర్బానియాను రీడిజైన్ చేశాం. అందులో నేతలు కూర్చునేందుకు 'స్వివెల్? మెకానిజం'తో కూడిన సీట్లు అమర్చాం. దీని వల్ల వారు సౌకర్యవంతంగా కూర్చొని ప్రసంగించవచ్చు. అంతేకాదు వాహనంలోనే సులభంగా అటూఇటూ కదలవచ్చు. ఇక బహిరంగ సభల కోసం ఈ వ్యాన్లలో హైడ్రాలిక్?/ మాన్యువల్ లిఫ్ట్? సిస్టమ్?తో కూడిన స్టేజ్? ఏర్పాటు చేశాం. లిఫ్ట్ ఇష్టం లేనివారు కదిలే మెట్లను కూడా ఏర్పాటు చేసుకోవచ్చు. ఈ ఫీచర్స్ వల్ల నేతలు ఎత్తైన వేదికపై నుంచి నేరుగా ప్రజలతో మాట్లాడే అవకాశం ఏర్పడుతుంది. ఇక నేతల సుదీర్ఘ ప్రచారయాత్రలను దృష్టిలో ఉంచుకుని, వాహనంలో విశ్రాంతి తీసుకోవడానికి బెర్త్?లు ఏర్పాటు చేశాం. పార్టీ కార్యకర్తలతో, ముఖ్యులతో సమావేశం నిర్వహించడానికి సోఫా సెట్లు కూడా పొందుపరిచాం. అంతేకాదు ఈ ప్రచార వాహనాల్లో ప్రత్యేకమైన లైటింగ్ సిస్టమ్ పెట్టాం. దీని వల్ల నాయకులు వాహనం లోపల ఉన్నప్పటికీ, బయట ఉన్న కార్యకర్తలు వారిని స్పష్టంగా చూడవచ్చు. అలాగే నాయకులు ఇచ్చే ప్రసంగాలు ప్రజలందరికీ స్పష్టంగా వినిపించేలా దీనిలో అత్యాధునిక ఆడియో సిస్టమ్?లను ఏర్పాటు చేశాం. నేతల వెంట వచ్చే భద్రతా సిబ్బంది కోసం వాహన బయట హ్యాండ్?రైల్స్?, మెట్లు పెట్టాం. దీని వల్ల సుమారు 15 మంది సిబ్బంది ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రయాణించవచ్చు" అని రియాస్ పేర్కొన్నారు.

### అడ్వాన్స్‌డ్ ఫీచర్స్

గత ఎన్నికల్లో వాడిన ప్రచార వాహనాల కంటే, ఈసారి తయారు చేస్తున్న వాహనాల్లో అత్యాధునిక ఫీచర్లను పొందుపరిచినట్లు రియాస్ పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రచార రథాల్లో కంప్యూటర్లు, ప్రింటర్లు, 24 గంటల ఇంటర్నెట్ సౌకర్యం, రెండు స్మార్ట్? ఎల్?ఈడీ టీవీలు, బయటివైపు ఒక పెద్ద ఎల్?ఈడీ డిస్?ప్లే స్క్రీన్?, ప్రచార కార్యక్రమాలను రికార్డ్ చేయడానికి కెమెరాలు అమర్చినట్లు తెలిపారు. "ఇక లగ్జరీల విషయానికి వస్తే, టచ్? సెన్సార్స్?తో పనిచేసే రెక్లైనర్ సీట్లు, రోల్స్ రాయిస్? కార్ల తరహాలో ప్రీమియం యాంబియెంట్? సీలింగ్ లైటింగ్, అధునాతన గ్రీన్? రెస్ట్?రూమ్? సౌకర్యాలు ఉంటాయి. అయితే ఈ హై-ఎండ్? ప్రచార వాహనాల తయారీకి అయ్యే ఖర్చు, వాటిలో పొందుపరిచే ఫీచర్లు, స్పెసిఫికేషన్లను బట్టి సుమారు రూ.7 లక్షల నుంచి రూ.1 కోటి వరకు ఉంటుంది. వివిధ రాజకీయ పార్టీలు నుంచి, ముఖ్యంగా చెన్నై నుంచి ఆర్డర్లు వెల్లువెత్తుతున్నాయి. జనవరి నెలలోనే మేము 7 వాహనాలను డెలివరీ చేశాం. మరికొన్ని తయారీ దశలో ఉన్నాయి." అని రియాస్ చెప్పారు. ఎన్నికల తేదీ దగ్గర పడుతుండడంతో ఈ తరహా వాహనాలకు మరింత డిమాండ్ పెరిగే అవకాశం ఉందని ఆయన అన్నారు.

## ముంబైలో పెరుగుతున్న వాయు కాలుష్యం..

# దిగజారిన గాలి నాణ్యత

దేశ రాజధాని ఢిల్లీతో పోటీపడుతూ వాణిజ్య రాజధాని ముంబైలో కూడా వాయుకాలుష్యం పెరిగిపోతోంది. రోజూ గాలి నాణ్యత పడిపోతోంది. ఈ విషయాన్ని తాజా ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ) నివేదిక తేల్చింది. ఇటీవల ఏక్యూఐ ఏకంగా కొన్నిచోట్ల 300 పాయింట్లు దాటింది. సాధారణంగా 50 లోపు ఉంటే ఆరోగ్యం. 51-100 వరకు ఉంటే ఫర్వాలేదు. కానీ, 100 దాటితే ఆందోళనకరం. అలాంటిది ముంబైలో ఏక్యూఐ వారం రోజులుగా 100 పైనే నమోదవుతోంది. ఈ నెల 17న 123, 18న 78, 19న 153, 20న 318, 21న 259, 22న 240, 23న 190, 24న 250 పాయింట్లుగా నమోదైంది. ఈ తరహాలో వాయు కాలుష్యం శీతాకాలంలో, ఢిల్లీలో నమోదవుతుంటుంది. అయితే, ఇప్పుడు ఇది ముంబైలోనూ మొదలవ్వడం ఆందోళనకరం. సాధారణంగా ముంబైలో చేపల వాసన, సముద్ర నీటి నుంచి వచ్చే ఉప్పు గాలి వంటివి ఇబ్బంది పెడుతుంటాయి. కానీ, ఇప్పుడు అక్కడి ప్రజలు వాయు కాలుష్యంతో ఇబ్బంది పడుతున్నారు. దీనికి చుట్టుపక్కల ప్రాంతాల్లో రైతులు పంట వ్యర్థాలను తగలబెట్టడం, సిటీలో చెత్తను తగలబెట్టడం ప్రధాన కారణాలుగా నిపుణులు పేర్కొంటున్నారు. అలాగే నిర్మాణ రంగం నుంచి వచ్చే సన్నని ఇసుక, రోడ్లపై నుంచి లేచే మట్టి వంటివి కూడా వాయుకాలుష్యానికి కారణాలు. ముంబైలో బిల్డింగుల కూల్చివేతలు, కొత్తవి నిర్మించడాలు నిత్యం జరుగుతూనే ఉంటాయి. వీటికి సంబంధించి సిమెంట్, ఇసుక వంటి వ్యర్థాలు గాలిలో ఎక్కువగా కలిసిపోతున్నాయి. పరిశ్రమల నుంచి వచ్చే కాలుష్యం, వాహనాల కాలుష్యం వంటివి కూడా ముంబైలో గాలి నాణ్యత తగ్గడానికి కారణాలు. ఇక ముంబైలో కాలుష్యం పెరగడంపై బాంబే హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. స్థానిక బీఎంసీ, ఎన్ఎంఎంసీ అధికారులకు కీలక హెచ్చరికలు జారీ చేసింది. కాలుష్యాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలని సూచించింది. ఈ విషయంలో విఫలమైతే బీఎంసీ, ఎన్ఎంఎంసీ కమిషనర్లకు వేతనాలు ఆపాలని కూడా సూచించింది. వాయు కాలుష్యం ఇంతలా పెరిగిపోతున్నా అరికట్టడంలో విఫలమవుతున్న స్థానిక నాయకత్వం, ప్రభుత్వంపై అక్కడి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



సూర్య



# ఫోటో కొట్టండి.. గిఫ్ట్ పట్టండి

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో ఎవరైనా తాగునీటిని వృథా చేస్తున్నారా. అయితే అది మీ కంట పడిందా.. మీకు ఒక గుడ్‌న్యూస్. ఎందుకంటే తాగు నీరు వేస్ట్ చేసే వారి పట్ల జీహెచ్ఎంసీ అధికారులు కొరఢా ఝుళిపించనున్నారు. నీటిని వృథా చేసే వారికి సంబంధించిన ఫోటోలను క్లిక్ మనిపించి.. ఆ ఫోటోలను యాప్‌లో అప్‌లోడ్ చేస్తే.. వారికి రూ.200 బహుమతి ఇవ్వనున్నారు. వచ్చేది వేసవి కావడంతో నీటి కొరత లేకుండా ఉండేందుకు అధికారులు ముందు జాగ్రత్తలు చేపడుతున్నారు.ఎండాకాలం వచ్చిందంటే చాలు హైదరాబాద్ మహా నగరంలో తాగు నీటి కొరత ఏర్పడుతుంది. ఇళ్లల్లో ఉండే బోర్లు ఎండిపోయి.. తాగడానికి, కడుక్కోడానికి కూడా నీరు లేక నగరవాసులు అవస్థలు పడుతున్న సంఘటనలు గత కొన్నేళ్లుగా చూస్తూనే ఉన్నాం. ఇక వేసవిలో వాటర్ ట్యాంకర్లకు భారీ డిమాండ్ ఏర్పడుతుంది. దీంతో భారీగా డబ్బులు ఖర్చు పెట్టినా వాటర్ ట్యాంకర్ దొరుకుతుందనే నమ్మకం కూడా ఉండదు. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం వేసవి కాలం ప్రవేశించడంతో హైదరాబాద్ నగరంలో నీటి కటకట రాకుండా ఉండేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగానే ఎవరైనా తాగునీటిని వేస్ట్ చేస్తుంటే.. ఒక్క ఫోటో తీసి పంపిస్తే.. అలా ఫోటో పంపించిన వారికి రూ.200 గిఫ్ట్‌గా అందించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇందుకోసం పానీ యాప్‌ను వచ్చే నెల తొలి వారంలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు హైదరాబాద్ వాటర్ బోర్డు అధికారులు స్పష్టం చేశారు. అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి.. ఆ ఫోటోలో ఉన్న లొకేషన్‌ను గుర్తించి.. వెంటనే వారిపై జరిమానాలు విధిస్తామని వెల్లడించారు. ఒకవేళ వారు ఫైన్ చెల్లించకపోతే.. వారు వాటర్ ట్యాంకర్ బుక్ చేస్తే అందకుండా బ్లాక్ లిస్ట్‌లో పెడతామని అధికారులు తీవ్ర హెచ్చరికలు చేస్తున్నారు.ఇండిపెండెంట్ ఇళ్లు, అపార్ట్‌మెంట్, కాలనీలు.. ఇలా ఎక్కడైనా నగర పరిధిలో ఎవరైనా తాగునీటిని వృథా చేస్తూ.. వాహనాలు కడుగుతుంటే.. మొబైల్‌తో ఒక్క ఫోటో తీసి.. తమకు పంపించాలని హైదరాబాద్ వాటర్ బోర్డు




అధికారులు నగరవాసులకు పిలుపునిచ్చారు. దీనికి సంబంధించిన పానీ యాప్‌ను.. మార్చి మొదటి వారంలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ఆ ఫోటోను పానీ యాప్‌లో అప్‌లోడ్ చేసిన వారికి.. రూ.200 బహుమతిగా ఇస్తామని అధికారులు ప్రకటించారు. నీటిని వృథా చేసిన వారికి.. రూ.1000 నుంచి రూ.5000 వరకూ ఫైన్ విధిస్తామని వాటర్ బోర్డు అధికారులు హెచ్చరిస్తున్నారు.హైదరాబాద్ నగరంలోకి వందల కిలోమీటర్ల దూరం నుంచి.. జలాలను అధికారులు తీసుకువస్తున్నారు. అయితే ప్రతీ ఎండాకాలంలో ఒకవైపు నీరు లేక జనం అల్లాడిపోతుంటే.. మరికొందరు నగరవాసులు మాత్రం.. వాటిని భారీ ఎత్తున వృథా చేస్తున్నారు. ప్రభుత్వం ఒక కిలోలీటర్ నీటికి రూ.45 వరకు ఖర్చు చేస్తోంది. వాటిని ఇంటింటికీ నల్లా కనెక్షన్లకు నెలకు 20 కిలోలీటర్ల నీళ్లను ఫ్రీగా అందిస్తోంది. ఇక మరిన్ని అవసరాలకు రూ.10 చొప్పున ఛార్జీలు వసూలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే నీటిని వృథా చేయవద్దని అధికారులు.. నగరవాసులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఒకవైపు హైదరాబాద్ నగరవాసులకు నీటి సరఫరా చేయడం ఆర్థికంగా ప్రభుత్వానికి భారం అయినప్పటికీ.. ప్రజల అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంటే.. చాలా మంది మాత్రం ఇళ్లను, వాహనాలను కడుగుతూ తాగేనీటిని చాలా వృథా చేస్తుండడంపై వాటర్ బోర్డు అధికారులు తీవ్రంగా మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే నీటి వృథాను అరికట్టేందుకు అధికారులతో తనిఖీలు చేపట్టడంతోపాటు.. నగరవాసులను కూడా ఇందులో భాగస్వామ్యం చేయాలని నిర్ణయించి.. ఈ నిర్ణయం తీసుకున్నారు.

# ఇటుక ధరలు ప్రియం...

# ట్రక్కు రూ.20వేలకు పైగా ధరలు

**ఖమ్మం :** ఇటుక ధరలు అకాశానంటుతున్నాయి.. ప్రజల అవసరాలను అసరాగా చేసుకున్న ఇటుక వ్యాపారులు ధరలను అమాంతంగా పెంచేస్తున్నారు.. క్రీస్తు శకం.. క్రీస్తు పూర్వం అన్నట్లుగా ఇందిరమ్మ ఇళ్లు రాక ముందు... ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన తరువాత అన్నట్లుగా బట్టీ వ్యాపారులు ధరలను కొండెక్కించారు. పేదలకు, మధ్యతరగతి ప్రజలకు అందనంత ఎత్తుకు ఆ ధరలు పెరిగిపోయాయి.. ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన తరువాత ఇటుక ధరలు మూడు రెట్లు పెరిగినట్లు ప్రజలు చెబుతున్నారు. దీంతో ఇండ్లు కట్టుకోవాలనుకునే నిరుపేదలు, మధ్యతరగతి ప్రజలు బెంబెలేత్తుతున్నారు. ప్రతి ఇళ్లు నిర్మాణం చేయాలంటే ఇటుక చాలా అవసరం.. అందులో ఎర్ర ఇటుక లేకుండా ఏ ఇళ్లు కట్టలేము.. ఆ ఇటుకతో ఇళ్లు నిర్మాణం చేస్తేనే గట్టిదనం ఉంటుందని అందరు భావిస్తుంటారు. అయితే ఏ సైజు ఇళ్లు నిర్మాణం చేయాలన్న కనీసం 10వేల ఇటుక అవసరం అవుతుంది.. సింగిల్ బెడ్ రూమ్ కు సుమారు 10వేలు, డబుల్ బెడ్ రూమ్ ఇంటికి 15వేల నుంచి 20వేల ఇటుక అవసరం. నిరుపేదలు, మధ్యతరగతి ప్రజలు ఎర్ర ఇటుకతో ఇళ్లు నిర్మాణం చేయాలని భావిస్తారు. అందుకే ఇంటి నిర్మాణం చేసేవారు ముందుగా ఇటుక ను కొనుగోలు చేసేందుకు తొందరపడతారు. ఎర్ర ఇటుక ధరలు ఏడాదికేడాది అమాంతంగా పెరుగుతున్నాయి.. 2005 సంవత్సరంలో 2వేల ఇటుక ధర రూ.2వేల నుంచి రూ.3వేల వరకు ధర పలికేది. 2010 తరువాత రూ.4వేల నుంచి రూ.5వేలకు పలికేది. 2015 నుంచి 2024 వరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాకముందు ట్రక్కు ఎర్ర ఇటుక రూ.5వేల నుంచి రూ.7వేల వరకు ధరలుండేవి. కానీ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం, గ్రామానికి 20 నుంచి 30 ఇండ్లను మంజూరు చేయడంతో లబ్ధిదారులందరికి ఇటుక అవసరమైంది.దీంతో లబ్ధిదారుల అవసరాన్ని అసరగా చేసుకున్న ఇటుక బట్టీల వ్యాపారులు ఇటుక ధరలను అమాంతంగా పెంచేశారు. 2024 డిసెంబర్ వరకు మంచి ఇటుక ట్రక్కు ఇటుక రూ.10వేలకు పెంచిన వ్యాపారులు, నెల వ్యవధిలోనే రూ.15వేలు, మరో నెలకు మరో రూ.5వేలను పెంచి ప్రస్తుతం 2వేల ఇటుక ధర రూ.20వేల



నుంచి రూ.25వేల వరకు విక్రయిస్తున్నారు. రెండవ రకం ఇటుక 2వేల ఇటుక రూ.16వేల నుంచి రూ.18వేల వరకు విక్రయాలు చేస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసే నిరుపేదలకు ఇటుక ధరలు భారమవుతున్నాయి. ఒకోక్క ఇందిరమ్మ ఇంటికి చిన్ని ఇంటికి సుమారుగా 10వేల ఇటుక, కొంచె పెద్ద ఇంటికి 15వేల ఇటుక అవసరం అవుతుంది. దీంతో ఇటుకకే రూ.1,50,000 నుంచి రూ రూ.1,80,000 వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది.. దీంతో నిరుపేదలకు ఇటుక అధిక ధరలు తీవ్రంగా భారమవుతున్నాయని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగానే సిమెంట్, ఐరెన్, ఇసుక ధరలను అమాంతంగా పెంచారని భావించి తక్షణమే ధరల నియంత్రణపై ఉపమంత్రివర్గాన్ని నియమించింది. రోజుల వ్యవధిలోనే ధరలను నియంత్రించింది. దీంతో సిమెంట్, ఐరెన్, ఇసుక ధరలు అదుపులోకి వచ్చాయి.కానీ ఇటుక ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయే తప్ప..ఇప్పటి వరకు అదుపులోకి రాలేదు. ఇటుక ధరలను పట్టించుకునే నాథుడే కరువైయ్యారు. అధికారులు ఇటుక బట్టీల వైపు చూసే నాథుడే లేడు. దీంతో ఇటుక వ్యాపారులు అధిక ధరల వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్థిల్లుతుంది.. ప్రజలకు మాత్రం జేబులకు చిల్లు పడుతోంది.. కూసుమంచి మండలంలోని కూసు మంచి, తుర్కగూడెం, జుజ్జులరావుపేట సమీప గ్రామాల్లో ఇటుక బట్టీలు ఉన్నాయి. ఈ ఇటుక బట్టీలలో ధరలు విఫరీతంగా పెరుగుతున్నాయి. సామాన్యులు కొనలేని పరిస్థితిలో ఇటుక ధరలను వ్యాపారులు పెంచేసి సొమ్ము చేసుకుంటున్నారు. మండల కేంద్రానికి అతి దగ్గరలో ఇటుక బట్టీలు ఉన్నప్పటికి సంబంధిత రెవెన్యూ, పర్యావరణ, పంచాయతీ రాజ్, చిల్డన్స్ వ్ఫేర్ అధికారులు పరిశీలించిన దాఖలాలు లేవు. కనీసం ధరల నియంత్రణ పై ద్రుష్టి సారించడం లేదు. దీంతో తీవ్ర స్థాయిలో విమ్మర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు ఇటుక బట్టీలను తనిఖీ చేసి వ్యాపారులతో చర్చించి, ధరలను నియంత్రించాలని, నిరుపేదలకు సహాయం చేయాలని పలువురు కోరుతున్నారు.. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారా..? ఇటుక బట్టీలను తనిఖీ చేస్తారా..? చూద్దాం..

# మల్లారెడ్డికి షాక్...



**హైదరాబాద్ :** బీఆర్ఎస్ నేతలు.. మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డిలకు సుప్రీంకోర్టులో షాక్ తగిలింది. మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం జీడిమెట్లలో ఉన్న వివాదాస్పద భూమికి సంబంధించిన సర్వే వ్యవహారంలో జోక్యం చేసుకునేందుకు సుప్రీంకోర్టు అంగీకరించలేదు. ఈ వ్యవహారంలో ఇప్పటికే తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను.. సవాల్ చేస్తూ మాజీ మంత్రి మల్లారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎన్వీ అంజరియాలతో కూడిన సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టి.. తాజాగా ఉత్తర్వులు ఇచ్చింది.ఇక ఆ వివాదంలో ఉన్న భూమి వ్యవహారంలో సర్వే ఇప్పటికే పూర్తి అయిన నేపథ్యంలో తాము జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు ధర్మాసనం తేల్చి చెప్పింది. జీడిమెట్లలోని సర్వే నెంబర్ 82లో ఉన్న 2.22 ఎకరాల భూమికి సంబంధించి.. తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి ఇప్పటికే ఇచ్చిన ఉత్తర్వులను తాజా విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు సమర్థించింది.ఆ వివాదంలో ఉన్న భూమికి సంబంధించి.. కుత్బుల్లాపూర్ తహసీల్దార్ నోటీసులు ఇవ్వకుండానే సర్వే నిర్వహించారని ఎమ్మెల్యే మల్లారెడ్డి గతంలోనే తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఆ సర్వేపై స్టే ఇవ్వాలని హైకోర్టును ఆయన కోరగా.. కోర్టు మాత్రం స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. దీంతో హైకోర్టు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ.. మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డిలు సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. అక్కడ కూడా హైకోర్టు తీర్పునే సమర్థించడంతో మళ్లీ ఎదురుదెబ్బ తప్పలేదు.అయితే శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి.. తన భూమిని మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డిలు కబ్జా చేశారంటూ ఆరోపించగా.. రెవెన్యూ అధికారులు గతేడాది డిసెంబర్ 9వ తేదీన అధికారికంగా భూ సర్వే చేపట్టారు. మేడ్చల్ జిల్లా సుచిత్ర సెంటర్‌లోని సర్వే నంబర్ 82, 83లో ఉన్న 1.29 ఎకరాల్లో.. 33 గుంటల భూమిని మల్లారెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో కబ్జా చేశారని.. తమకు ప్రభుత్వమే న్యాయం చేయాలని శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. దీంతో పటిష్ఠ పోలీస్ బందోబస్తు మధ్య రెవెన్యూ అధికారులు అధికారిక భూ సర్వే నిర్వహించారు. కానీ కోర్టులో తమకు అనుకూల తీర్పు వచ్చినా.. తమ భూమిని కాజేసే కుట్ర చేస్తున్నారని మల్లారెడ్డి అప్పుడు ఆరోపించారు. సర్వే సమయంలో అక్కడికి మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి అనుచరులు భారీగా చేరుకోవడంతో.. పోలీసులు వారిని అడ్డుకున్నారు.

## రైతుబంధుకు ఎగనామం

**హైదరాబాద్ :** రైతుల కన్నీళ్లతో పునాదులు నిర్మించుకున్న ఏ ప్రభుత్వమూ మనుగడ సాగించినట్లు చరిత్రలో లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నల ఉసురు పోసుకుంటోందని ట్విటర్‌లో ఆరోపించారు. ఓట్ల కోసం అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాధాన్యతలు ఇప్పుడు పూర్తిగా మారిపోయాయి. పాలకుల విలాసాలకు, బడా కాంట్రాక్టర్ల కమీషన్లకు ప్రజాధనాన్ని మంచినీళ్లలా ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. ఫిబ్రవరి 4న మిర్యాలగూడ బహిరంగ సభలో మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే రైతుల ఖాతాల్లో రైతుబంధు జమచేస్తాం. ఇప్పటికే నిధులు సమకూర్చుకున్నామని ముఖ్యమంత్రి ప్రగల్భాలు పలికారని పేర్కొన్నారు. పత్రికల్లో లీకులు ఇచ్చి అనుకూల వార్తలు రాయించుకున్నారని, తీరా ఎన్నికల కోడ్ ముగిసి పది రోజులు దాటుతున్నా రైతుబంధు ఊసే లేదని అన్నారు. రెండు రోజుల క్రితం జరిగిన క్యాబినెట్ మీటింగ్‌లోనూ రైతు బంధుపై ఉలుకు లేదు, పలుకు లేదని వెల్లడించారు.

**రైతుబంధుకు ఎగనామం**

ఎన్నికల ముందు ఎకరానికి రూ.15వేలు ఇస్తామని రైతులను నిలువునా మోసం చేసి, ఇప్పటికే రెండు సీజన్ల రైతుబంధుకు ఎగనామం పెట్టారని ఆరోపించారు. కేవలం ఓట్ల కోసమే రైతుబంధు పేరుతో నాటకాలు ఆడుతుందని అన్నారు. రైతులకు సకాలంలో రైతుబంధు ఇవ్వడానికి నిధులు లేవంటున్న రేవంత్ రెడ్డి , మూసీ సుందరీకరణకు వేల కోట్లు, సుందరీకరణలో భాగంగా కూల్చే ఇండ్లకు వేల కోట్లు పంచిపెట్టడానికి, మూసీలో పార్కులు కట్టడానికి వేలకోట్లు ఎక్కడినుంచి వస్తున్నాయని ప్రశ్నించారు. ఫోర్త్ సిటీ పేరుతో భూసేకరణకు , రోడ్ల నిర్మాణానికి వేల కోట్లు కేటాయిస్తున్నారని ఆరోపించారు.

కమిషన్ల కోసం బడా కాంట్రాక్టర్లకు బిల్లులు

ఈ ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే బడా కాంట్రాక్టర్లకు కమిషన్ల కోసం 25 వేల కోట్ల బిల్లులు చెల్లించిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందని వివరించారు. ఢిల్లీ పెద్దలకు మూటలు పంపడానికి వేల కోట్లు ఉంటాయి కానీ, కష్టాల్లో ఉన్న రైతన్నకు రైతుబంధు ఇవ్వడానికి మాత్రం చేతులు రావా? అంటూ నిలదీశారు. ఒకవైపు ఇనుప కంచెలు లేని ప్రజా పాలన అని గొప్పలు చెప్తూనే.. ముఖ్యమంత్రి నివాసముంటున్న జూబ్లీహిల్స్ లో వందల కోట్లతో ప్యాలెస్ లాంటి క్యాంప్ కార్యాలయం కట్టుకుంటున్నారని విమర్శించారు. క్యాంప్ ఆఫీస్ చుట్టూ బలమైన ఇనుప కంచెల కోసమే 9 కోట్లు ఖర్చు చేస్తున్నారని దీనిని బట్టి మీ ఏడో గ్యారెంటీ ప్రజాస్వామిక పాలన ఎంత గొప్పగా వర్ధిల్లుతుందో అర్థమవుతోందని అన్నారు. ప్యాలెస్ పక్కనే రూ. 5 కోట్లతో ఫుట్ బాల్ ఆడుకోవడానికి ప్రత్యేకంగా కోర్టు కట్టుకుంటున్నారని, అందాల పోటీలకు, ఫుట్ బాల్ మ్యాచ్ లకు వందల కోట్లు ఖర్చు పెడుతూ, అన్నంపెట్టే రైతన్న నోట్లో మాత్రం మట్టి కొడుతున్నారని హరీష్‌రావు ఆరోపించారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న మోసపూరిత వైఖరిని, అన్నదాతలను పెడుతున్న తిప్పలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా పగటివేషాలు, ఓట్ల కోసం నాటకాలు కట్టిపెట్టి, రైతులందరికీ రైతుబంధు నిధులు విడుదల చేయాలని మాజీ మంత్రి డిమాండ్ చేశారు.

## పింఛన్ల పెంపు, మహిళలకు సాయం.. డేట్ ఫిక్స్?

-మొదటిపేజీ తరువాయి

బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ బడ్జెట్‌లో పైన పేర్కొన్న మూడు కీలక పథకాలకు భారీగా నిధులు కేటాయించనున్నట్లు సమాచారం

**ఆసరా పింఛన్ల పెంపు..!**

తెలంగాణలో ప్రస్తుతం వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు మరియు ఇతర కేటగిరీలకు ఇస్తున్న ఆసరా పింఛన్‌ను మేనిఫెస్టో హామీ ప్రకారం రూ. 4,000కు పెంచేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ప్రస్తుతం వీరికి ?2,016 అందుతుండగా, దీనిని రెట్టింపు చేయడం వల్ల సుమారు 44 లక్షల మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరనుంది. దీనికోసం ఏటా అదనంగా ?11,000 కోట్లకు పైగా నిధులు అవసరమవుతాయని ఆర్థిక శాఖ అంచనా వేసింది. ఏప్రిల్ 2026 నుంచి ప్రారంభమయ్యే కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి ఈ పెంపును అమలు చేసే అవకాశం ఉంది.

**మహాలక్ష్మి పథకం**

మహిళా సాధికారత లక్ష్యంగా ప్రతి అర్హులైన మహిళకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం అందించే పథకంపై ప్రభుత్వం తుది కసరత్తు చేస్తోంది. ప్రజాపాలన దరఖాస్తుల ద్వారా సేకరించిన సమాచారం మేరకు లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారు. రేషన్ కార్డు ప్రాతిపదికన కుటుంబంలోని ఒక మహిళకు ఈ నగదు బదిలీ జరగనుంది. ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకాలు అమలవుతుండగా, ఈ నగదు సాయం కూడా తోడైతే మహిళలకు మరింత ఆర్థిక భరోసా లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

**విద్యార్థులకు ఉచిత ల్యాప్‌టాప్ స్కీమ్:**

డిజిటల్ విద్యను ప్రోత్సహించడంలో భాగంగా ప్రభుత్వ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచిత ల్యాప్‌టాప్‌లు అందించే కొత్త స్కీమ్‌ను ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రవేశపెట్టనుంది. ముఖ్యంగా ఉన్నత విద్య అభ్యసించే పేద విద్యార్థులకు, మెరిట్ విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఈ పథకం ద్వారా విద్యార్థులకు గ్లోబల్ అవకాశాలు అందుబాటులోకి వస్తాయని, సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతుందని విద్యాశాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది.

# మటన్ షాపుల్లో కనిపించని పరిశుభ్రత

**కరీంనగర్ :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో మటన్ షాపుల నిర్వహణపై ప్రజల్లో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మున్సిపల్ నిబంధనలు, ఆహార భద్రతా ప్రమాణాలు అమలు కావడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.వేములవాడలో మటన్ షాపుల నిర్వ హణపై కఠిన చర్యలు తీసుకోవడం, పూర్తిస్థా యి కబేలా నిర్మాణాన్ని వేగవంతం చేయడం కాలానుగుణ అవసరంగా మారింది. ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.పరిశుభ్రతా ప్రమాణాలు పాటించకుండానే కొంతమంది వ్యాపారులు మాంసం విక్రయం చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మున్సిపల్ పరిధిలో మటన్ షాపు నిర్వహించాలంటే సంబంధిత మున్సిపాలిటీ నుంచి ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరి. కానీ కొందరు అనుమతి లేకుండా నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దుకా ణం పారిశుద్ధ్యం, మురుగునీటి పారుదల, వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలను పరిశీలించిన తర్వాతే లైసెన్స్ జారీ చేయాలి.అదనంగా, ఆహార భద్రతా ప్రమాణాల ప్రకారం ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) రిజిస్ట్రేషన్ లేదా లైసెన్స్ తప్ప నిసరి. లైసెన్స్ నంబర్‌ను దుకాణంలో స్పష్టం గా ప్రదర్శించాలి. జంతువుల వధ అనుమతిప్రాప్తకబేలా (స్లాటర్ హౌస్)లో వెటర్నరీ వైద్యుల పర్యవేక్షణలో జరగాల్సి ఉంటుంది. ధృవీకరించని మాంసం విక్రయం చేయడం చట్టవిరుద్ధం.మటన్ షాపులపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించడం, లైసెన్స్ లేని దుకాణాల ను గుర్తించడం, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధించడం మున్సిపల్ అధికారుల బాధ్యత. ప్రజా ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత కూడా వారి పైనే ఉంటుంది. అయితే పట్టణంలో పర్యవేక్షణ వ్యవస్థకు శ్రీకారం చుట్టి పూర్తి స్థాయిలో అమలు చేయాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.పరిశుభ్రత లేని వాతావరణంలో విక్రయిం చే మాంసం వల్ల ఫుడ్ పాయిజనింగ్, టైఫాయి డ్, కలరా, జాండిస్ వంటి వ్యాధులు వ్యాపిం చే ప్రమాదం ఉంది. సాల్మొనెల్లా, ఈకోలై వం టి బాక్టీరియా ద్వారా పేగు సం బంధిత ఇన్ఫెక్షన్లు సంభవించే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు ఎక్కువగా ప్రభావితమవుతారు.వేములవాడ పట్టణంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో బహుళ అవసరాల మార్కెట్ సముదాయం నిర్మాణానికి శ్రీకా రం చుట్టారు. ఇందులో వెజ్, నాన్ వెజ్ మార్కెట్ విభాగాలతో పాటు కబేలా నిర్మా ణం కూడా ప్రతిపాదించారు. అయితే నిధుల లభ్యత లేక పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. ప్రస్తుతం నిర్మాణం అసంపూర్ణంగా ఉండటంతో వ్యాపారులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ పాలకవర్గం ఈ నిర్మాణాన్ని పూర్తి చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొర వ తీసుకొని స్లాటర్ హౌస్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# వాహనాల దొంగ అరెస్ట్..
# 5లక్షల సొత్తు, 5వాహనాలు స్వాధీనం..




**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి25(సూర్యరేఖ)**టోలిచౌకి పోలీస్ స్టేషన్లో రెండు ఆర్థిక నేరాలను గుర్తించి,ఒక నిందితుడిని పట్టుకున్నారు, దొంగిలించిన 5 వాహనాలు సుమారు 5లక్షల సొత్తును స్వాధీనం చేసుకొ న్నారు.ఈ సందర్భంగా గోల్కొండ జోన్ అడిషనల్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ నిర్వహించిన సమావేశంలోని వివరాల్లోకి వెళితే.. నిందితుడు మహ్మద్ బషమియా 22గా వెల్లడించాడు.అతను కర్ణాటకకు చెందిన వాడు, ఫిల్మ్ నగర్లోని వినాయక్ నగర్ నివాసి,సులభంగా డబ్బు సంపాదిం చడానికి,తన అలవాట్లు, జీవనశైలిని కొనసాగించడానికి వాహన దొంగతనాలు చేసినట్లు అతను ఒప్పుకున్నాడు.నిందితుడు మాస్టర్ కీని ఉపయో గించి దొంగతనం చేశాడని తెలిపారు.కేసు ఛేధింపు టోలిచౌకి డివిజన్ ఏసిపి సయ్యద్ ఫియాజ్ మార్గదర్శకత్వంలో టోలిచౌకి పోలీస్ స్టేషన్ క్రైమ్ టీంతో పాటు,సిఐ ఎల్.రమేష్ నాయక్,ఎస్ఐ సతీష్ కుమార్,పాండు నాయక్,లు ఈ ఆపరేషన్ నిర్వహించారు.కేసులను వేగంగా గుర్తించడం లో, నిందితులను పట్టుకో వడంలో, దొంగిలించబడిన వాహనాలను తిరిగి పొందడంలో ఈ బృందం ప్రశంసనీయమైన వృత్తి నైపుణ్యాన్ని ప్రదర్శిం చిందన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి..

తూప్రాన్ సిఐ రంగా కృష్ణ





**వెల్దుర్తి,ఫిబ్రవరి25(సూర్యరేఖ)**సైబర్ నేరాలు రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని తూప్రాన్ సిఐ రంగా కృష్ణ అన్నారు .రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా బుధవారం వెల్దుర్తి మండలంలోని కుక్కునూరు పాఠశాలలో వెల్దుర్తి ఎస్ఐ రాజుతో కలిసి విద్యార్థులకు సైబర్ నేరాలు రోడ్డు ప్రమాదాలపై సిఐ రంగాకృష్ణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలు,రోడ్డు ప్రమాదాల, బారిన పడకుండా విద్యార్థులు ఎలా జాగ్రత్తలు పాటించాలో వంటి విషయాలను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో క్షుణ్ణంగా వివరించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సీతారాం పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా డా"శ్రీనివాస్ యెగ్గన పుట్టినరోజు వేడుకలు




**బెల్లంపల్లి,ఫిబ్రవరి25(సూర్యరేఖ)**:ప్రముఖ ఆర్థో డాక్టర్ శ్రీనివాస్ యెగ్గన పుట్టినరోజు వేడుకలు మంచిర్యాల పట్టణంలోని ఎయిమ్స్ హాస్పటల్లో గోమాస తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గోమాస తిరుపతి మాట్లాడుతూ...డాక్టర్ శ్రీనివాస్ యెగ్గన లాంటి మనకు ఉండడం మన జిల్లాకి రాష్ట్రానికే గర్వకారణం అని ఎంతోమంది నిరుపేదలకు తక్కువ ఖర్చుతో కాళ్లు చేతులు,విరిగినవారికి ఆపరేషన్లు చేసి వారి జీవితాలను తీర్చిదిద్దాడు అటువంటి మహానుభావుడు పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించడం సంతోషాన్ని కలిగిస్తుందని గోమాస తిరుపతి అన్నారు .అనంతరం యెగ్గన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో బెల్లంపల్లికి చెందిన సుమారు10 మంది యువకులు రక్త దానం చేశారు.తదనంతరం డా.శ్రీనివాస్ యెగ్గన మాట్లాడుతూ ...తనకి శుభాకాంక్షలు తెలిపిన వారికీ ధన్యవాదాలు తెలుపుతు ఇంతటి అభిమానాన్ని చాటుకున్నందుకు సంతోషం వ్యక్తపరుస్తూ రక్తదానం తో పాటు మరణించిన తర్వాత మన అవయవాలు ఇంకొక వ్యక్తికి ఉపయోగపడేలా అవయవ దానాలు చేసి ప్రాణదాతలు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గోమాస సాయి క్రాంతి, వంశీ, సాగర్, సన్నీ ,శ్రావణ్,మణి,మురళి, అనిల్,శేఖర్,కార్తీక్,సంజయ్ బెల్లంపల్లి యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శాంతిఖని అంగన్వాడీలో అన్నప్రసన వేడుక..





**బెల్లంపల్లి,ఫిబ్రవరి25(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని 8వ వార్డు శాంతిఖని అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రసన కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు.అంగన్వాడీ ఉపాధ్యాయురాలు రాజేశ్వరి ప్రత్యేక ఆహ్వానం మేరకు కౌన్సిలర్ ఎం.డి.నిజాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో చిన్నారులకు అన్నప్రసన నిర్వహించి ఆశీర్వదించిన కౌన్సిలర్, పిల్లల ఆరోగ్యం మరియు అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాల పాత్ర కీలకమని పేర్కొన్నారు.తల్లిదండ్రులు పిల్లల పోషణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ ఉపాధ్యాయురాలు మహిళలు కౌన్సిలర్‌ను శాలువాతో సన్మానించారు.కార్యక్రమంలో మహిళలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చిన్నారి మౌనికకు బిసి ఐక్య వేదిక కార్వాన్ అశ్రునివాళులు..

దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలి..




**నాంపల్లి ,హైదరాబాద్, ఫిబ్రవరి25 (సూ ర్యరేఖ)** గుడిమల్కాపూర్ డివిజన్ పరిధి లోని శారదనగర్ కాలొనీ సర్కిల్ వద్ద గల జ్యోతి రావు పూలె విగ్ర హం వద్ద బిసి ఐక్యవేదిక కార్వాన్ అధ్యక్షులు అనిల్ కుమార్,ప్రధాన కార్యదర్శి అంబటి శ్రీనివాస్, ల ఆధ్వర్యంలో నిర్వహించిన కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించి, నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో కుమ్మేర మల్లన్న జాతరలో చోటు చేసుకున్న కులవివక్ష దాడిలో మృతి చెందిన రజక కులానికి చెందిన పసికందు చిన్నారి మౌనికకు బిసి ఐక్యవేదిక కార్వాన్ ఘన అశ్రునివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ...అగ్ర కులాల జాతర నిర్వాహ కులు చిన్నారి తల్లిదండ్రులను కులం ఆధారంగా ఆలయ ప్రవేశానికి నిరాకరించారని, నిర్వాహకులకు మధ్య జరిగిన తోపులాటలో నిరుపేద రజకుడు చిల్కేశ్వరం,గణేశ్న ఆయన భార్య పక్కకు తీసుకెళ్తుండగా వారి 2నెలల కూతురును నిర్వాహకులు కాలితో తన్నడం వల్లే గాయపడిందని,తీవ్రంగా గాయపడిన చిన్నారి ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందిందని,జాతరలో కుల వివక్ష జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు.దోషులను కాంగ్రెస్ ప్రభుత్వం,పోలీస్ యంత్రాంగం కాపాడేందుకు సంఘటనను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.దోషులు ఎంతటి వారైనా కఠిన శిక్ష విధించాలని కోరుతున్నామని తెలిపారు.

## కిష్టాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**ధన్వాడ, ఫిబ్రవరి25(సూర్యరేఖ)** ధన్వాడ మండలం కిష్టాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయుల వ్యవహరించారు.జిల్లా కలెక్టర్‌గా కే.సుహాసిని,జిల్లా విద్యాశాఖాధికార డీఈవో)జె. కృష్ణవేణి, మండల విద్యాశాఖాధికారిగా (ఎంఈఓ)జె. శివప్రసాద్, ప్రధానోపాధ్యాయురాలిగా (జిహెచ్ఎం)పి.నందినిలు వ్యవహ రించారు. అధికారుల బాధ్యతలు,విధులు గురించి వివరిస్తూ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నడిపించారు.అసెంబ్లీ నిర్వహణ,తరగతుల బోధన,పాఠశాల పరిపాలన వంటి కార్యక్రమాలను విద్యార్థులే చేపట్టి తమ నాయకత్వ నైపుణ్యాలను ప్రదర్శించారు. ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం మరియు బాధ్యతాభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.

## తెల్లరేషన్ కార్డు అందజేసిన కల్లూరు మున్సిపల్, చైర్మన్,వైస్ చైర్మన్.



**ఖమ్మం,ఫిబ్రవరి25(సూర్యరేఖ)** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో 15 వార్డులో తెల్లరేషన్ కార్డులను కల్లూరు మున్సిపల్ చైర్మన్ దారావత్ మోహన్ నాయక్,వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి,16వ వార్డు కౌన్సిలర్ ఉబ్బనా రాంబాబు, లు అందజేయడం జరిగింది.తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలన్నీ అర్హులైన నిరుపేదలకి అందజేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,నేతృత్వంలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే, మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు,యాసా శ్రీకాంత్ ఉబ్బన వెంకటరత్నం చేతుల మీదగా తెల్ల రేషన్ కార్డు అందజేయడం జరిగింది.

## వృద్ధురాలు అదృశ్యం..



**జల్ పల్లి,ఫిబ్రవరి25(సూర్యరేఖ)** వృద్ధురాలు అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం,మహేశ్వరం మండలం, మంఖల్ గ్రామానికి చెందిన బైన్లోల్ల నరసింహ భార్య ఎల్లమ్మ( 58),వారి కుమార్తె బాలమని అనారోగ్యం తో హైదరాబాద్ లోని ఉస్మాని యా హాస్పత్రిలో చేరింది. ఎల్లమ్మ తన కూతురిని చూడడానికి హాస్పిటల్ కు వెళ్లి,ఈ నెల 22న సాయంత్రం 6.30 గంటలకు,ఆసుపత్రి నుండి తిరిగి ఇంటికి వెళ్తుండగా,ఆమె అల్లుడు ఆమెను తుక్కుగూడలో దింపి,ఇంటికి వెళ్ళమని సూచించాడు.అయితే ఎల్లమ్మ ఇప్పటి వరకు ఇంటికి తిరిగి రాలేదు.దీంతో నరసింహ తన భార్య ఎల్లమ్మ గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో,బంధువుల వద్ద వెతికిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో,పహాడీషరీఫ్ పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేశాడు.అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలు..

రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీమాధవానంద సరస్వతి..



**వెల్దుర్తి,ఫిబ్రవరి25(సూర్యరేఖ)** దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలు అని, ఆలయాలను సందర్శించడం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని రంగంపేట ఆశ్రమ పిఠాధిపతి శ్రీశ్రీ మాధవానంద సరస్వతి అన్నారు.బుధవారం వెల్దుర్తి మండలంలోని బస్వాపూర్ గ్రామ సమీపంలో స్వయంభుగా వెలసిన శ్రీభ్రమరాంబ సహిత మల్లికార్జునస్వామి ఆలయాన్ని ఆయన సందర్శించి ఆలయంలో శివలింగానికి పంచామృతలతో అభిషేకం గావించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతిరోజు ఆలయాలను సందర్శిం చడం ద్వారా మానసిక ప్రశాంతతో పాటు శారీరక ఉల్లాసం లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

## సమయస్ఫూర్తితో ఉపాధ్యాయుని ప్రాణాలు కాపాడిన విద్యార్థికి సన్మానం



**దామరగిద్ద,ఫిబ్రవరి25(సూర్య రేఖ) :** మద్దూరు మండలం నంది పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న సుదర్శన్ వారం రోజుల క్రితం విధులు ముగించుకొని ఇంటికి వస్తుండగా దామరగిద్ద సబ్ స్టేషన్ దగ్గర ప్రమాదానికి గురయ్యారు.ఆ సమయంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామరగిద్దలో 10 వ తరగతి చదువుతున్న బాపనపల్లి గ్రామ విద్యార్థి శివశంకర్ పరిస్థితిని గమనించి వెంటనే స్పందించారు.గాయపడిన ఉపాధ్యాయునికి తక్షణం కట్టుకట్టి,సమీప హాస్పిటల్‌కు తరలించేలా సహాయం చేసి సమయస్ఫూర్తి ప్రదర్శించాడు.విద్యార్థి చూపిన ధైర్యం,మానవత్వం అందరినీ ఆకట్టుకుంది.ఈ నేపథ్యంలో పాఠశాలలో నిర్వహించిన హిందీ ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశంలో సుదర్శన్ స్వయంగా శివశంకర్‌ను సన్మానించి అభినందించారు.తనకు సమయానికి సహాయం చేసి ప్రాణాపాయం నుంచి రక్షించినందుకు విద్యార్థికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్,రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ జిల్లా అధ్యక్షులు యశ్వంత్,హిందీ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు,పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు శివశంకర్‌ను ప్రశంసిస్తూ అతని సేవాభావం ఇతరులకు ఆదర్శమని పేర్కొన్నారు.ఇలాంటి విద్యార్థులు సమాజానికి ఆదర్శప్రాయులని,వారి సేవా మనోభావం భవిష్యత్తులో మరెందరికో ప్రేరణనిస్తుందని అన్నారు.

## రాజేంద్రనగర్ లో ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు..





**రాజేంద్రనగర్ ,ఫిబ్ర వరి25( సూ ర్యరేఖ)** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా జరిగాయి. మొదటి సంవత్సరం పరీక్షలు ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యాయి. గురువారం నుండి ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం కానున్నాయి .రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్లలలో 16పరీక్షా కేంద్రాలలో విద్యార్థులు పరీక్షలు రాశారు.మొదటి రోజు 6,200 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 32మంది విద్యార్థులు గైరాజర య్యారు.హైదర్ గూడలోని ఓపరీక్షా కేంద్రం బయట అపరిశుభ్రమైన వాతావరణం ఉండటంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. మురుగు నీటి మధ్యలోనే విద్యార్థులు నడుచుకుంటు పరీక్షా కేంద్రంలోకి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొనడంతో విద్యార్థులు అసహనానికి గురైనారు. కళాశాల వద్ద దుర్వాసన వస్తుందని వాపోయారు. రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 385 మంది విద్యార్థుల హాజరు..రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్ మొదటి రోజు 408మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా23మంది గైర్హాజరు అయ్యారు.385 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు ప్రిన్సిపాల్ సుధారాణి తెలిపారు. ఇంటర్ పరీక్షలకు రాజేంద్రనగర్ కస్టోడియన్,లు..రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న16ఇంటర్ పరీక్షా కేంద్రాలకు కస్టోడియన్లుగా ఎన్.రామక్రిష్ణ (ఇబ్రహీంపట్నం తెలుగు లెక్చరర్),శ్యాంసుందర్ (రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల),శేషాద్రి (చేవెళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల)లెక్షరర్లు వ్యవహరించారు.మూడు విడతల్లో మూల్యాంకనం తాజాగా సమాధాన పత్రాల మూల్యాంకనం షెడ్యూల్‌ను ఇంటర్‌బోర్డు ప్రకటించింది.మార్చి4 నుంచి సంస్కృతం పేపర్ల మూల్యాంకనం ప్రారంభమవు తుంది. మార్చి15నుంచి మొదటి విడత,మార్చి18నుంచి రెండో విడత,మార్చి20 నుంచి మూడో విడత మూల్యాంకనం ప్రారంభమవుతుంది.ఏప్రిల్ రెండో వారంలో ఫలితాలు విడుదల చేస్తారు.

## మహిళా విశ్వవిద్యాలయం వీసీ ప్రొ.సూర్య ధనంజయ్,ని కలసిన ప్రభు పూజారి..




**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి25(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని కోఠిలో ఉన్న వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య సూర్య ధనంజయ్,ని మర్యాద పూర్వకంగా భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయ సహ కారదర్శి ప్రభుపూజారి కలవడం జరిగింది.

## ప్రజల సౌకర్యార్థం ముప్పై పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలి..

**మెరుగైన వైద్య సదుపాయాలకు దోహదం**


**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**



**శంషాబాద్,ఫిబ్రవరి25(సూర్యరేఖ)** ప్రజల సౌకర్యార్థం ముప్పై పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.శంషాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసి అందుబాటులోకి తేవాలన్నారు.ఈ మేరకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర ఆరోగ్య,వైద్య,కుటుంబ సంక్షేమశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శంషాబాద్ డివిజన్ పరిధిలోని ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని,అక్కడ ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం సమర్పించారు.శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం,పరిసర ప్రాంతాల్లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వైద్య సదుపాయాలు మెరుగుప రచాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే మంత్రికి వివరించారు.ప్రస్తుతం ఉన్న పీహెచ్సీ పరిమిత సదుపాయాలతో ఉన్నందున,స్థానిక ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని,దీనిని మారిస్తే పేద ప్రజలకు మెరుగైన వైద్యం చేరువవుతుందని పేర్కొన్నారు.ఎమ్మెల్యే విజ్ఞప్తిపై మంత్రి దామోదర రాజనర్సింహ సానుకూలంగా స్పందించారు.ఈ ప్రతిపాదనను పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన నిధులు మంజూరు చేసేందుకు,ఆసుపత్రి స్థాయిని పెంచేందుకు చర్యలు తీసుకుంటా మని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## మెదక్‌కు పదో తరగతి మూల్యాంకన కేంద్రం మంజూరు..

**ఎంపీ రఘునందన్ రావు పట్టుదలకు ఫలితం..**



**మెదక్,ఫిబ్రవరి25(సూర్య రేఖ) :** నూతనంగా ఏర్పడిన మెదక్ జిల్లాకు ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న పదో తరగతి మూల్యాంకన కేంద్రం మంజూరు కావడంతో జిల్లాలో విద్యా వర్గాల్లో ఆనందం వెల్లివిరిసింది .జిల్లాలోనే మూల్యాంకనం జరగాలన్న డిమాండ్‌కు చివరికి న్యాయం జరిగిందని ఉపాధ్యాయులు,ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు.జిల్లా ఏర్పాటైనప్పటి నుంచే పదో తరగతి పేపర్ల మూల్యాంకనం కోసం ఇతర జిల్లాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.ఈ సమస్యను గతంలో పలుమార్లు అప్పటి ఎమ్మెల్యేలు,మంత్రులు,అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన రాలేదని ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు.కలెక్టర్, డీఈఓ,డీఎస్సీ అధికారులను పలుమార్లు కలసి వినతిపత్రాలు సమర్పించినా ఫలితం లేకపోయిందని తెలిపారు.ఈ నేపథ్యంలో మెదక్ ఎంపీగా ఉన్న రఘునందన్ రావు సమస్యను సీరియస్‌గా తీసుకుని సంబంధిత అధికారులతో చర్చలు జరిపారు.డీఈఓకు సూచనలు చేస్తూ,కలెక్టర్‌తో మాట్లాడి,డీఎస్సీకి స్వయంగా ప్రాతినిధ్యం వహించి విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.గత విద్యాసంవత్సరంలోనూ ప్రయత్నాలు చేసిన ఆయనకు ఈసారి ఫలితం దక్కిందని పేర్కొన్నారు."మెదక్ జిల్లా కేంద్రంలోనే పదో తరగతి మూల్యాంకనం జరగాలి" అన్న పట్టుదలతో ఎట్టి పరిస్థితుల్లోనూ సాధిస్తానని హామీ ఇచ్చిన ఎంపీ,ఆ మాట నిలబెట్టు కున్నారని ఉపాధ్యాయ సంఘం 'తపస్' నాయకులు తెలిపారు. ఉపాధ్యాయుడిగా పనిచేసిన అనుభవం ఉన్న ఆయనకు విద్యా వ్యవస్థపై ప్రత్యేక మక్కువ ఉందని వారు అభిప్రాయపడ్డారు.మూల్యాంకన కేంద్రం మంజూరు కావడంతో జిల్లాకు చెందిన ఉపాధ్యాయులు ఇక ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గనుంది.ప్రయాణ వ్యయం,సమయ నష్టం తగ్గడంతో పాటు స్థానికంగా విద్యా వ్యవస్థ బలోపేతానికి ఇది తోడ్పడుతుందని విద్యావేత్తలు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మెదక్ జిల్లా ప్రజలు,ఉపాధ్యాయులు,భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాకు విద్యా రంగంలో ఇది కీలక మైలురాయిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

## మొదటి రోజు ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు..



**వెల్దుర్తి,ఫిబ్రవరి25(సూర్యరేఖ)** బుధవారం ప్రారంభమైన ప్రథమ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగాయి. ఈ సందర్భంగా మండల కేంద్రమైన వెల్దుర్తిలోని రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం కాగా కళాశాలలో హిందీ పరీక్షకు 31విద్యార్థులు హాజరై పరీక్షలు రాయగా తెలుగు పరీక్షకు128మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా127మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాశారు.1విద్యార్థి పరీక్షకు గైరాజర్ అయినట్లు కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు తెలిపారు.పరీక్ష కేంద్రం వద్ద144 సెక్షన్ అమల్లో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## కంజామల్లూ్వర్ బక్కరెడ్డి కుమార్తె వివాహానికి హాజరైన నూతన వదువరులను ఆశీర్వదించిన

**మాటూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్షుద్**



**అందోల్,ఫిబ్రవరి25(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం కంజామల్లూ్వర్ బక్కరెడ్డి కుమార్తె వివాహానికి మాటూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ యువ సీనియర్ నాయకుడు మక్షుద్ హాజరై నూతన వదువరులను ఆశీర్వదించారు ఈ వేడుకల్లో మక్షుద్,వారి సన్నిహితులు, బంధుమిత్రులు హాజరయ్యారు.

## ఆడపడుచుకు అండగా హస్నాబాద్ రికార్డ్ సర్పంచ్ తులసి హనుమంత్..



**అందోల్,ఫిబ్రవరి25(సూర్యరేఖ)**సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండలం హస్నాబాద్ చాకలి మన్నెమ్మ,విట్టల్ దంపతుల కుమార్తె మేఘమాల వివాహ మహోత్సవానికి హాజరై కానుకగా రూ. 10వేల చెక్కు చాకలి మణెమ్మ కుటుంబానికి అందజేయడం జరిగింది. సర్పంచు తులసి హనుమంత్ మాట్లాడుతూ...గ్రామ ఆడబిడ్డలు ఆనందంగా ఉండాలని,వారి తల్లిదండ్రులకు వివాహ సమయంలో మావంతు చిన్న సహాయం అందించాలని ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.నూతన వధూవరులను ఆశీర్వదించి అలాగే ఆదేవుడు సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని వేడుకోవటం జరిగింది. ఈ వివాహ వేడుకల్లో గ్రామ తొలి మహిళా ఉపసర్పంచ్ మంగలి భారతమ్మ ముదిరాజ్,సంఘం గ్రామ అధ్యక్షులు,పెద్దలు కోడూరు అంజన్న ముదిరాజ్ పాల్గొన్నారు.

## టెక్నాలజీ లైసెన్స్ ఒప్పందంపై సంతకం..




**రాజేంద్రనగర్,ఫిబ్రవరి25 సూర్యరేఖ )**హైదరాబాద్ ఐసీఏఆర్ –ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ మాన్యువల్ సాయిల్ టెస్టింగ్ కిట్ టెక్నాలజీని పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయడానికి,ప్రోత్సహించడానికి అగ్రినో వేట్ ఇండియా లిమిటెడ్ ద్వారా తెలంగాణకు చెందిన సైన్స్ అండ్ టెక్ సిరి వాలంటరీ ఆర్గనైజేషన్‌తో నాన్–ఎక్స్‌క్లూజివ్ ప్రాతిపదికన టెక్నాలజీ లైసెన్స్ ఒప్పందంపై సంతకం చేశారు.సైన్స్ అండ్ టెక్ సిరి వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవసాయం, శాస్త్రీయ,పరిశోధన రంగాలలో నిమగ్నమై ఉందన్నారు.కంపెనీ తన మార్కెటింగ్,సరఫరా నెట్‌వర్క్ ద్వారా భారతదేశంలో ఐఐఆర్ఆర్ మాన్యువల్ సాయిల్ టెస్టింగ్ కిట్ టెక్నాలజీని తయారు చేసి మార్కెట్ చేయాలని భావిస్తోంది.రాపిడ్ సాయిల్ హెల్త్ టెస్టింగ్ కిట్ పోర్టబుల్, యూజర్ ఫ్రెండ్లీ,ఉపయోగించడానికి సులభమైంది ,వేగవంతమైన ఫలితం.కిట్ నేల భౌతిక,రసాయన,జీవ పారామితుల కోసం వేగవంతమైన పరీక్షా పద్ధతులను అందిస్తుంది.

# విలువ ఆధారిత పాల ఉత్పత్తుల తయారీపై అవగాహన సదస్సు..





**రాజేంద్రనగర్,ఫిబ్రవరి25(సూర్యరేఖ)**అధిక పాల ఉత్పత్తులతో పెంపకందారులు అధిక లాభాలు పొందేలా బుధవారం అవగాహన కార్యక్రమాన్ని డిపార్ట్ మెంట్ ఆఫ్ లైవ్క్ ప్రొడక్ట్స్ టెక్నాలజీ విభాగంలో పీవీ నర్సింహారావు తెలంగాణ వెటర్నరీ విశ్వ విద్యాలయం,కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్,రాజేంద్రనగర్ లో నిర్వహించారు.నేషనల్ మీట్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్,హైదరాబాద్ ఆధ్వర్యం లో ప్రత్యేక్ష ఎస్సీ,ఎస్పీ- కార్యక్రమంలో భాగంగా శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమం ముఖ్యంగా గ్రామీణ మహిళలు,యువతపాల ఉత్పత్తుల విలువ జోడింపు ద్వారా ఆధాయ మార్గాలు అనే అంశంపై కార్యక్రమం నిర్వహించగా డాక్టర్ మాధురి, అసోసియేట్ డీన్,డాక్టర్ బర్బుద్దే, డైరెక్టర్, ఎన్ఎం ఆర్ఐ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .డాక్టర్ స్వామి జగదీష్,అసోసియేట్ ప్రొఫెసర్ అండ్ హెడ్ విభాగాధిపతి,డాక్టర్ సాహిత్యరాణి, అసోసియేట్ ప్రొఫెసర్,లైవ్ స్టాక్ ప్రొడక్ట్స్ టెక్రాలజీ, డాక్టర్ స్నేహప్రియ,అసిస్టెంట్ ప్రొఫెసర్ వారు ఖోవా, కలాకండ్, పనీర్, చన్నా, రసగుల్లా ,రసమలే ,బాసందీ,మజ్జిగ లస్సీ,ఫ్లేవర్డ్ మిల్క్,వే డ్రింక్,వంటి విలువ ఆధారిత పాల ఉత్పత్తుల తయారీపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ సత్యనారాయణ ,ప్రొఫెసర్ వెటర్నరీ ఎక్స్టెన్షన్ డిపార్టమెంట్, కరుణాకర్, డిపివో జీహెచ్ఎంసీ హైదర్గూడ విభాగం వారు ప్రత్యేక సహకారాలు అందించారు.

## మాజీ మంత్రి సబితారెడ్డి పీఏ కుమార్తె రిసెప్షన్‌కు హాజరైన పలువురు ప్రముఖులు




**రాజేంద్రనగర్,ఫిబ్రవరి25(సూర్యరేఖ)** మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి పీఏ శ్రీనివాస్ కుమార్తె రిసెప్షన్,కు పి.సబితా ఇంద్రారెడ్డి,తో రాజేంద్రనగర్ సర్కిల్ ఇంచార్జ్ కొలన్ సుభాష్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాజేంద్రనగర్ నియోజకవర్గం సీనియర్ నాయకులు, కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్,డి.రమేష్ ముదిరాజ్,హైదర్ గూడ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు చిట్టిగారి నరేంద్రరావు,జీవన్దాస్,ఎడ్లకాడి సూర్యం, నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## కుమ్మెర బాధితులకు సంఘీభావంగా దీక్షలో కూర్చున్న కేటీఆర్

**మహబూబ్‌నగర్ :** నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో జరిగిన దాడిలో మరణించిన రెండు నెలల పసిపాప కుటుంబాన్ని పరామర్శించేందుకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లాలో పర్యటించారు.మల్లన్న జాతరలో కాంగ్రెస్ నాయకులు కుల వివక్ష చూపుతూ చాకలి చంద్రకళ కుటుంబంపై అమానుషంగా దాడికి దిగడంతో ,రెండు నెలల పాప తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందింది.ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. బాధితులకు న్యాయం చేయాల్సిన పోలీసులే దాడికి గురైన బాధిత కుటుంబంపైనే కేసు నమోదు చేయడంతో వారంతా భయపడి గ్రామం వదిలి నాగర్‌కర్నూల్‌లో తలదాచుకుంటున్నారు. ఈ ఘటనలో బాధితులకు న్యాయం జరగకపోగా వేధింపులు ఎక్కువయ్యాయి.కాంగ్రెస్ గూండాల దాడిలో గాయపడి పసిపాపను కోల్పోయిన కుటుంబాన్ని పరామర్శించి వారికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు ఉమ్మడి జిల్లాకు చెందిన మాజీ మంత్రులు ,శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు మర్రి జనార్ధన్ రెడ్డి, అలా వెంకటేశ్వర్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కుమ్మెర బాధితులకు సంఘీభావంగా దీక్షలో కూర్చుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవు వేసి నివాళి అర్పించారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ :** ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల రక్షణ లో భాగంగా సెక్షన్ 163 ః౹ఔూ (144 సెక్షన్) అమలు చేయనున్నట్లు తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మొత్తం 94 పరీక్ష కేంద్రాల్లో (హన్మకొండ 52, వరంగల్ 24, జనగామ 16) తేది 25-02-2026 నుండి 18-03-2026 వరకు ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని సీపీ తెలిపారు.

1. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు.
2. సభలు, సమావేశాలు, ర్యాలీ లు, ధర్నాలు నిషేధం.
3. పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు తేది 25-02-2026 నుండి 18-03-2026 వరకు ప్రతిరోజూ ఉదయం 06:00 గంటల నుండి

# మొబైల్ ఫోన్ల రికవరిలో అద్భుత ఫలితాలు సాధిస్తున్న సిరిసిల్ల జిల్లా పోలీస్ యంత్రాంగం




**6 లక్షల విలువ గల 63 మొబైల్ ఫోన్లు రికవరీ...**
**మొబైల్ యజమానులకు అందజేత**
**జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**

**రాజన్న సిరిసిల్ల :** జిల్లా పోలీస్ కార్యాలయంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేసి జిల్లాలో గత కొన్ని రోజుల నుండి పోయిన , చోరీకి గురైన సుమారు 6లక్షల రూ.విలువ గల 63 ఫోన్ల ఆచూకీ మన రాష్ట్రంలోనే కాకుండా పొరుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుండి రికవరీ చేసి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా బుధవారం రోజు సంబంధిత మొబైల్ ఫోన్ల యజమానులకు అందజేయడం జరిగింది.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....ప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్ లేనిదే ఒక చిన్న లావాదేవీ కూడా చేయలేని, మన యొక్క విలువైన సమాచారం బ్యాంక్ అకౌంట్స్, పాస్ వర్డ్స్ వంటివి మొబైల్లో సేవ్ చేసి పెట్టుకుంటారని తెలిసిన నేరగాళ్లు మొబైల్ దొంగిలించి,వీక్ పాస్ వర్డ్స్ లను బ్రేక్ చేసి ఫోన్ పే,గూగుల్ పే తదితర మద్యమాల ద్వారా డబ్బులు కాజేస్తున్నారన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతుందన్నారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే అఇఎఖీ పోర్టల్ ( ఫ్ర్తబిబిజూబ://లిలిలి.ఇవతితీ.ణనీల.తిని ) నందు బ్లాక్ చేసి, సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లను కొనుగోలు చేసినట్లైతే అట్టి షాప్ యజమాని నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.సెల్ ఫోన్ దొంగలు దొంగిలించిన ఫోన్ లను మొబైల్ షాప్ లలో అమ్ముతున్నారని, తక్కువ ధరకు వస్తుందని దొంగిలించబడిన ఫోన్ అని తెలియక కొనుగోలు చేసి అమాయక ప్రజలు మోసాలకు గురి అవుతున్నారని అన్నారు. ఎవరైన దొంగిలించబడిన ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసినట్లైతే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.× సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా జిల్లాలో పోయిన మొబైల్ ఫోన్స్ రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో కృషి చేస్తున్న ఐ.టి కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్ ,కానిస్టేబుల్ రాజాతిరుమలేష్ లను జిల్లా ఎస్పీ అభినందించారుపోయిన మొబైల్ ఫోను మళ్లీ దొరకదనుకున్న మొబైల్ ఫోన్ జిల్లా పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి ఫోన్ రికవరీ చేసి అందించినందుకు సంబంధిత బాధితులు జిల్లా ఎస్పీ కి, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐటి కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్, ఆర్.ఐ యాదగిరి, కానిస్టేబుల్ రాజాతిరుమలేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర 4వ పోలీస్ గేమ్స్ లో రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసుల ప్రతిభ..

**బంగారు పతకాలు సాధించిన కానిస్టేబుళ్లను అభినందించిన ట్రాఫిక్ డిసిపి**



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి25(సూర్యరేఖ)**తెలంగాణ రాష్ట్ర 4వ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ లో రాజేంద్రనగర్ ట్రాఫిక్ కానిస్టేబుల్స్ బంగారు పథకాలు సాధించారు.ఈ నెల18 నుంచి 21వరకు జరిగిన పోటీలలో రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు చెందిన హెడ్ కానిస్టేబుల్ జటవత్ అశోక్ ఉషు, పెంకక్ శీలట్ విభాగంలో2బంగారు పతకాలు,2 కాంస్య పతకాలు సాధించగా,కానిస్టేబుల్ మూడవత్ అనిల్ తైక్వాండో, ఉషు,పెంకక్ శీలట్ విభాగంలో 2 బంగారు పతకాలు,1రజతం,1కాంస్య పతకం సాధించారు.పతకాలు సాధించిన క్రీడాకారులను బుధవారం రాజేంద్రనగర్ ట్రాఫిక్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్ రాహుల్ హెగ్డే అభినందించారు.

## కోకాపేట్‌లో మలబార్ గోల్డ్,డైమండ్స్ నూతన షోరూమ్ ప్రారంభం..

**టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆవిష్కరణ..**
**స్థానిక నాయకులు,ప్రజల సమక్షంలో జరిగిన కార్యక్రమం**




**గండిపేట్,ఫిబ్రవరి25(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గ శాసన సభ్యులు ప్రకాష్ గౌడ్,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు,ఎమ్మెల్యే బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి కోకాపేట్‌లోని మలబార్ గోల్డ్ డైమండ్స్ నూతన షోరూమ్‌ను ప్రారంభించారు.స్థానిక నాయకులు,ప్రజలు,వ్యాపారవేత్తలు పెద్ద సంఖ్యలో హాజరైన ఈ కార్యక్రమంలో ఆయన సంస్థ యాజమాన్యానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.కోకాపేట్ ప్రాంతంలో ఈ నూతన షోరూమ్ ప్రారంభం స్థానిక వ్యాపార రంగానికి మరింత ఊపిరి పోస్తుందని ,గ్రాహకులకు నాణ్యమైన బంగారం,వజ్రాలు అందుబాటులో ఉండటం సంతోషకరమని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు.టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సంస్థ అభివృద్ధికి శుభాకాంక్షలు చెప్పి,ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. మలబార్ గోల్డ్ & డైమండ్స్ సంస్థ హైదరాబాద్‌లో ఇటీవలి కాలంలో విస్తరిస్తున్న నేపథ్యంలో ఈ షోరూమ్ ప్రారంభం మరింత ఆకర్షణీయంగా జరిగింది.కార్యక్రమంలో స్థానికులు,వ్యాపార సంఘాల నాయకులు పాల్గొని ఆనందోత్సాహాల మధ్య జరిగింది.

## ఏళ్ల నిరీక్షణకు తెర

**కరీంనగర్ :** సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురునిచ్చింది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో గృహలక్ష్మి పథకంలో నిర్మాణాలు ప్రా రంభించి నిలిచిపోయిన పనులకు ఇందిరమ్మ పథకాన్ని వర్తింపజేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గడిచిన కొన్నేళ్లుగా మొండిగోడలు, పిల్లర్లతో దర్శనమి స్తున్న నిర్మాణాలు ఇక ఊపందుకోనున్నాయి. సొంత స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం రూ.3లక్షల ఆర్థిక సాయం అందించేలా 2023లో అప్పటి ప్రభుత్వం గృహలక్ష్మి పథకానికి శ్రీకారం చుట్టింది. కానీ నిధుల విడుదలలో జాప్యం గుదిబండగా మారింది. అంతలోనే ప్రభుత్వం మారడంతో ఇక తమ పరిస్థితి ఏంటని లబ్ధిదారులు ఆందో ళన చెందారు. తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో లబ్ధిదారుల్లో హర్షాతిరేకం వ్యక్తమవుతోంది. జిల్లాలో సదరు సమయంలో గృహలక్ష్మి పథకానికి 58వేలకు పైగా దరఖాస్తులొచ్చాయి. కరీంనగర్, హుజూరాబాద్ రెవెన్యూ డివిజన్ల పరిధిలో భారీగా అర్జీలు రాగా ఆన్‌లైన్ చేశారు. గత ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలకు ముందు నియోజకవర్గానికి 3వేల ఇళ్లను కేటాయించింది. అధికారులు క్షేత్రస్థాయిలో విచారించి సుమారు 45వేలకు పైగా మందిని ప్రాథమికంగా అర్హులని తేల్చారు. కొందరు లబ్ధిదారులకు అప్పటి మంత్రులు, ఎమ్మెల్యే మంజూరు పత్రాలు సైతం అందించారు. జిల్లాల్లో మూడు వేలకు పైగా అర్హులు ఇంటి నిర్మాణాలను ప్రారంభించుకున్నారు. అనంతరం ఎన్నికల కోడ్ రావడం, ప్రభుత్వం మారటం, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ మేరకు ఇందిరమ్మ ఇళ్లకు పథకానికి శ్రీకారం చుట్టడంతో గృహలక్ష్మి లబ్ధిదారుల పరిస్థితి దయనీయంగా తయారైంది. ఉన్న ఇల్లు తొలగించుకుని, ఇందిరమ్మ పథకంలో లబ్ధి పొందక నానా ఇబ్బంది పడ్డారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ తాజా నిర్ణయంతో భరోసా దక్కనుంది. గృహలక్ష్మి పథకంలో నిర్మాణం నిలిచిన లబ్ధిదారుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను ఎంపిక చేయనున్నారు.

## యూట్యూబర్ కోమలి సూసైడ్

**హైదరాబాద్ :** విశాఖపట్నానికి చెందిన యూట్యూబర్ కోమలి (21) హైదరాబాద్‌లో ఆత్మహత్యకు పాల్పడింది. చదువు నిమిత్తం హైదరాబాద్ చేరుకున్న ఆమె, చిత్రపురి కాలనీలో నివాసం ఉంటోంది. తన అభిరుచి మేరకు యూట్యూబ్ వీడియోలు చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. అయితే, తమ ప్రాంతానికే చెందిన అఖిల్ రెడ్డి అనే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌తో ఆమె కొంతకాలంగా ప్రేమలో ఉన్నట్లు తెలుస్తోంది. అతను కూడా యూట్యూబ్ వీడియోలు చేస్తుంటాడు. వీరిద్దరి మధ్య ప్రేమ విఫలం కావడంతో తీవ్ర మనస్తాపానికి గురైన కోమలి, తన గదిలో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడింది.తన కుమార్తె మరణానికి అఖిల్ రెడ్డి కారణమని, అతను ప్రేమ పేరుతో మోసం చేయడం వల్లే కోమలి ఆత్మహత్య చేసుకుందని ఆమె తల్లి మంగళవారం నాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. వర్ధమాన

# చిల్కానగర్ డివిజన్లోని వైకుంఠధామంలో మౌలిక సదుపాయాలను పరిశీలించిన డివిజన్ అధ్యక్షులు మొలకలపల్లి రాజేష్ ముదిరాజ్, ఇన్చార్జి ఆకిటి ఆగంరెడ్డి,లు







**ఉప్పల్,ఫిబ్రవరి25 (సూర్యరేఖ)**ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు చిలుకానగర్ 7వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్, చిలుకానగర్ 7వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆకిటి ఆగంరెడ్డి,ల ఆధ్వర్యంలో బుధవారం డివిజన్ పరిధిలోని వైకుంఠ ధామంలో మౌలిక సదుపాయాలను పరిశీ లించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. .గత పాలకుల నిర్లక్ష్యంతో వైకుంఠ ధామం లో కనీస సౌకర్యాలు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని విమర్శించారు. వైకుంఠధా మంలో 'పిచ్చిమొక్కలు' ఏపుగా పెరగడంతోపాటు కనీస వసతి అయిన 'నీటి సౌకర్యం'లేకపోవడంతో 'దహనసంస్కారాలకు' వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని 'ఆవేదన' వ్యక్తం చేశారు .ప్రస్తుతం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపిస్తున్నారని,ఆయా సమస్యల పరిష్కారానికి గాను రానున్న రోజుల్లో మెరుగైన మౌలిక వసతులను కల్పించే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బజార్ జగన్ గౌడ్,కొంపల్లి బాలరాజ్,నల్లవల్లి మహేం దర్, గండికోట గణేష్,దండగుల శంకర్, మాము, అమర్,కూరేలి యాదగిరి,కొండ్ర రాములు,రామ్ చర్లబలరాం, పల్నాటి కిష్టయ్య,పొడిశెట్టి కృష్ణ, భాస్కర్ రెడ్డి, పల్నాటి డేవిడ్,మారపాక సాయిలు, బి.ఎం.కిరణ్ పల్నాటి రమేష్,పగడం రాంనర్సయ్య, సంధ్య,గండికోట భరత్, మహేం దర్, కిరణ్, బస్తీ వాసులు, తదితరులు పాల్గొన్నా రు.

## చలపతిరాజు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఎన్విఎస్ఎస్ ప్రభాకర్



**ఉప్పల్, ఫిబ్రవరి25(సూర్యరేఖ)** భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యాలయం లో వివిధ హోదాలలో పూర్తిసమయ కార్యకర్తగా పనిచేస్తూ వచ్చిన ఎస్.చలపతిరాజు సతీమణి సమ్మెట లక్ష్మీదేవి అకాల మరణం చెందటం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసిందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ పేర్కొన్నారు.బుధవారం ఉదయం రామంతపూర్ శ్రీనివాసపురంలోని వారి నివాసానికి వెళ్లి లక్ష్మీదేవి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వారికి మోక్షప్రాప్తి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు నాప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు బండారు వెంకట్రావు, వల్లపు జగన్ యాదవ్,గడ్డం సాయికిరణ్,తో పాటు బిజెపి నాయకులు పాల్గొని లక్ష్మీదేవికి నివాళులర్పించారు.

# మహిళా సమైక్య భవనాలకు భూమిపూజ..







**నిజాంపేట,ఫిబ్రవర25(సూర్యరేఖ)** మండల కేంద్రం తో పాటు తిప్పనగుల్ల,వెంకటాపూర్ (కె)గ్రామాలలో బుధవారం ఎంపీడీవో రాజిరెడ్డి, ఏపీఎం అశోక్,గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో మహిళ సమైక్య భవనాలకు భూమిపూజ కార్య క్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మండలానికి సంబంధించి14 మహిళా సమైక్య భవనాలు మంజూరు కావడం జరిగింది అని,విడుతలవారీగా మంజూరైన గ్రామాలలో భూమిపూజ కార్యక్రమం నిర్వహిస్తు న్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు.గ్రామ సమైక్య భవనాల కు కృషిచేసిన సీఎం రేవంత్ రెడ్డికి,స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,లకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు చల్మెటీన రేందర్, మంజుల రమేష్,ముత్యాలసరిత మధుసూదన్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ శరత్,సైట్ ఇంజనీర్ రవీందర్,సీసీలు అమృత ,వెంకటరాజ్యం, రవీందర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్,నసీరుద్దీన్,మాజీ సర్పం చ్ కొమ్మట సత్యనారాయణ,ఉపసర్పంచ్ స్వర్ణలత రాములు, కార్యదర్శులుశ్యామల ,నర్సిం లు ,రాము,ప్రేమ, అకౌంటెంట్ స్వామి, వార్డు సభ్యులు నాయిని లక్ష్మణ్, ఎల్లవ్వ, భాస్కర్, ముత్యాలు ,గంగాధర్ మల్లవ్వ,నరేష్,సీఏ మమత, మల్లేశం, కిషోర్, యాదగిరి, గరుగులసుధాకర్, నర్సింలు,గ్రూప్ లీడర్ బెల్లం లావణ్య, పద్మ, ఐలయ్య,నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు ప్రారంభం..



**నిజాంపేట,ఫిబ్రవరి25(సూర్యరేఖ)** మండల పరిధిలోని జెడ్ చెరువు తండాలో బుధవారం ఉపాధి హామీ పనులను సర్పంచ్ బాబు నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ కూలీలకు కల్పిస్తున్న100 రోజుల పని కాలాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామస్తుల ఆర్థికాభివృద్ధికి ఉపాధి పనులు ఎంతో దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రాజు,గ్రామ ప్రముఖులు,కూలీలు పాల్గొన్నారు.

## పసిబిడ్డను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి..

గుర్రం రాఘవేందర్,కార్యదర్శి,గ్రేటర్ హైదరాబాద్ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్



**ఉప్పల్,ఫిబ్రవరి25(సూర్యరేఖ)** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో జాతరలో పసిబిడ్డను హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలని, హంతకులందరిని వెంట నే అరెస్ట్ చేయాలనీ గ్రేటర్ హైదరాబాద్ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి గుర్రం రాఘవేందర్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ. ..వారం రోజులు అయినప్పటికీ హంతకులను ఎందుకు అరెస్ట్ చేయలేదని విమర్శించారు .నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో ఐదు రోజుల క్రితం జాతరలో చిన్నారిని హత్య చేసిన పెత్తందారులను వెంటనే అరెస్ట్ చేయాలని,బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.కుమ్మెర జాతరలో దాడి చేయడమే కాకుండా రజక,దళిత కుటుంబాల మహిళలపై దాడి చేయడంతోపాటు చంటి పిల్లను హత్య చేసిన భూస్వామ్య దొరలు ,పెత్తందారులు తుకారాంరెడ్డి,శ్రీనివాసరెడ్డి,మధురెడ్డి,శ్రీకాంత్రెడ్డి, సతీష్రెడ్డి, దాడి చేసిన ఆలయ నిర్వాహకులపై తక్షణమే హత్యానేరం కింద కేసు నమోదుచేయాలని అన్నారు.చిన్నారిని చంపిన ఘటన జరిగి వారం రోజులు దాటినా అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం దారుణ మన్నారు. కుమ్మెర సర్పంచ్ ను వెంటనే అరెస్ట్ చేయాలని, పోలీసులు బాధితుల ఫిర్యాదును పట్టించుకోకుండా నిందితులిచ్చిన దరఖాస్తు ఆధారంగా దళిత కుటుంబంపై కేసులు బనాయించడం దుర్మార్గం అన్నారు.

# డెస్క్ జర్నలిస్టులకు అక్రెడిటేషన్లు పెంచాలి..



జర్నలిస్టు సంఘాల డిమాండ్
గన్ పార్కు నుంచి మీడియా అకాడమీకి ర్యాలీ..
అకాడమీ ఎదుట బైఠాయించిన డెస్క్ జర్నలిస్టులు..







**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి25(సూర్యరేఖ)**డెస్క్ జర్నలిస్టుల అక్రిడిటేషన్లు కార్డులను పెంచాలని,అర్హులైన డెస్క్ జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులివ్వాలని పలు జర్నలిస్టు సంఘాలు డిమాండ్ చేశాయి.డెస్క్ జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ లోని గన్ పార్కు నుండి నాంపల్లి చాపల్ రోడ్డులోని మీడియా అకాడమీ వరకు జర్నలిస్టుల ర్యాలీ నిత్వహించారు.అనంతరం జర్నలిస్టులు మీడియా అకాడమీ ఎదుట బైఠాయించి ధర్నా చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్), టీయూడబ్ల్యూజే -143 సంఘాల నాయకులు పాల్గొని మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ ....రాష్ట్ర ప్రభుత్వం మీడియా అక్రెడిటేషన్ల విషయంలో ఘోర వైఫల్యం చెందిందని ,రెండేండ్లు జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేక పోయిందని విమర్శిం చారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని పోరాడి తెచ్చుకున్న పాత్రికేయులకు స్వరాష్ట్రంలో అన్యాయం జరిగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వరాష్ట్రంలో జర్నలిస్టులకు ఇండ్లు,ఇండ్ల స్థలాలు లేవని, జర్నలిస్టు గర్తింపు కోసం రోడ్డెక్కి ఆందోళన చేయాల్సి దుస్థితి ఏర్పడిందని అన్నారు .గత ప్రభుత్వం 23వేల అక్రెడిటేషన్ కార్డులిస్తే.. .ఈ ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసి 44 వేల కార్డులిస్తామని ప్రకటించిం దని,అనేక కఠినమైన నిబంధనలు పెట్టి కార్డుల సంఖ్యను భారీగా తగ్గించే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు.డెస్క్ జర్నలిస్టులకు గతంలో ప్రతి జిల్లాకు ఐదుగురికి అక్రిడిటేషన్ కార్డులు వచ్చాయని,ప్రస్తుతం ఎడిషన్ సెంటర్ కు కేవలం నాలుగు కార్డులు మాత్రమే ఇస్తామని నిబంధన పెట్టడం దారుణమని అన్నారు.డెస్క్ జర్నలిస్టులు ఎడిషన్ కేంద్రాల్లోనే పని చేస్తున్నప్పటికీ,ఏ జిల్లాకు ఆజిల్లా డెస్కులు వేర్వేరుగా ఉంటాయని,ప్రతి జిల్లాకు ఒక ఇన్చార్జితో పాటు నలుగురు సబ్ ఎడిటర్లు పనిచేస్తుంటారని తెలిపారు.అదేవిధంగా ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేసే డెస్క్ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు 12 నుంచి 8కి తగ్గించారని, వారికి కూడా15కార్డులు ఇవ్వాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. టీయూడబ్ల్యూజే -143కోశాధికారి యోగానంద్ మాట్లాడుతూ. ..అక్రెడి టేషన్ల మంజూరులో వివక్ష తగదని, జర్నలిస్టుల అక్రిడిటేషన్ల విషయంలో గందరగోళ పరిస్థితి ఏర్పడిందని అన్నారు.గతంలో మాదిరిగానే జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని, లేదంటే జర్నలిస్టు సంఘాలను కలుపుకొని సచివాలయ ముట్టడితో పాటు రాష్ట్రవ్యాప్త ఆందోళనకు వెనుకాడబోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కో-కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి.రవికుమార్,కో-కన్వీనర్ బ్రహ్మం, డెస్క్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు ఉపేందర్, ప్రధాన కార్యదర్శి రాజారాం,నాయకులు వెంకటరమణ, ఎస్. వెంకటేష్, మహిళా జర్నలిస్టు పి.పద్మ తదితరులు పాల్గొన్నారు..అనంతరం మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వర రావుకు వినతి పత్రం అందజేయడం జరిగింది.

## రెండు బైకులు డీ ఇద్దరికీ తీవ్రగాయాలు..



**నిజాంపేట,ఫిబ్రవరి25(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని నస్కల్ ఎక్స్ రోడ్డు ఇదైతేనే మంచి దూరంగా కనిపిస్తున్న రోడ్డు వద్ద బుధవారం ఉదయం రెండు బైక్లు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి.ఈ మేరకు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బీక్నూర్ గ్రామానికి చెందిన బాలకృష్ణ రామాయంపేట నుండి సిద్దిపేట వెళ్తున్న క్రమంలో నస్కల్ ఎక్స్ రోడ్ వద్ద నిజాంపేటకు చెందిన కొమ్మాట తిరుమలయ్య బైక్ ను మలుపుతున్న సమయంలో రెండు బైకులు ఢీకొనడం జరిగింది.ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి .స్థానికులు వెంటనే గమనించి 108 అంబులెన్స్ కు సమాచారం అందించగా సిబ్బంది స్వామి ప్రథమ చికిత్స అందించి పైలట్ నవీన్ సహకారంతో బాధితులను సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్ష..

**చేగుంట,ఫిబ్రవరి25(సూర్యరేఖ)**ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బుధవారం జరిగిన మొదటిరోజు పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఇందులో బాగానే చేగుంట మండల పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఇంటర్మీడియట్ పరీక్షకు మొత్తం 418మంది విద్యార్థులు పరీక్ష రాయవలసి ఉండగా ఇందులో ఏడుగురు విద్యార్థులు గైర్హాజరు కావడంతో 411మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష కేంద్రాన్ని తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్, చేగుంట ఎస్ఐ 2 బిక్యనాయక్,కళాశాల చీఫ్ సూపరెడెంట్,పోలీస్ సిబ్బంది సందర్శించి పరీక్ష ఎలా జరుగుతుందని పరిశీలించారు.



# చిల్కానగర్ డివిజన్లోని ఇందిరానగర్ కాలనీలో సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన





మాజీ కార్పొరేటర్ బన్నాలగీత

**ఉప్పల్,ఫిబ్రవరి25(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ బుధవారం డివిజన్లోని కళ్యాణ్ పురి,ఇందిరానగర్ కాలనీలో ఉన్న వీధులలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షించారు.అనంతరం గీతా ప్రవీణ్ మాట్లాడుతూ...డివిజన్లోని అన్ని ప్రాంతాలలో మంజూరైన సిసి రోడ్డు పనులను దశలవారీగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని,పెండింగ్ లో ఉన్న మంజూరు కానీ మిగతా పనులను కూడా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో పూర్తి చేస్తామని తెలుపుతూ, సిసి రోడ్డు నిర్మాణ సమయంలో కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాలనీవాసులకు ఎటువంటి సౌకర్యం కలగకుండా త్వరితగతిన రోడ్డు పనులను పూర్తి చేయాలని, అదేవిధంగా జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు రోడ్డు నిర్మాణ సమయంలో పర్యవేక్షణ తప్పకుండా ఉండాలని వారు అధికారులను కోరడం జరిగింది.కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,సీనియర్ నాయకులు కోకుండా జగన్, కాలనీ అధ్యక్షులు ముద్దం శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులు బాలకృష్ణ గౌడ్ ,ప్రధాన కార్యదర్శి మల్లి కార్జున్, కాలనీ సభ్యులు రఫీ, రాము, సంజీవ్, లాలేష్ గౌడ్,గౌడ్, భాను, శ్రీకాంత్, మహేష్, చిన్న,శ్యామ్,బాలు,బస్తీ వాసులు, అనిత, సుక్రీత,శోభా,లక్ష్మి,రాజేష్,అనిత తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ను సందర్శించిన విద్యార్థులు





**నిజాంపేట,ఫిబ్రవరి25(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ను బుధవారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు సందర్శించారు.ఈ సందర్భంగా ఎస్ఐ రాజేశ్ విద్యార్థులకు పోలీస్ శాఖ పనితీరు,రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు.విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండి,చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన సూచించారు. రోజురోజుకు సైబర్ క్రైమ్ నేరాలు పెరిగిపోతున్నాయని ఆన్లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని మద్యం సేవించి వాహనాలు నడపవద్దని రోడ్డు భద్రత నియమాలపై తమ తల్లిదండ్రులకు వివరించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మురళీధర్, పాఠశాల ఇన్చార్జ్ ప్రధాన ఉపాధ్యాయురాలు అరుణ,ఉపాధ్యాయులు రాజేందర్, శ్రీనివాస్, బాలమణి, పోలీస్ సిబ్బంది నవీన్,రైటర్ రాజు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాబానగర్ డ్రైనేజీ సమస్యపై పర్యటించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్



**ఉప్పల్,ఫిబ్రవరి25(సూర్యరేఖ)** నాచారం డివిజన్ బాబానగర్ లో చాలా కాలంగా డ్రైనేజీ సమస్యలతో ఇక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్య పరిష్కరించకుండానే కొత్త సిమెంట్ రోడ్లు వేశారని స్థానికులు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ బుధవారం బాబానగర్ లో పర్యటించారు.సమస్య ఉన్న అన్ని వీధుల్లో కలిసి తిరిగి చూడడం జరిగింది.సమస్య పరిష్కారానికి తక్షణమే మ్యాన్ హోల్ టు మ్యాన్ హోల్ డీప్ క్లీనింగ్ చేసి సీటు తొలగించాలని అలాగే ఏవైనా ఆటంకం ఉంటే తక్షణమే రిపేర్ చేయించాలని డీజీఎం వేణుగోపాల్ కు ఫోన్ ద్వారా సూచించడం జరిగింది.అయనను సమస్య పరిష్కారం కానీ ఎడల తక్షణమే ఒక అడుగు డ్రైనేజీ లైన్ ఏర్పాటు కొరకు ప్రతిపాదనలు తయారు చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాబానగర్ కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నార్ణు

## ధన్వాడ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా వెంకటేష్ గౌడ్






**ధన్వాడ,ఫిబ్రవరి25 (సూర్యరేఖ)** ధన్వాడ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై(ఎస్హెచ్ఓ)గా ఎస్సై ఏ.వెంకటేష్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇంతకుముందు మహబూబ్నగర్ విఆర్ లో విధులు నిర్వహిస్తూ ఉండగా, బదిలీపై ధన్వాడకు నియమితులయ్యారు. ఇప్పటి వరకు ధన్వాడ ఎస్సైగా విధులు నిర్వహించిన ఎస్సై రాజ శేఖర్ మహబూబ్నగర్ జిల్లా రాజాపూర్ పోలీస్ స్టేషన్కు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా నూతన ఎస్సై ఏ. వెంకటేష్ గౌడ్,జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ని ఎస్పీ కార్యాలయంలో మర్యాపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలియజేస్తూ, మండల పరిధిలో శాంతి భద్రతలను కట్టుదిట్టంగా అమలు చేసి,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు .ప్రజలకు సత్వర సేవలు అందిస్తూ, పోలీసులపై విశ్వాసం పెంపొందించే విధంగా పని చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ధన్వాడ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై ఏ.వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ...తనపై ఉంచిన నమ్మకానికి జిల్లా ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలుపుతూ,ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. పోలీస్ -ప్రజల మైత్రిని బలోపేతం చేస్తూ, మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ కు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు

## విజేతలకు బహుమతులు అందజేసిన ఖుష్బూ గుప్తా ఐఏఎస్.




**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి25(సూర్యరేఖ)** మేర యువ భరత్ హైదరాబాద్ జిల్లా నిర్వహనాలో బ్లాక్ లెవల్ స్పోర్ట్స్ మీట్ క్రీడలు పర్యవరణ పరిరక్షక సేవ సమితి అధ్యక్షులు జి.నరేష్ అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ క్రీడా పోటీలలో కబడ్డి,ఖోఖో,కరాట్,మల్కం,వాలిబాల్,రన్నింగ్ వంటి క్రీడాలు నిర్వహించడం జరిగింది.ఈ క్రీడలలో గెలుపొందిన క్రీడాకారుల విజేతలకు, టింలకు బహుమతి ప్రధాన కార్యక్రమం జియాగూడ శ్లోక పాఠశాల క్రీఢా ప్రాంగణంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మేర యువ భరత్ యువజన,క్రీడల మంత్రిత్వశాఖ హైదారాబాద్ జిల్లా అధికారిణి ఖుష్బూ గుప్తా ఐఏఎస్.పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ క్రీడల్లో విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో జియాగూడ శ్లోక పాఠశాల ప్రిన్సిపాల్ నాగేశ్వర్ రావు,క్రీఢల శిక్షకులు సత్పాల్సింగ్,ఎంకే బాలాజీ.కెఎం.గురుచరన్,ఎం.రాఘవెందర్,కే.రాజు, తదితరులు పాల్గొన్నరు.

## పేరు ప్రక్కన తోక ఉంటే,ఎఫ్ఆర్ఐ నమోదు చేయరా...

పేరు ప్రక్కన తోక ఉంటే,ఎవరినైనా చంపొచ్చా..
ఈ రాష్ట్రంలో ప్రజాపాలన నడుస్తుందా.? లేక
దొరల పాలన నడుస్తుందా.?
దొరల బిడ్డలకు ఒక న్యాయం..
బహుజన బిడ్డలకు ఒక న్యాయమా..
ఇదేనా కాంగ్రెస్ ప్రజా పాలన..
జ్యోతిరావు పూలే సేవ సంఘం ఉపాధ్యక్షులు కురువ నవీన్ విమర్శ..




**ధన్వాడ,ఫిబ్రవరి25(సూర్యరేఖ)** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మేరా గ్రామంలో రజక కులస్తురాలు పసిపాపతో కలిసి,మల్లన్న జాతర దర్శనంకీ వెళ్తున్న,తల్లిని మేడపాట్టి పసి పాపను కాలితో నూలుపి చంపినా అగ్రకుల హంతకులను వెంటనే అరెస్ట్ చేసి,రిమాండ్ కు తరలించడం లేదు. ప్రియాంకరెడ్డి ఒక న్యాయం..బహుజన బిడ్డలకు ఒక న్యాయమా..తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నిందుతులను అరెస్ట్ చేసి,భాధితులకు న్యాయం చేయాలనీ,మదాసి కురువ ఎస్సీ సంక్షేమ సంఘం తరపున నేను డిమాండ్ చేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం..



**నిజాంపేట,ఫిబ్రవరి25(సూర్యరేఖ)** మండల పరిధిలోని వెంకటాపూర్(కె) గ్రామంలో కడవెరుగు వెంకటస్వామి(38)బుధవారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది. మృతుని కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలేనందున బుధవారం కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అసైన్డ్ భూసమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బైండ్ల నందు కుటుంబానికి అందించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అక్కల దుబ్బ రాజు,సోమన్న మహిపాల్, కాస కైలాస్,గోపరి పెంటయ్య,సోమన్న సుధాకర్, బానోత్ స్వామి,భీములు,కుక్కదు, పోచయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ విఫలమై..యూట్యూబర్ కోమలి ఆత్మహత్య



**మణికొండ ,ఫిబ్రవరి25(సూర్యరేఖ)** మణికొండ చిత్రపురి కాలనీలో బుధవారం విషాదం చోటుచేసుకుంది.ప్రేమ విఫలమై యూట్యూబర్ కోమలి (21)తన నివాసంలో ఆత్మహత్య చేసుకుంది.రాయదుర్గం ఇన్స్పెక్టర్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం..విశాఖపట్నంకు చెందిన కోమలి హైదరాబాద్లో బీఎస్సీ డిగ్రీ చదువుతోంది. మణికొండలోని చిత్రపురికాలనీలోని ఎస్ఐజీలో బంధువుల వద్ద ఉంటోంది. విశాఖపట్నంకు చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్,మరో యూట్యూబర్ అయిన నిఖిల్ రెడ్డితో మూడేళ్లుగా కోమలి ప్రేమలో ఉందని పోలీసులు తెలిపారు.నిఖిల్ ఆమెను దూరం పెట్టాడు.బ్రేకప్ బాధతో ఆమె తీవ్ర మనస్థాపం చెందింది.దాదాపు ఆరు నెలల క్రితమే కోమలి ఓసారి ఆత్మహత్యకు ప్రయత్నించింది.కానీ ఆమె బంధువులు జోక్యం చేసుకుని ఆమెకు కౌన్సెలింగ్ ఇచ్చారు.ఇటీవల,ఈ జంటకు వివాహం విషయంలో వివాదం తలెత్తిందని తెలుస్తోంది .సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో కోమలి చీరతో ఉరి వేసుకుని ప్రాణాలు తీసుకుంది.యూట్యూబ్ వీడియోలు చేస్తూ కోమలి యూట్యూబర్ గా మంచి గుర్తింపు తెచ్చుకుంది.ఆమె తల్లి మంగళవారం రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈసంఘటన వెలుగులోకి వచ్చింది.కేసు నమోదు చేసిన పోలీసులు తదుపరి దర్యాప్తు చేస్తున్నారు.

## సంపాదకీయం

# కార్మికులను కాలరాసే కొత్త కోడ్‌లు

కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాల స్థానంలో నాలుగు కార్మిక కోడ్లను అమల్లోకి తెస్తూ, 'ఇది స్వతంత్రం వచ్చిన తర్వాత కార్మికులకు అత్యంత మేలుచేసే కార్మిక అనుకూల సంస్కరణలు'గా ప్రచారం చేస్తున్నది. ఈ కోడ్లతో కార్మిక చట్టాలలో ఉన్న సంక్లిష్టతను తొలగిస్తూ, పెట్టుబడులను ఆకర్షించడానికి సామాజిక భద్రతను విస్తృతంగా అందించడానికని ఊదరగొడుతున్నది. సరళతరం పేరుతో తీసుకువచ్చిన ఈ కోడ్లు ఏళ్ల తరబడి దేశంలోని రెక్కాడితే డొక్కాడని కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మికుల చట్టాలతో పాటు హక్కులను కాలరాస్తున్నాయి. ఉద్యోగ భద్రతను గాలిలో దీపంలో నిలబెడుతున్నాయి. కార్మిక సంఘాలను బలహీనపరిచేలా, అసంఘటిత రంగ కార్మికులను పెంచేలాగా ఉపయోగ పడుతున్నాయి. ప్రమాదంలో ఉద్యోగ భద్రత కంపెనీలకు, పారిశ్రామిక అధిపతిలకు కార్మికుల తొలగింపులను ఇవి సులభతరం చేస్తున్నాయి. పారిశ్రామిక సంబంధాల కోడ్‌లో ఇప్పటి వరకు లే ఆఫ్ ప్రకటించడానికి వందమంది కార్మికులు అంతకంటే ఎక్కువ ఉండే పరిశ్రమలకు ప్రభుత్వ అనుమతి అవసరం. కానీ, ఈ పరిమితిని మూడువందల మంది కార్మికులకు పెంచడం ద్వారా కోట్ల మంది కార్మికులకు సామాజిక రక్షణకు దూరమయ్యారు. అనేక రంగాలలో పరిమిత కాల నియామకాలను ఈ కోడ్లు అనుమతిస్తుంది.అనగా శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగాల నియామకాలను నిరుత్సాహపరిచి కార్మికుల ఉద్యోగ భద్రతను గాలికొదిలేశాయి. ఇది కార్మికులు బేరమాడే శక్తి నుండి నిర్వీర్యం చేస్తుంది. నిరంతరం ఉద్యోగ భద్రతపై భయంతో బానిసలాగా పనిచేయాల్సిన పరిస్థితులలోకి కార్మికులను నెట్టే ప్రమాదం ఉంది. నాణ్యమైన ఉద్యోగ నియామకాల స్థానంలో ఇటువంటి నిబంధనలు ఉద్యోగభద్రత లేని పొరుగుసేవల నియామకాలను మరింత వేగవంతం చేస్తుంది. సమ్మె హక్కు, సంఘాల ఏర్పాటుపై ఆంక్షలు కార్మికులు వారి న్యాయమైన కోర్కెల కోసం అనేక రకాల ప్రయత్నాల తర్వాత చివరి ఆయుధంగా సమ్మెను ప్రయోగించి వారి హక్కులను కాపాడుకునే ప్రయత్నం చేస్తారు. అటువంటి బలమైన ఆయుధం కార్మికుల చేతి నుండి దూరం చేయడమే లక్ష్యంగా ఈ చట్టాలు రూపొందించారు. సమ్మె నోటీసు ఇచ్చిన పద్నాలుగు రోజులకు తర్వాత మాత్రమే సమ్మెకు వెళ్లాలనే నిబంధన విధించారు. ఈ కాలంలో కార్మికుల డిమాండ్లపై కోర్టు కేసు ఉంటే సమ్మెకు వెళ్లడానికి నిరాకరిస్తుంది. ఈ పేరుతో యాజమాన్యాలు కోర్టుల ద్వారా సమ్మెహక్కును నిర్వీర్యం చేస్తాయి. యాభైశాతం మంది పైగా కార్మికులు సెలవులోకి వెళ్లడాన్ని సమ్మెగా పున: నిర్వ చించడం ద్వారా కార్మికులను జాతీయస్థాయి సార్వత్రిక సమ్మె పాల్గొనడానికి, అదేవిధంగా సమ్మెకు మద్దతుగా ఇతర వర్గాల వారు పాల్గొనడాన్ని నిలుపుదల చేస్తుంది. దీనితో సమ్మెహక్కు అనే కార్మికుల బలమైన ఆయుధం యజమానుల చేతిలో కీలుబొమ్మగా మారి కార్మి కులు బేరమాడే శక్తిని నిర్వీర్యంచేసి కట్టు బానిసలుగా మార్చే ప్రమాదం ఉంది. గిగ్ కార్మికులను గుర్తింపు ఇవ్వడం ద్వారా రక్షణ పరిధిలోకి తీసుకురావడం చారిత్రాత్మక నిర్ణయంగా పాలకులు చేస్తున్న ప్రచారం బూటకంగా మారింది. వాస్తవానికి గిగ్, ప్లాట్ ఫామ్ కార్మికులకు సామాజిక భద్రత పథకాలకు, పెన్షన్లకు, ఆరోగ్య పథకాలకు సంబంధించిన నిధులకు యజమాని నుండి ఎటువంటి చెల్లింపు లేకుండా చేస్తుంది. మహిళా కార్మికులకు రాత్రి సమయంలో పనిచేయడానికి లేబర్‌కోడ్స్ సహకరిస్తాయి. సరైన రక్షణ చర్యలను రవాణా సదుపాయాలని, గ్రీవెన్స్ యంత్రాంగాలను ఏర్పరచకుండా దీన్ని అమలు చేయడమంటే మహిళలను మరింత ప్రమాదంలో పెట్టడమే. కార్మికుల నిరసనలు, పారిశ్రామికవేత్తలు అనుకూల ప్రచారాలు, అంతర్జాతీయ పెట్టుబడి దారులు ఈ చట్టాలను అత్యంత అనుకూల సంస్కరణలుగా ఆకాశానికెత్తుతున్నాయి ఈ దేశ సంపద సృష్టికర్తలైన కోట్లకొలది కార్మికులు, వారి ప్రతినిధి సంఘాలు ఈ చట్టాలను కార్మిక వ్యతిరేక చట్టాలుగా రద్దు చేయాలని విధిగా పోరాటాలు చేస్తున్నాయి. అంటే, ఇవి ఎవరి ప్రయోజనం కోసమో స్పష్టమవుతుంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్మికుల ఈజ్ ఆఫ్ లివింగ్‌ని బలిపెట్టడం ద్వారా ఈ పాలకులు సంపద సృష్టికర్తలైనా కోట్లాది మంది కార్మికుల వైపు కాకుండా పెట్టుబడిదారులవైపు ఒరిగిపోయారనేది స్పష్టం. 1920 నుండి దేశంలోని కార్మికులు ఐక్యంగా వారి హక్కుల కోసం పోరాటం చేసి అనేక విజయాలను సాధించారు. రైతు వ్యతిరేక నల్లచట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ నడివీధిలో నిలబడి చట్టాలను రద్దు చేయించారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో పోరాడితేనే కార్మికుల హక్కులు రక్షించబడతాయి.

# తొట్టతొలి భారతీయ వైద్యురాలు

ఆనందీబాయి గోపాల్‌రావ్ జోషి మొదటి భారతీయ మహిళా వైద్యులలో ఒకరు. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో మెడిసిన్ పట్టభద్రులు కావడంతో పాటు, స్నాతకోత్తర విద్య ( పోస్ట్ గ్రాడ్యుయేషన్) పూర్తి చేసిన భారతీయ సంతతికి చెందిన మొదటి మహిళ ఆమె. భారత దేశం నుండి అమెరికన్ గడ్డపై అడుగు పెట్టిన మొదటి మహిళ కూడా ఆమెనే అని భావిస్తారు. ఆనందీ గోపాల్ జోషి లేదా ఆనందీబాయి జోషి (మార్చి 31, 1865 – ఫిబ్రవరి 26, 1887) పూణే (మహారాష్ట్ర)లోని సనాతన సంపన్న బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. తల్లిదండ్రులు యమున అని పేరు పెట్టారు. 9 సంవత్సరాల వయసులో దాదాపు ఇరవై సంవత్సరాలు పెద్దయిన గోపాల్ రావు జోషిని వివాహం చేసుకున్నారు. వివాహం తరువాత, ఆమె భర్త ఆమెకు ఆనందీబాయి అని పేరు పెట్టారు. గోపాల్ రావు, కళ్యాణ్ లో తపాలా గుమాస్తాగా పనిచేసేవారు. తరువాత, ఆయన అలీభాగ్, చివరకు కలకత్తా బదిలీ అయ్యారు. విద్య పట్ల ఆనందీబాయికి ఉన్న ఆసక్తి గమనించి, సంస్కృతం కంటే ఆంగ్ల భాష నేర్చుకోవడం ముఖ్యమని భావించారు. ఆంగ్లం నేర్చు కోవడానికి సహాయం చేశారు. 14 సంవత్సరాల వయస్సులో, ఆనందీబాయి ఒక బాలుడికి జన్మనిచ్చింది. అవసరమైన వైద్య సంరక్షణ అందుబాటులో లేకపోవడంతో బాలుడు పది రోజుల్లో చనిపోయాడు. ఈ సంఘటన ఆనందీబాయి జీవితంలో ఒక మలుపును తీసుకొచ్చింది. ఆమె వైద్యురాలు కావడానికి ప్రేరణనిచ్చింది. గోపాల్ రావు సామాజిక భావాలు కలిగిన వ్యక్తి. విద్య నేర్చుకోవడానికి ఆ రోజుల్లో ఆనాటి బ్రహ్మణుల కుటుంబాలలో మహిళలకు పరిమితులు ఉండేవి. విదేశాలకు బ్రాహ్మణులు వెళ్లడం నిషేధమైన కాలమది. అయినా ఆమె భర్త తన భార్య వైద్య శాస్త్రాన్ని అభ్యసించడానికి ప్రోత్సహించాడు. ఆమెకు అమెరికాలో విశ్వ విద్యాలయం ప్రవేశం కొరకు ప్రయత్నాలు సాగించారు. 1880 లో, అయన రాయల్ విల్డర్ (ఒక ప్రసిద్ధ అమెరికన్ మిషనరీ) కు వ్రాసిన లేఖలో ఆనందీబాయికి యునైటెడ్ స్టేట్స్‌లో వైద్య అధ్యయనం చేయడానికి గల ఆసక్తిని పేర్కొంటూ, తన కోసం అమెరికాలో సరైన ఉద్యోగానికై అభ్యర్థించారు. ఇద్దరు ఆలుమగలు క్రైస్తవ మతం స్వీకరిస్తే సహాయం చేయగలనని విల్డర్ ప్రతిపాదించాడు. అయితే ఈ ప్రతిపాదన జోషి దంపతులకు ఆమోదయోగ్యం కాలేదు. అయితే విల్డర్ ఈ ఉత్తరప్రత్యుత్తరాలను తన సొంత పత్రికైన ప్రిన్స్టన్ మిషనరీ రివ్యూలో ప్రచురించాడు. రొస్సెల్, న్యూజెర్సీకి చెందిన థియోడెసియా కార్పెంటర్ అనే మహిళ తన దంత వైద్యుని కోసం ఎదురుచూస్తూ ఆయన కార్యాలయంలో యాధృచ్ఛికంగా సదరు పత్రికలో ఆనందీబాయి గురించి చదివింది. వైద్యవిద్య చదవాలన్న ఆనందీబాయి తపన, దాన్ని ప్రోత్సహిస్తున్న భర్త యొక్క వృత్తాంతం ఆమెను కదిలించింది. ఆనందీబాయికి ఉత్తరం వ్రాసి తాను ఆనందీబాయి అమెరికాలో ఉండటానికి వసతి సహాయం చేయగలనని ముందుకు వచ్చింది. కార్పెంటర్‌కు, ఆనందీబాయికి మధ్య అనేక విషయాలపై ఉత్తరప్రత్యుత్తరాలు నడిచాయి. వారు పరస్పరం సాగించిన ఉత్తర ప్రత్యుత్తరాలలో బాల్యవివాహం కారణంగా స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలు కూడా ఒకటి కావటం విశేషం. " సెరంపోర్ కాలేజ్" హాలులో ఆనందీబాయి ఉపన్యసించిన సమయంలో తాను వైద్యవిద్యను అభ్యసించడానికి అమెరికా ఎందుకు వెళ్ళాలను కుంటుందో వెల్లడించారు. అనందీబాయి, ఆమె భర్త అనుభవించిన ఇబ్బందుల గురించి తన ఉపన్యాసంలో వివరించారు. భారత దేశంలో హిందూ మహిళా వైద్యురాళ్ల అవసరం గురించి,



అలాగే ఆమె భారత దేశంలో మహిళా వైద్య కళాశాల ప్రారంభించడం తన లక్ష్యమని వివరించారు. అయితే తాను క్రైస్తవ మతాన్ని స్వీకరించనని మాత్రం నొక్కి వక్కాణించారు. ఆమె ఉపన్యాసం దేశవ్యాప్తంగా సంచలనం కలిగించింది. భారతదేశం నలుమూలల నుండి ఆర్థికసహాయం చేస్తామని సందేశాలు ఆమె అందుకున్నారు. ఆమె విద్యకు సహాయంగా అప్పటి భారత వైస్రాయి కూడా 200 రుపాయల ఆర్థికసాయం పంపారు. భర్తకు అమెరికాలో ఉద్యోగం లభించని కారణంగా అనందీబాయి మాత్రం ఒంటరిగా ఉన్నత విద్యాభ్యాసానికి అమెరికా వెళ్లారు. ఆనందీబాయి కలకత్తా నుండి న్యూయార్క్ వరకూ నౌకలో ప్రయాణం చేసారు. ఈ ప్రయాణంలో ఆమెకు తోడుగా ఇద్దరు ఆంగ్ల మహిళలు ఉన్నారు. విపరీతమైన వ్యతిరేకతల నడుమ ఆమె 1883 జూన్ మాసంలో వైద్య విద్యాభ్యాసానికి అమెరికాలో అడుగు పెట్టారు. 1883 జూన్ లో న్యూయార్క్‌లో ఈమెను స్వాగతించ డానికి కార్పెంటర్ వచ్చింది. అమెరికాలో మిసెస్ కార్పెంటర్ అతిథిగా ఆమె ఇంటికి చేరుకున్నారు. న్యూయార్క్ లో 1983లో థియోడిసియా కార్పెంటర్ ఆనందీబాయి బస, పోషణ బాధ్యత వహించింది. ఆనందీ, కార్పెంటర్ అత్యంత ఆత్మీయులుగా మారారు. కార్పెంటర్ ఆనందీబాయిని కుమార్తెగా భావించి అభిమానించింది. ఆనందిని చూసి కార్పెంటర్ విస్మయం చెందగా, అమెరికా వైవిధ్యం అనందినీని విస్మయ పరిచాయి. పెన్సిల్వేనియా మహిళా వైద్యకాలేజీలో వైద్యవిద్యకై ఆమె దరఖాస్తు చేసుకున్నారు. మొట్ట మొదటి మెడికల్ క్యాంప్ నిర్వహించిన పెంసెల్వేనియా మెడీకల్ కాలేజ్ వారికి ఆమె తనూ పాల్గొనేందుకై ఒక లేఖ వ్రాసారు. అదే ప్రపంచ మొట్టమొదటి మహిళా మెడికల్ క్యాంప్. (ఇది ప్రపంచంలోనే ఈ తరహా మొదటి కార్యక్రమం). రేచెల్ బాడ్లీ, కాలేజీ డీన్, ఆమెకు ఈ విద్యా కోర్సుకై అర్హతను ఇచ్చారు. ఫిలడెల్ఫియా విశ్వ విద్యాలయంలో ఆమెను వదిలిన సందర్భంలో కార్పెంటర్ పసిపిల్లలా విలపించడం వారి మధ్య అనుబంధాన్ని తెలియ జేస్తుంది. కాలేజీ సెక్రెటరీ, సూపరింటెండెంట్ సుదూరం నుండి విద్యాభ్యాసానికి వచ్చిన ఆనందీ గోపాలును చూసి ప్రభావితమై ఆమెకు అక్కడ ఉన్న 3 సంవత్సరాలు 600 అమెరికన్ డాలర్లను ఉపకార వేతనం ఏర్పాటు చేసింది. 19వ యేట ఆమె తన వైద్య విద్యను ప్రారంభించారు. అయితే ఆమె అమెరికాలో ఎదుర్కొన్న ప్రధాన సమస్య శీతోష్ణస్థితి. అయినా ఆమెకు కాలేజి వారు ఏర్పాటు చేసిన గదిలో సరైన " ఫైర్ ప్లేస్ " లేనందున ఫైర్ ప్లేస్ నుండి అత్యధికంగా పొగరావడం వలన ఆమెకు చలి కాని లేక పొగ కాని భరించ వలసిన పరిస్థితి ఎదురైంది. రెండు సంవత్సరాల అమెరికా వాసం తరువాత ఆమెకు అపస్మారకం, తీవ్రజ్వరం అధికమైంది. అప్పుడు మొదలైన దగ్గు ఆమెను చివరి వరకు వదిలి పెట్టలేదు.ఆమె తీవ్ర ఆరోగ్య సమస్యలతో మూడు సంవత్సరాల ఉన్నత విద్యాభ్యాసం పూర్తిచేసి ఫైనల్ పరీక్షలు రాశారు. 1886 మార్చి 11 న ఆమె వైద్య విద్యలో డాక్టరేట్ సాధించింది. ఆమె పరిశోధనాంశం "ఆర్య హిందువులలో స్త్రీ జననాంగ – శిశు సంబంధిత వైద్యం". స్నాతకురాలయిన సందర్భంలో విక్టోరియా మహారాణి ఆమెకు శుభాకాంక్షలతో ఒక సందేశాన్ని పంపారు. ఆమె పట్టభద్రోత్సవంలో ఆమె భర్త కూడా పాల్గొన్నాడు. ఆ ఉత్సవంలో ఆమెను మొట్టమొదటి భారతీయ వైద్యురాలుగా పేర్కొనడం ఆమెకు మరపురాని అనుభూతిని కలుగజేదిందని ఆమె తన కథనాలలో పేర్కొన్నారు. ఆమె ఆరోగ్యం రోజుకు రోజుకు దిగ జారడంతో ఆమె భర్త ఆమెను ఫిలడెల్ఫియా స్త్రీల ఆసుపత్రిలో చేర్చారు. ఆమెకు క్షయ వ్యాధిగా నిర్ధారించ బడింది. అయినా వ్యాధి ఇంకా ఊపిరి తిత్తులను చేరలేదు. వైద్యులు ఆమెను భారత దేశానికి తిరిగి వెళ్ళమని సలహా ఇచ్చారు. అందుకు ఆమె అంగీకరించింది. కొల్హాపూరు సంస్థానంలో వైద్యురాలిగా పని చేయడానికి వచ్చిన అవకాశాన్ని స్వీకరించింది.భారత దేశానికి తిరుగు ప్రయాణం చేసే సమయంలో ఆనందీభాయి ఆరోగ్యం మరింత దిగజారింది. నౌకా ప్రయాణం చేసే సమయంలో ఆమెకు చికిత్స చేయడానికి వైద్యులు నిరాకరించారు. వైద్యులు చికిత్స చేయడానికి నిరాకరించడానికి కారణం ఆమె భారతీయురాలు కావడమే. 1886 చివరి భాగంలో, ఆనంది బాయి భారత దేశానికి తిరిగి వచ్చారు. దేశం ఆమెకు ఘనంగా స్వాగతం పలికింది. ఆమె కొల్హాపూర్ సంస్థానానికి వైద్యురాలిగా నియమించ బడింది. అల్బర్ట్ ఎడ్వర్డ్ వైద్య శాలలోని మహిళా వార్డుకు అధికారిణిగా బాధ్యతలను అప్పగించబడ్డాయి. కలకత్తా చేరిన తరువాత ఆనందీభాయి బలహీనత, నిరంతర తలనొప్పి, తరచూ జ్వరం, ఆయాసాలతో బాధ పడ్డారు. థియోడిసియా ఆమెకు అమెరికా నుండి ఔషధాలను పంపింది. తరువాత ఆమె ఆయుర్వేద చికిత్స కొరకు కజిన్ ఇంట్లో బసచేసింది. ఆయుర్వేద వైద్య నిపుణుడు ఆమె నౌకాయానం చేసి విదేశాలకు వెళ్ళి సంప్రదాయ సరిహద్దులు దాటినందుకు ఆమెకు చికిత్స చేయడానికి నిరాకరించాడు. భారత దేశానికి తిరిగి వచ్చిన ఒక్క సంవత్సరం లోపుగానే ఫిబ్రవరి 26, 1887 తేదీన 22 సంవత్సరాల చిరుత ప్రాయంలో ఆనందీభాయి వ్యాధి బాధతో తుదిశ్వాస విడిచారు. ఆనందీబాయి మరణానికి దేశం అంతటా విషాదం ఆవరించింది. సాంప్రదాయ హిందూ అంత్యక్రియల కర్మల ప్రకారం దహన సంస్కారాలు జరిగాయి. ఆనందీబాయి చితాభస్మం థియోడిసియా కార్పెంటర్ కు పంప బడింది. కార్పెంటర్ వాటిని పూకిప్సీ, న్యూయార్క్ లోని తమ కుటుంబ శ్మశాన వాటికలో భద్ర పరిచారు. ఆమె సమాధి శిలా ఫలకాన్ని ఈ శ్మశాన వాటికలో ఇప్పటికీ చూడవచ్చు. అమెరికాలో ప్రసిద్ధ స్త్రీవాద రచయిత, సంస్కరణకర్త అయిన కారోలైన్ వెల్స్ హీలీ డాల్ 1888లోనే ఆనందీబాయి ఆత్మ కథను వ్రాసింది. దూరదర్శన్ ఆనందీబాయి జీవితమును ఆధారముగా చేసుకొని తీసిన ధారావాహిక "ఆనందీ గోపాల్"ను ప్రసారం చేసింది. ఈ ధారా వాహికకు కమలాకర్ సారంగ్ దర్శకత్వం వహించారు. శ్రీకృష్ణ జనార్ధన జోషి తన మరాఠీ నవల "ఆనందీ గోపాల్"లో ఆనందీబాయి జీవితం లోని కొన్ని ఘటనలను పొందు పరిచారు. ఈ నవల ఆషా దామ్లే ద్వారా ఆంగ్లంలోకి సంక్షిప్త రూపంలో అనువాదం చేయ బడింది. అదే పేరుతో రాంజీ జోగ్లేకర్ ఒక నాటకాన్ని కూడా రూపొందించారు. బహుళ మీడియా సంస్థలు ఆమె జీవిత కథను సినిమాలు మరియు సీరియల్స్ లోకి స్వీకరించాయి. ఆనందీ గోపాల్ అనే మరాఠీ బయోపిక్ కూడా విడుదలైంది.

# మానవతావాది హేమలతా లవణం

జోగినీ దురాచార నిర్మూలన, నేరస్థుల సంస్కరణల కోసం అవిరళ కృషి జరిపిన మహిళా సంఘ సంస్కర్త, ప్రముఖ రచయిత్రి డాక్టర్ హేమలతా లవణం.స్వాతంత్ర్యానంతర భారత దేశంలో సంఘ సంస్కరణ ఉద్యమానికి అవిరళకృషి చేసిన ప్రముఖ సామాజిక సేవకురాలు. సంఘం విస్మృతులైన దళితులను, గిరిజనులను సంస్కరణోద్యమ అజెండాలో చేర్చి సమకాలీన భారత చరిత్రలో ఒక ప్రధాన మైలురాయిగా మిగిలారు. సుప్రసిద్ధ కవి గుఱ్ఱం జాషువా కుమార్తెగా, సంఘసేవకుడు గోపరాజు రామచంద్రరావు (గోరా) కోడలిగా, లవణానికి జీవన సహచరిగా, అన్నింటినీ మించి సాంఘిక సంస్కర్తగా చిరపరిచితులు ఆమె.ఆస్తికురాలిగా జీవితం ప్రారంభించి, వాస్తవికత, సంఘదృష్టి, వ్యక్తిత్వాన్ని పెంపొందించుకున్న ఆమె నాస్తికురాలిగా మారారు. ప్రశ్నించే చైతన్యం, పరీక్షించే మనస్తత్వం, సమాజంలో అణగారిన ప్రజల అభ్యున్నతికి పాటుపడాలన్న తపన, దారిద్ర్యాన్ని, అసమానతలను తొలగించి తోటి మానవులకు తోడ్పడాలన్న ఆలోచన ఆమెను క్రొత్తపుంతలు తొక్కడానికి పురికొల్పాయి. తనలో నిహితమైన శక్తి సామర్థ్యాలను, సంఘ సంస్కరణాభిలాషను, సమాజ కళ్యాణ కార్యక్రమాలను పెంపొందించేందుకు ఆమె ముందడుగు వేశారు. స్టువర్టుపురం దొంగతనాలు వృత్తిగా జీవించిన కుటుంబాలను మంచి మార్గంలో పెట్టిన మనత హేమలతదే.హేమలతా లవణం (ఫిబ్రవరి 26, 1932 –మార్చి 20, 2008) గుంటూరు జిల్లా వినుకొండలో జాషువా మరియమ్మలకు 1932 సంవత్సరం ఫిబ్రవరి 26 న ఆఖరి సంతానంగా జన్మించారు. ఆమె ప్రాథమిక, మాధ్యమిక విద్య గుంటూరులో సాగింది. మద్రాసు క్వీన్స్ కళాశాలలో బి.ఏ బంగారు పతక గ్రహీత. నాస్తికత్వం, ప్రజాస్వామ్య విలువలు, గాంధేయ వాదం తదితర విలువలకు కట్టుబడిన గోరా కుమారుడు లవణంతో ఆమె వివాహం జరిగింది. వర్ణభేదాలను అతిక్రమించి జరిగిన ఆమె వివాహం అప్పట్లో సంచలనం కలిగించింది. వినోబా భావే భూదాన యాత్రలో ఆయనతో పాటు చంబల్ లోయలో పర్యటించి బందిపోటు దొంగల్లో మానసిక పరివర్తన తెచ్చేందుకు కృషిచే?శారు. 1961లో వాసవ్య విద్యాలయాన్ని స్థాపించి సమత, మమతల కోసం పాటు పడ్డారు. శ్రీకాకుళం, కృష్ణా జిల్లాల్లో ఆర్థిక సమతా మండలి అని సేవా సంస్థను స్థాపించి వెనుక బడిన వారిలో, నిమ్న కులాల్లో చైతన్యం కోసం పలు కార్యక్రమాలు చేపట్టారు. 1981లో కావలిలో 'నవవికాస్' అనే సంస్థను స్థాపించి దాని ద్వారా అణగారిన వర్గాలను ఆదుకొన్నారు. జోగినులను, వారి పిల్లలను ఆదుకోవడానికి 'సంస్కార్' చెల్లి నిలయం అనే సంస్థలు ఏర్పరచారు. అంధ విశ్వాసాలు 'బాణామతి' మహిళల జీవితాలను ధ్వంసం చేస్తోన్న వైనాన్ని గుర్తించి వాటిని ఆరోగ్య సమస్యగా గుర్తింప చేయడానికి కృషి చేశారు. రెండు వేలకు పైగా జోగినులను సంస్కరించడమే కాక ప్రభుత్వం చేత వారికి పొలాలు ఇప్పించి, జోగినులకు వివాహాలు జరిపించారు. సంస్కార్ సంస్థను స్థాపించి, నిజామాబాదు జిల్లాలో జోగినీ వ్యవస్థ నిర్మూలణకు ఆమె చేసిన కృషి ఫలితంగా "ఎన్టీ రామారావు ప్రభుత్వం జోగినీ వ్యవస్థ నిర్మూలణ చట్టాన్ని" తెచ్చింది. వర్ణాంతర, మతాంతర వివాహాలను ప్రోత్సహించారు. బాలికల కోసం నిజామాబాద్ జిల్లా, గాంధారి గ్రామంలో ప్రత్యేక పాఠశాల నిర్మించారు. చైల్డ్ ఎట్ రిస్క్ (సి.ఎ.ఆర్) పేరుతో దొంగలు, తాగు బోతులు, వ్యభిచార వృత్తిలో కూరుకు పోయిన వారి పిల్లల కోసం సంస్కరణ కేంద్రం స్థాపించారు."గోరా కోడలు కావడం తన జీవితంలో జరిగిన గొప్ప విషయం" అనేవారు హేమలత. అప్పటి వరకు ఇంటి బాధ్యతలు చదువుకి మాత్రమే పరిమితమైన ఆమె బయటి ప్రపంచాన్ని చూసింది లవణంతో కలిసి చేసిన యాత్రల్లోనే. అయితే, అతి తక్కువ కాలంలోనే సంఘసేవికగా మారి పోగలగడం వెనుక ఆమెలో ఉన్న దయా గుణం, స్పందించే హృదయం కారణాలు అంటారు. జాషువా కావ్యాలు అందరికీ అందుబాటులో ఉండాలన్న దృఢసంకల్పంతో వాటన్నిటినీ ముద్రించారు. స్వయంగా పలు ప్రక్రియల్లో రచనలు చేశారు. అహింసా మూర్తులు – అమర గాథలు, నేరస్థుల సంస్కరణం, జీవన ప్రభాతం, జాషువా కలం చెప్పిన కథ, మా నాన్నగారు, జీవన సాగరం, అనుభవ తరంగాలు, నేరస్తుల సంస్కరణ, తాయెత్తు – గమ్మత్తు, మృత్యోర్మా అమృతంగమయ వంటి పలు రచనలు చేసిన ఆమె 'జీవన ప్రభాతం' నవలకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పురస్కారం పొందారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఆత్మగౌరవ పురస్కారం, కర్ణాటక ప్రభుత్వం నుంచి దేశస్నేహి పురస్కారం, అమెరికా నుంచి ఎథీయిస్ట్ ఎచీవ్‌మెంట్ అవార్డు, 2003 సంవత్సరానికి రెడ్ అండ్ వైట్ బ్రేవరి అవార్డు, సావిత్రి పూలే అవార్డు వంటివి ఎన్నో పొందారు. ఆంధ్ర, నాగార్జున విశ్వ విద్యాలయాల సిండికేట్ మెంబరుగా పనిచేశారు. స్టూవర్టుపురం దొంగల పునరావాసం – సంస్కరణ దురాచారంపై హేమలతా లవణం విశేషంగా కృషి చేశారు. 1977 దివిసీమ ఉప్పెనలో బాధితులకు పునరావాస సేవలందించారు. 1979లో ప్రకాశం, నెల్లూరు, 1996 తూర్పుగోదావరి జిల్లా తుపాను విపత్తు సమయంలో సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆమె సంఘ సేవికగా చేసిన కృషికి, రచనలకు తెలుగు విశ్వ విద్యాలయం గౌరవ డాక్టరేట్, తానా ఎచ్చీవ్‌మెంట్, వరల్డ్ ఎచ్చీవ్‌మెంట్ అవార్డులు అందుకున్నారు. మాజీ ముఖ్య మంత్రులు ఎన్టీఆర్, చంద్రబాబు నుంచి తెలుగు ఆత్మగౌరవ అవార్డులు తీసుకున్నారు. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి నుంచి ఉగాది పురస్కారాన్ని, అంబేద్కర్ శతజయంతి సందర్భంగా భీమరత్న అవార్డును పొందిన ఏకైక మహిళ హేమలత. గుఱ్ఱం జాషువా ఫౌండేషన్ స్థాపించి దేశంలో తొమ్మిది మంది కవులకు పురస్కారాలు అంద చేశారు.

## నేడు కేటీఆర్ రాక..

# ప్రస్తుత పరిస్థితుల్లో ప్రాధాన్యం సంతరించుకున్న కేటీఆర్ పర్యటన

ఆదిలాబాద్ జైలులో బాల్క సుమన్‌కు పరామర్శ

**మంచిర్యాల :** ఆదిలాబాద్ జైలులో ఉన్న బాల్క సుమన్‌ను పరామర్శించేందుకు మంగళవారం కేటీఆర్ రానున్నారు. బాల్కసుమన్‌ను లక్ష్యంగా చేసుకొని ఇబ్బందులకు గురిచేస్తున్నారన్న వార్తల నేపథ్యంలో కేటీఆర్ పర్యటన ప్రాధాన్యత సంతరించుకున్నది. క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో సంఖ్యాబలం లేకున్నా పీఠం దక్కించుకునేందుకు కాంగ్రెస్ చేయని దౌర్జన్యాలు లేవు. పోలీసులు, అధికారుల అండదండలతో ఈ నెల 16వ తేదీ, 17వ తేదీల్లో క్యాతన్‌పల్లి మున్సిపల్ ఎన్నిక జరుగకుండా వాయిదా వేయించిన విషయం విదితమే. పక్కా పథకం ప్రకారం తొలిరోజు వాయిదా వేయించడం, రెండో రోజు బీఆర్ఎస్ నాయకులను అనుమతించకుండా, కాంగ్రెస్ నాయకులను అనుమతించడంపై ఆగ్రహించిన బీఆర్ఎస్ శ్రేణులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అక్కడే ఉన్న కాంగ్రెస్ లీడర్లు రాళ్ల దాడి చేయడంతో బీఆర్ఎస్ నాయకులు ప్రతిఘటించారు. ఈ క్రమంలో కేవలం బీఆర్ఎస్ నాయకులపై పోలీసులు లాఠీచార్జి చేశారు. పైగా బాల్కసుమన్ సహా నాయకులు మూల రాజిరెడ్డి, అనిల్, రవికాంత్, తదితరులపై కేసు నమోదు చేసి, అరెస్టు చేసి జైలుకు పంపారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఘటన సంచలనం సృష్టించిన నేపథ్యంలో కాంగ్రెస్ సర్కార్ తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయినా సర్కార్ వెనక్కి తగ్గడం లేదు. జైలులోనూ బాల్కసుమన్‌పై కక్షసాధింపు చర్యలకు దిగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేటీఆర్‌తో పాటు పలువురు మాజీ మంత్రులు బాల్కసుమన్‌ను పరామర్శించనున్నారు. అనంతరం స్థానికంగా నిర్వహించే విలేకరుల సమావేశంలో కేటీఆర్ మాట్లాడనున్నారు.



**కస్టడీ, బెయిల్ ఫిటిషన్‌పై విచారణ వాయిదా..**

బాల్కసుమన్‌ను విచారించేందుకు నాలుగు రోజులు పోలీస్ కస్టడీకి ఇవ్వాలంటూ మంచిర్యాల జిల్లా కోర్టులో ఫిటిషన్ వేసిన విషయం విదితమే. కాగా, సోమవారం విచారణకు వచ్చిన ఈ ఫిటిషన్‌లో అసలు పోలీసులు పెట్టిన కేసుకు, కస్టడీకి ఇవ్వాలంటూ కోరిన అంశాలకు పొంతనే లేదంటూ బాల్కసుమన్ న్యాయవాదులు వాదనలు వినిపించారు. దీంతో కస్టడీ ఫిటిషన్‌పై విచారణ మంగళవారానికి వాయిదా పడింది. కస్టడీ ఫిటిషన్‌కు ముందు బాల్కసుమన్ బెయిల్ పిటిషన్ విచారణకు రాగా, కౌంటర్ ఫిటిషన్ వేసేందుకు పోలీసులు సమయం కోరడంతో బెయిల్ ఫిటిషన్ సైతం నేటికి వాయిదా పడిందని న్యాయవాదులు తెలిపారు.

ఈ సందర్భంగా బాల్కసుమన్ న్యాయవాధులు మీడియాతో మాట్లాడారు. 'పోలీసులు ఫర్థర్ ఇన్వెస్టిగేషన్ కోసం కోరుతున్న అంశాలేవీ కేసు పెట్టినప్పుడు లేవు. వీరిదగ్గర ఏమైనా మారణాయుధాలు ఉన్నాయా... వీరి వెంట సమాజ వ్యతిరేక శక్తులు ఉన్నాయా.. ఇతర ప్రాంతాలు(హైదరాబాద్, వరంగల్) వారు ఉన్నారా.. వీళ్లను మానిటర్ చేసింది, వనరులు సమకూరుస్తున్నది ఎవరన్నది తెలుసుకోడానికి నాలుగు రోజులు పోలీస్ కస్టడీ కోరారు. పెట్టిన కేసుకు.. వేసిన కస్టడీ పిటిషన్‌కు సంబంధం లేదని బలమైన వాదనలు వినిపించాం. వందల సీసీ కెమెరాలు, వందల మీడియా కెమెరాలు ఉన్నాయి. మరణాయుధాలు ఎక్కడా కనిపించలేదు. బీఆర్ఎస్–కాంగ్రెస్ ఇరు వర్గాల మధ్య జరిగితే.. కేవలం ఒక పక్షం మీదే కేసు పెట్టడంపై సందేహాలు వ్యక్తం చేశాం. ప్రజాస్వామ్యంగా ఎన్ని

# కన్నీటి కష్టాలు తప్పవా?

**కరీంనగర్ కార్పొరేషన్:** వేసవి ప్రారంభంలోనే నగరంలో తాగునీటికి తిప్పలు మొదలయ్యాయి. సిటీలో ప్రతి రోజు తాగునీటి సరఫరా జరగాల్సి ఉండగా, ఇప్పటికే చాలా ప్రాంతాల్లో రోజు విడిచి రోజు సరఫరా జరుగుతోంది. తాగునీటి సరఫరాకు ఏకై క వనరైన ఎల్ఎండీలో క్రమేపీ నీటిమట్టం తగ్గుతుండడంతో, బుధవారం నుంచి నగరమంతా రోజు విడిచి రోజుకు నీటి సరఫరా మారనుంది. తాగునీటి ముప్పు ముంచుకువస్తుండడంతో, ఈ వేసవి గట్టెక్కడంపై బల్దియా అధికారులు కుస్తీపడుతున్నారు.

మిడ్‌మానేరు నుంచి 13 టీఎంసీలు వస్తేనే

తగ్గుతున్న ఎల్ఎండీ నీటిమట్టం నగరంలో తాగునీటి సరఫరాకు ప్రమాదఘంటికలను మోగిస్తోంది. ఫిబ్రవరిలోనే ఏడు టీఎంసీలకు పడిపోతే, మార్చి, ఏప్రిల్, మే నెలల్లో పరిస్థితి మరింత అధ్వానంగా మారే అవకాశముంది. మిడ్‌మానేరులో సరిపడా నీటి లభ్యత ఉన్నందున, ఎల్ఎండీకి ఇన్‌ఫ్లోను పెంచాల్సి ఉంది. మిడ్‌మానేరు నుంచి 13 టీఎంసీల నీళ్లు ఎల్ఎండీకి విడుదల చేసేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఔట్‌ఫ్లోకు, ఇన్‌ఫ్లోకు 2500 క్యూసెక్కుల తేడా ఉండడంతో, ఈ తేడాను పూడ్చేందుకు అదనంగా 2,500 క్యూసెక్కులు మిడ్‌మానేరు నుంచి ఎల్ఎండీకి విడుదల చేయాల్సి ఉంది. అప్పుడు ఇన్‌ఫ్లో,



ఔట్‌ఫ్లో 4,500 క్యూసెక్కులుగా ఉండడంతో, ఇప్పుడున్న ప్రకారం 7 టీఎంసీల నీటి నిలువ తగ్గకుండా ఉంటుంది.

ముందస్తు ప్రణాళిక సిద్ధం

వేసవిలో తాగునీటి సమస్యను ఎదుర్కొనేందుకు రూ.49 లక్షలతో నగరపాలకసంస్థ ముందస్తు ప్రణాళికను సిద్ధం చేసింది. వీటితో అవసరమైన చోట మరమ్మతులు చేయడం, విలీన ప్రాంతాల్లో బావులను అద్దెకు తీసుకొని,పైప్‌లైన్‌ల ద్వారా నీటిని సరఫరా చేయనున్నారు.

7 టీఎంసీలకు నీటిమట్టం

నగరంలో తాగునీటి సరఫరాకు ఏకై న వనరైన ఎల్ఎండీ నీటిమట్టం క్రమేపీ తగ్గుతుండడం ఆందోళనకరంగా మారింది. సాధారణంగా ఎల్ఎండీలో 10 టీఎంసీల నీళ్లు నిలువ ఉంటే, నగరవ్యాప్తంగా ఆటంకం లేకుండా తాగునీటి సరఫరా జరుగుతుంది. వేసవి మొదట్లో అంటే ఫిబ్రవరి నెలలోనే నీటి మట్టం 7.7 టీఎంసీలకు పడిపోయింది. పైగా ఎల్ఎండీ ఔట్‌ఫ్లో 4,500 క్యూసెక్కులు ఉండగా, ఇన్‌ఫ్లో కేవలం 2,000 క్యూసెక్కులు ఉంది. దీంతో నీటిమట్టం వేగంగా తగ్గుతోంది. ఎల్ఎండీ నీటిమట్టం 5 టీఎంసీలకు తగ్గితే, బూస్టర్‌లతో కూడా నీటిసరఫరాకు ఇబ్బంది ఏర్పడుతుంది. అప్పుడు అసాధారణంగా డ్యాం లోపలి నుంచి లిఫ్ట్ చేయాల్సి ఉంటుంది.

నగరంలో తాగునీటి సరఫరా వివరాలు

వాటర్ ట్యాంక్‌లు 17(1000కేఎల్)

నిర్మాణంలో ఉన్న ట్యాంకులు: 07 (అమృత్ పథకంలో భాగంగా)

13 విలీన గ్రామాల్లో ట్యాంక్‌లు: 63 (1000 కేఎల్ సామర్థ్యం లోపు)

# మొబైల్ ఫోన్ల రికవరిలో అద్భుత ఫలితాలు సాధిస్తున్న సిరిసిల్ల జిల్లా పోలీస్ యంత్రాంగం





**6 లక్షల విలువ గల 63 మొబైల్ ఫోన్లు రికవరీ...**

**మొబైల్ యజమానులకు అందజేత**

**జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**

**రాజన్న సిరిసిల్ల :** జిల్లా పోలీస్ కార్యాలయంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేసి జిల్లాలో గత కొన్ని రోజుల నుండి పోయిన , చోరీకి గురైన సుమారు 6లక్షల రూ.విలువ గల 63 ఫోన్ల ఆచూకీ మన రాష్ట్రంలోనే కాకుండా పొరుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుండి రికవరీ చేసి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా బుధవారం రోజు సంబంధిత మొబైల్ ఫోన్ల యజమానులకు అందజేయడం జరిగింది.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....ప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్ లేనిదే ఒక చిన్న లావాదేవీ కూడా చేయలేని, మన యొక్క విలువైన సమాచారం బ్యాంక్ అకౌంట్స్, పాస్ వర్డ్స్ వంటివి మొబైల్లో సేవ్ చేసి పెట్టుకుంటారని తెలిసిన నేరగాళ్లు మొబైల్ దొంగిలించి,వీక్ పాస్ వర్డ్స్ లను బ్రేక్ చేసి ఫోన్ పే,గూగుల్ పే తదితర మద్యమాల ద్వారా డబ్బులు కాజేస్తున్నారన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతుందన్నారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే అఇఎఖీ పోర్టల్ ( ష్ట్రబిబిజూబ://లిలిలి.ఇవతితీ.ఐనీల.తిని ) నందు బ్లాక్ చేసి, సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లను కొనుగోలు చేసినట్లైతే అట్టి షాప్ యజమాని నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.సెల్ ఫోన్ దొంగలు దొంగిలించిన ఫోన్ లను మొబైల్ షాప్ లలో అమ్ముతున్నారని, తక్కువ ధరకు వస్తుందని దొంగిలించబడిన ఫోన్ అని తెలియక కొనుగోలు చేసి అమాయక ప్రజలు మోసాలకు గురి అవుతున్నారని అన్నారు. ఎవరైన దొంగిలించబడిన ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసినట్లైతే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.× సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా జిల్లాలో పోయిన మొబైల్ ఫోన్స్ రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో కృషి చేస్తున్న ఐ.టి కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్ ,కానిస్టేబుల్ రాజాతిరుమలేష్ లను జిల్లా ఎస్పీ అభినందించారుపోయిన మొబైల్ ఫోను మళ్లీ దొరకదనుకున్న మొబైల్ ఫోన్ జిల్లా పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి ఫోన్ రికవరీ చేసి అందించినందుకు సంబంధిత బాధితులు జిల్లా ఎస్పీ కి, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐటి కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్, ఆర్.ఐ యాదగిరి, కానిస్టేబుల్ రాజాతిరుమలేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## కుమ్మెర బాధితులకు సంఘీభావంగా దీక్షలో కూర్చున్న కేటీఆర్

**మహబూబ్‌నగర్ :** నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో జరిగిన దాడిలో మరణించిన రెండు నెలల పసిపాప కుటుంబాన్ని పరామర్శించేందుకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లాలో పర్యటించారు.మల్లన్న జాతరలో కాంగ్రెస్ నాయకులు కుల వివక్ష చూపుతూ చాకలి చంద్రకళ కుటుంబంపై అమానుషంగా దాడికి దిగడంతో ,రెండు నెలల పాప తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందింది.ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. బాధితులకు న్యాయం చేయాల్సిన పోలీసులే దాడికి గురైన బాధిత కుటుంబంపైనే కేసు నమోదు చేయడంతో వారంతా భయపడి గ్రామం వదిలి నాగర్‌కర్నూల్‌లో తలదాచుకుంటున్నారు. ఈ ఘటనలో బాధితులకు న్యాయం జరగకపోగా వేధింపులు ఎక్కువయ్యాయి.కాంగ్రెస్ గూండాల దాడిలో గాయపడి పసిపాపను కోల్పోయిన కుటుంబాన్ని పరామర్శించి వారికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు ఉమ్మడి జిల్లాకు చెందిన మాజీ మంత్రులు ,శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు మర్రి జనార్ధన్ రెడ్డి, అలా వెంకటేశ్వర్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కుమ్మెర బాధితులకు సంఘీభావంగా దీక్షలో కూర్చుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవు వేసి నివాళి అర్పించారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ :** ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల రక్షణ లో భాగంగా సెక్షన్ 163 ఃఔూ (144 సెక్షన్) అమలు చేయనున్నట్లు తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మొత్తం 94 పరీక్ష కేంద్రాల్లో (హన్మకొండ 52, వరంగల్ 24, జనగామ 16) తేది 25-02-2026 నుండి 18-03-2026 వరకు ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని సీపీ తెలిపారు.

1. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు.
2. సభలు, సమావేశాలు, ర్యాలీ లు, ధర్నాలు నిషేధం.
3. పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు తేది 25-02-2026 నుండి 18-03-2026 వరకు ప్రతిరోజూ ఉదయం 06:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు మూసివేయాలని సీపీ ఆదేశించారు.

ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని సీపీ హెచ్చరించారు.

## ఏళ్ల నిరీక్షణకు తెర

**కరీంనగర్ :** సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురునిచ్చింది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో గృహలక్ష్మి పథకంలో నిర్మాణాలు ప్రా రంభించి నిలిచిపోయిన పనులకు ఇందిరమ్మ పథకాన్ని వర్తింపజేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గడిచిన కొన్నేళ్లుగా మొండిగోడలు, పిల్లర్లతో దర్శనమి స్తున్న నిర్మాణాలు ఇక ఊపందుకోనున్నాయి. సొంత స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం రూ.3లక్షల ఆర్థిక సాయం అందించేలా 2023లో అప్పటి ప్రభుత్వం గృహలక్ష్మి పథకానికి శ్రీకారం చుట్టింది. కానీ నిధుల విడుదలలో జాప్యం గుదిబండగా మారింది. అంతలోనే ప్రభుత్వం మారడంతో ఇక తమ పరిస్థితి ఏంటని లబ్ధిదారులు ఆందో ళన చెందారు. తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో లబ్ధిదారుల్లో హర్షాతిరేకం వ్యక్తమవుతోంది. జిల్లాలో సదరు సమయంలో గృహలక్ష్మి పథకానికి 58వేలకు పైగా దరఖాస్తులొచ్చాయి. కరీంనగర్, హుజూరాబాద్ రెవెన్యూ డివిజన్ల పరిధిలో భారీగా అర్జీలు రాగా ఆన్‌లైన్ చేశారు. గత ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలకు ముందు నియోజకవర్గానికి 3వేల ఇళ్లను కేటాయించింది. అధికారులు క్షేత్రస్థాయిలో విచారించి సుమారు 45వేలకు పైగా మందిని ప్రాథమికంగా అర్హులని తేల్చారు. కొందరు లబ్ధిదారులకు అప్పటి మంత్రులు, ఎమ్మెల్యే మంజూరు పత్రాలు సైతం అందించారు. జిల్లాల్లో మూడు వేలకు పైగా అర్హులు ఇంటి నిర్మాణాలను ప్రారంభించుకున్నారు. అనంతరం ఎన్నికల కోడ్ రావడం, ప్రభుత్వం మారటం, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ మేరకు ఇందిరమ్మ ఇళ్లకు పథకానికి శ్రీకారం చుట్టడంతో గృహలక్ష్మి లబ్ధిదారుల పరిస్థితి దయనీయంగా తయారైంది. ఉన్న ఇల్లు తొలగించుకుని, ఇందిరమ్మ పథకంలో లబ్ధి పొందక నానా ఇబ్బంది పడ్డారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ తాజా నిర్ణయంతో భరోసా దక్కనుంది. గృహలక్ష్మి పథకంలో నిర్మాణం నిలిచిన లబ్ధిదారుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను ఎంపిక చేయనున్నారు.

## యూట్యూబర్ కోమలి సూసైడ్

**హైదరాబాద్ :** విశాఖపట్నానికి చెందిన యూట్యూబర్ కోమలి (21) హైదరాబాద్‌లో ఆత్మహత్యకు పాల్పడింది. చదువు నిమిత్తం హైదరాబాద్ చేరుకున్న ఆమె, చిత్రపురి కాలనీలో నివాసం ఉంటోంది. తన అభిరుచి మేరకు యూట్యూబ్ వీడియోలు చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. అయితే, తమ ప్రాంతానికే చెందిన అఖిల్ రెడ్డి అనే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌తో ఆమె కొంతకాలంగా ప్రేమలో ఉన్నట్లు తెలుస్తోంది. అతను కూడా యూట్యూబ్ వీడియోలు చేస్తుంటాడు. వీరిద్దరి మధ్య ప్రేమ విఫలం కావడంతో తీవ్ర మనస్తాపానికి గురైన కోమలి, తన గదిలో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడింది.తన కుమార్తె మరణానికి అఖిల్ రెడ్డి కారణమని, అతను ప్రేమ పేరుతో మోసం చేయడం వల్లే కోమలి ఆత్మహత్య చేసుకుందని ఆమె తల్లి మంగళవారం నాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. వర్ధమాన యూట్యూబర్‌గావిశాఖకు చెందిన యూట్యూబర్ కోమలి సూసైడ్, లవర్‌తో బ్రేకప్ కారణమా!తరుణంలో కోమలి చనిపోవడంతో తీవ్ర విషాదం నెలకొంది. తమకు న్యాయం చేయాలని ఆమె తల్లి కోరుతున్నారు.

**విశాఖలో అనుమానంతో భార్యను హత్య చేసిన భర్త..**

విశాఖపట్నం ఆరిలోవ బాలాజీ నగర్ పరిధిలో అనుమానం ఓ ప్రాణాన్ని బలితీసుకుంది. తన భార్య ప్రవర్తనపై కొంతకాలంగా అనుమానం పెంచుకున్న బురదపాటి దేముడు (42), మంగళవారం ఉదయం తన భార్య దుర్గ (33)ను చున్నీతో గొంతు నులిమి హత్య చేశాడు. భార్యాభర్తలు ఇద్దరూ నగరంలోని లైఫ్ స్టైల్ షోరూమ్‌లో ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. మంగళవారం ఉదయం వీరిద్దరి మధ్య మరోసారి జరిగిన గొడవ తీవ్రరూపం దాల్చడంతో, ఆవేశంలో దేముడు తన భార్య దుర్గను హత్య చేశాడు. తమ కుమార్తె నుంచి ఎలాంటి ఫోన్, మెస్సేజ్ రాకపోవడంతో అనుమానం వచ్చిన తండ్రి నర్సింహులు, ఇంటికి వెళ్లి తలుపులు పగులగొట్టి చూడగా దుర్గ చనిపోయి కనిపించింది. సమాచారం అందుకున్న ఆరిలోవ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించగా, నిందితుడు ఇంట్లోనే దాక్కుని దొరికిపోయాడు. పోలీసుల కళ్లు గప్పి తప్పించుకునేందుకు ముందు ఇంట్లోని ఫ్రిడ్జ్ వెనుక దాక్కున్నాడు. అయితే ఇంటి బయట బైక్ ఉండటంతో అనుమానం వచ్చి పోలీసులు గాలించగా నిందితుడు దేముడు దొరికిపోయాడు.

## బాసర ట్రిపుల్ ఐటీలో మరో విషాదం

**అదిలాబాద్ :** నిత్యం వివాదాలకు కేంద్రంగా నిలిచే నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్ ఐటీలో మరో విషాదం చోటుచేసుకుంది. ఇంజినీరింగ్ రెండో సంవత్సరం చదువుతున్న ఆర్. వసంత అనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. గర్ల్స్ హాస్టల్‌లో విద్యార్థిని వసంత బలవన్మరణానికి పాల్పడినట్టు అధికారులు తెలిపారు. మృతురాలు వసంత స్వస్థలం వనపర్తి జిల్లాగా గుర్తించారు.ఈ ఘటన గురించి తెలుసుకున్న ట్రిపుల్ ఐటీ సిబ్బంది వనపర్తిలోని విద్యార్థిని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనంతరం మృతదేహాన్ని బైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు. వసంత ఆత్మహత్యకు కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. ఆమె వ్యక్తిగత కారణాలతో ఈ తీవ్ర నిర్ణయం తీసుకుందా? లేక ఇతర ఒత్తిళ్లు ఏమైనా ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థుల ఆత్మహత్యలు తరచూ జరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.వసంత ఆత్మహత్యకు ప్రేమ విఫలం కావడం కారణమని వైరల్ అవుతోంది.

# బిజినెస్

## ఏసీ ప్రియులకు బ్యాడ్ న్యూస్

## 15% వరకు పెరగనున్న ధరలు!



ఈ ఏడాది వేసవి కాలం రాకముందే ఎండలు మండిపోతున్నాయి. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం గతంతో పోలిస్తే.. భారీగా ఎండల తీవ్రత ఉండనుంది. ఈ క్రమంలో ఎండ వేడి నుంచి రక్షించుకునేందుకు సామాన్య మధ్యతరగతి కుటుంబాలు ఏసీ (ఎ౦అ)లు కొనుక్కొవాలనే ప్రణాళికల్లో ఉన్నారు. అలాంటి వారికి తాజా పరిణామాలు షాక్ ఇస్తున్నాయి. ఏసీల తయారీలో ఉపయోగించే ముడి సరుకుల ధరలు భారీగా పెరగడం, రూపాయి విలువ పడిపోవడంతో ఏసీల ధరలను 5 నుంచి 15 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని ఎండీ ముకుందన్ మేనన్ చెప్పుకొచ్చారు. ముఖ్యంగా ఏసీల తయారీలో అత్యంత కీలకమైన రాగి ధర అంతర్జాతీయ మార్కెట్లో టన్నుకు 13 వేల డాలర్లకు చేరడం ఉత్పత్తి వ్యయంపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. దీనికి తోడు కొత్త ఎనర్జీ సేవింగ్ నిబంధనల వల్ల ఏసీల తయారీలో అదనపు మెటీరియల్ వాడాల్సి వస్తోందని, దీంతో ఒక యూనిట్ ధర గణనీయంగా పెరుగుతుందని వోల్టాస్ ఎండీ ముకుందన్ మేనన్ స్పష్టం చేశారు. ధరలు పెరిగినప్పటికీ, ఈ ఏడాది ఏసీల అమ్మకాలు మాత్రం 15 నుంచి 20 శాతం మేర పెరుగుతాయని కంపెనీ ఆశాభావం వ్యక్తం చేస్తోంది. ముఖ్యంగా మొదటిసారి ఏసీ కొనేవారి సంఖ్య పెరగడం, తీవ్రమైన ఎండల ప్రభావం వల్ల డిమాండ్ అధికంగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్లో 18 శాతం వాటాతో అగ్రస్థానంలో ఉన్న వోల్టాస్, పెరుగుతున్న డిమాండ్‌ను తట్టుకునేలా తన ఉత్పత్తి సామర్థ్యాన్ని కూడా పెంచుకుంటోంది. రాబోయే రెండేళ్లలో విడిభాగాల దిగుమతులను తగ్గించి, భారత్‌లోనే 90 శాతం మేర తయారీ చేపట్టాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది.

## అన్‌లిస్టెడ్ కంపెనీల జాబితాలో

## రిలయన్స్ రిటైల్ అగ్రస్థానం





దేశీయ స్టాక్ మార్కెట్లో లిస్ట్ కాకుండా ఉన్న కంపెనీల్లో రిలయన్స్ రిటైల్ సంస్థ భారీ ఆదాయంతో అగ్రస్థానం సొంతం చేసుకుంది. మంగళవారం జేఎమ్ ఫైనాన్షియల్, హురున్ ఇండియా విడుదల చేసిన అన్‌లిస్టెడ్ జెమ్స్–2026 జాబితాలో రిలయన్స్ రిటైల్ రూ. 2.7 లక్షల కోట్ల భారీ ఆదాయంతో దేశంలోనే అతిపెద్ద అన్‌లిస్టెడ్ కంపెనీగా అగ్రస్థానంలో నిలిచింది. దీని తర్వాత రూ. 83,105 కోట్ల ఆదాయంతో ఈ–కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ రెండో స్థానం దక్కించుకుంది. ఈ జాబితాలో దేశంలోని 100 పెద్ద అన్‌లిస్టెడ్ కంపెనీలు ఉన్నాయి, ఇవి ఒక్కొక్కటి కనీసం రూ. 1,000 కోట్ల ఆదాయాన్ని ఆర్జిస్తున్నాయి. జేఎమ్ ఫైనాన్షియల్, హురున్ ఇండియా నివేదిక ప్రకారం, రూ. 66,000 కోట్లతో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ మూడో స్థానంలో ఉంది. ఈ వంద కంపెనీలు సంయుక్తంగా 2025లో రూ. 8.9 లక్షల కోట్ల ఆదాయాన్ని ఆర్జించాయి. ఈ కంపెనీలన్నిటి విలువ రూ. 28.5 లక్షల కోట్లు. ఇవి దాదాపు 12 లక్షల మందికి ఉపాధిని కల్పిస్తున్నాయి. దేశంలో అన్‌లిస్టెడ్ కంపెనీలు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని, దేశ ఆర్థికవ్యవస్థలో బలమైన విభాగంగా మారాయని ఈ గణాంకాలు సూచిస్తున్నాయని, వీటిలో చాలావరకు భవిష్యత్తులో ఐపీఓలుగా వస్తాయని నివేదిక తెలిపింది. ఈ జాబితాలో కొన్ని కంపెనీలు చాలా వేగంగా అభివృద్ధి చెందాయి. టాటా ఎలక్ట్రానిక్స్ 3,173 శాతంతో రికార్డు స్థాయి వృద్ధి రేటును నమోదు చేయగా, టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ 904 శాతం, జేఎస్‌డబ్ల్యూ వన్ ప్లాట్‌ఫామ్‌లు 522 శాతం వృద్ధి చూశాయి. ఈ వృద్ధి ఎలక్ట్రానిక్స్ తయారీ, ఎలక్ట్రిక్ వాహనాలు, డిజిటల్ బీ2బీ ప్లాట్‌ఫామ్ వంటి రంగాలలో పెరుగుతున్న డిమాండ్‌ను చూపిస్తుందని నివేదిక పేర్కొంది.

## మహీంద్రా యూనివర్సిటీ 50కు పైగా విశ్వవిద్యాలయాలు,

# విద్యాసంస్థల ఐరో, ఈథర్ 2026 ఉత్సవం

మహీంద్రా యూనివర్సిటీ తన వార్షిక క్రీడా, టెక్నో–సాంస్కృతిక ఉత్సవాలైన ఐరో, ఈథర్ తాజా సంచికలను విజయవంతంగా నిర్వహించింది. దేశవ్యాప్తంగా 50కు పైగా కళాశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్న ఈ వారాంత వేడుకలు క్రీడాకారులు, కళాకారులు, సృజనశీలులను ఒకే వేదికపైకి తీసుకువచ్చాయి. సమగ్ర విద్యా విధానం నాయకత్వాభివృద్ధిపై విశ్వవిద్యాలయం కట్టుబాటును ఈ వేడుకలు మరింత బలపరిచాయి. ఐరో 2026 సందర్భంగా విశ్వవిద్యాలయ ప్రాంగణం ఉత్సాహభరిత క్రీడా వేదికగా మారింది. 20కు పైగా క్రీడా విభాగాల్లో పోటీలు నిర్వహించబడ్డాయి. ఖో–ఖో, పవర్‌లిఫ్టింగ్, పూల్ మరియు స్నూకర్, ఈత (ఫ్రీ స్టైల్, బ్యాక్ స్ట్రోక్, బ్రెస్ట్ స్ట్రోక్), టేబుల్ టెన్నిస్, టెన్నిస్, త్రోబాల్, వాలీబాల్, యోగా వంటి విభాగాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.ఈ క్రీడా ఉత్సవంలో బిట్స్ పిలాని, ఐ ఐ టి మద్రాస్, ఐ ఐ టి హైదరాబాద్, వోక్సెన్ యూనివర్సిటీ, నల్సార్ లా యూనివర్సిటీ, అనురాగ్ యూనివర్సిటీ, సింబయోసిస్ హైదరాబాద్, ఓ.పి. జిందాల్ యూనివర్సిటీ తదితర విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొన్నారు. మహీంద్రా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ యాజులు మేదురి మాట్లాడుతూ, “మహీంద్రా యూనివర్సిటీ ఆత్మ అకాడెమిక్ కఠినతను సృజనాత్మకత, నాయకత్వం, బాధ్యతతో సమన్వయం చేయడంలో ఉంది. ఐరో ఈథర్ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలు. ఇవి యువతలో బాధ్యతాభావాన్ని పెంపొందించి, భారీ స్థాయి ఈవెంట్లను నిర్వహించే సామర్థ్యాన్ని, నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేస్తాయి. టోర్నమెంట్ల నిర్వహణ, సాంస్కృతిక అనుభవాల రూపకల్పన, దేశవ్యాప్తంగా సహ విద్యార్థులతో పరస్పర చర్యల ద్వారా వారు నాయకత్వం, నిర్ణయాత్మకత, జట్టు భావనను ఆచరణలో నేర్చుకుంటారు. ఈ అనుభవాలు వారికి వృత్తి, సామాజిక రంగాల్లో విశ్వాసంతో ముందుకు సాగేందుకు దోహదపడతాయని యాజులు మేదురి అన్నారు.క్రీడా ఉత్సాహానికి తోడుగా ఈథర్ 2026 సాంస్కృతిక వేదికగా ఆకట్టుకుంది. విద్యార్థులు మరియు విశ్వవిద్యాలయ నాయకత్వం సంయుక్తంగా రూపకల్పన చేసిన ఈ వేడుకలో



సాహిత్య పోటీలు, వాదోపవాదాలు, క్విజ్‌లు, సినిమా మరాథాన్‌లు, ఇంటరాక్టివ్ అడ్వెంచర్ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. సంగీతం, నృత్యం, దృశ్యకళలు, సినిమా, గేమింగ్ వంటి విభిన్న వ్యక్తీకరణ రూపాలు ఈ ఏడాది ప్రత్యేకతగా నిలిచాయి. న్యూస్‌పేపర్ అప్–సైక్లింగ్, లోగో లోకో, నియాన్ రైడ్, గ్రాఫిటీ ల్యాబ్స్, ఫ్రేమ్ ఫిల్మ్ ఫెస్టివల్ ఫైనల్స్, ఫ్రేమ్ అండ్ ఫేమ్, ట్రెజర్ హంట్, కామిక్ స్కిట్స్, స్టాండ్–అప్ కామెడీ వంటి పోటీలు నిర్వహించబడ్డాయి. ఉస్మానియా యూనివర్సిటీ, లయోలా అకాడమి,నిఫ్ట్ హైదరాబాద్, బిట్స్ గోవ, సీబీఐటీ తదితర విద్యాసంస్థల విద్యార్థులు ఈథర్ 2026లో పాల్గొన్నారు. “వన్స్ అపాన్ ఎ టైమ్”, “స్మాష్ ది స్టిగ్మా” వంటి కార్యక్రమాలు సంభాషణ సృజనాత్మకతకు వేదికగా నిలిచాయి. బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్ అండ్ వాయిసెస్, బ్యాటిల్ ఆఫ్ బీట్స్ (సోలో, డ్యూయెట్, గ్రూప్ విభాగాల్లో), క్రౌన్ అండ్ కల్చర్ వంటి పోటీలు ఉత్సాహభరిత స్పందనను సాధించాయి.

# టాటా సన్స్ చైర్మన్‌గా చంద్రశేఖరన్

## మూడవ టర్మ్‌పై నిర్ణయాన్ని వాయిదా వేసిన బోర్డు

టాటా సన్స్ చైర్మన్‌గా నటరాజన్ చంద్రశేఖరన్‌ను మూడవసారి చైర్మన్‌గా కొనసాగించే నిర్ణయాన్ని టాటా సన్స్ బోర్డు మంగళవారం వాయిదా వేసింది. ఈ నిర్ణయంతో టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీలో నెలకొన్న విభేదాలను సూచిస్తుందని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. 2017లో టాటా సన్స్ చైర్మన్‌గా చంద్రశేఖరన్ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం రెండో టర్మ్ పదవీకాలం 2027, ఫిబ్రవరిలో ముగియనుంది. ఆయన పదవీకాలాన్ని పొడిగించడంపై బోర్డు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని జాతీయ మీడియా తెలిపింది. అయితే, మంగళవారం జరిగిన బోర్డు సమావేశంలో ఈ అంశం గురించి చంద్రశేఖరన్ స్వయంగా వాయిదా వేయాలని కోరినట్టు తెలుస్తోంది. బోర్డు సమావేశంలో సభ్యులు ఆయన కొనసాగాలని మద్దతివ్వగా, టాటా ట్రస్ట్ చైర్మన్‌గా ఉన్న నోయల్ టాటా అభ్యంతరాలు తెలిపారు. కొత్త వ్యాపారాల విషయంలో చర్చించాల్సిన విషయాలు ఉన్నాయని, దీనికితోడు చంద్రశేఖరన్ పునర్నియామకంపై ఆయన సందేహాలు వ్యక్తం చేసినట్టు జాతీయ మీడియా నివేదికలు వెల్లడించాయి. ముఖ్యంగా టాటా సన్స్ లిస్టింగ్‌కి వెళ్లకపోవడం, రిస్క్ ఉన్న పెట్టుబడులకు సంస్థ దూరంగా ఉండటం, అప్పులు, ఎయిర్‌ఇండియా అప్పులను తగ్గించడం వంటి అంశాలను నోయల్ టాటా లేవనెత్తినట్టు సమాచారం. దీంతో కొందరు సభ్యులు ఓటింగ్ ప్రతిపాదన చేయగా, చంద్రశేఖరన్ ప్రస్తుతానికి ఈ అంశాన్ని వాయిదా వేయాలని కోరారు.



# స్పోర్ట్స్


# భారీ విజయం కావాలి

టి20 ప్రపంచకప్‌లో ఒక్క మ్యాచ్‌లో పరాజయం భారత్ పరిస్థితిని ఒక్కసారిగా మార్చేసింది. ఇటీవలి ఫామ్‌ను బట్టి చూస్తే దర్జాగా సెమీఫైనల్ చేరాల్సిన టీమ్ ఇప్పుడు ఒత్తిడిని అధిగమించి తప్పనిసరిగా వరుస రెండు మ్యాచ్‌లు గెలవడంతో పాటు రన్‌రేట్‌పై కూడా ఆధారపడాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో జింబాబ్వేతో పోరుకు టీమిండియా సిద్ధమైంది. ఒకవైపు మన బ్యాటింగ్‌లో తడబాటు కనిపిస్తుండగా, మరోవైపు లీగ్ దశలో ఆస్ట్రేలియా, శ్రీలంకలను ఓడించిన జింబాబ్వేను ఏమాత్రం తక్కువ అంచనా వేయడానికి వీల్లేదు. ఈ మ్యాచ్‌లో భారీ తేడాతో విజయం సాధిస్తేనే వెస్టిండీస్‌తో జరిగే తర్వాతి పోరులో వ్యూహాల గురించి చర్చించేందుకు భారత్‌కు ఇంకా అవకాశం మిగిలి ఉంటుంది!

చెన్నై: వరల్డ్ కప్ ‘సూపర్ ఎయిట్స్’లో భాగంగా తమ రెండో మ్యాచ్‌లో బరిలోకి దిగేందుకు టీమిండియా సన్నద్ధమైంది. నేడు జరిగే ‘గ్రూప్––1’ పోరులో జింబాబ్వేతో భారత్ తలపడుతుంది. ఇరు జట్లూ తమ తొలి మ్యాచ్‌ల్లో చిత్తుగా ఓడి రన్‌రేట్‌లో బాగా వెనుకబడిపోయాయి. ఓడిన జట్టు సెమీస్ ఆశలు ఇక్కడే ముగిసిపోతాయి. బలాబలాలపరంగా జింబాబ్వేకంటే భారత్ చాలా పెద్ద స్థాయిలో ఉంది. అయితే దక్షిణాఫ్రికా చేతిలో ఓటమితో టీమిండియా అజేయమేమీ కాదని తేలగా... పోరాడితే పోయేదేం లేదన్నట్లుగా ఆడే జింబాబ్వే మరో సంచలన ప్రదర్శనపై గురి పెట్టింది.

### సామ్సన్‌కు చాన్స్!

గత మ్యాచ్ ఆడిన తుది జట్టు నుంచి కనీసం రెండు మార్పులతో భారత్ బరిలోకి దిగే అవకాశం కనిపిస్తోంది. టోర్నీలో ఆడిన ఒకే ఒక మ్యాచ్‌లో విఫలమైన సంజు సామ్సన్‌ను ఇప్పుడు టీమ్ వ్యూహంలో భాగంగా మళ్లీ ఆడించాలని మేనేజ్‌మెంట్ భావిస్తోంది. భారత్ టాప్––3 ఎడంచేతి వాటం బ్యాటర్లే కావడం, ప్రత్యర్థి జట్లు ఆరంభంలోనే ఆఫ్ స్పిన్నర్‌తో బౌలింగ్ చేయించి కట్టడి చేస్తుండటం జట్టును ఇబ్బంది పెట్టింది. మూడు డకౌట్‌ల తర్వాత గత మ్యాచ్‌లో అభిషేక్ శర్మ కొన్ని పరుగులు చేసినా అతని బ్యాటింగ్‌లో తడబాటు కనిపించింది. మరోవైపు ఇషాన్ కిషన్ కూడా ఆఫ్‌స్పిన్నర్‌కే అవుటయ్యాడు. దాంతో కుడిచేతి వాటం సామ్సన్‌ను టాపార్డర్‌లో ఆడించేందుకు టీమిండియా సిద్ధమైనట్లు తెలుస్తోంది. అయితే సామ్సన్‌ను ఆడించేందుకు తిలక్ వర్మ లేదా రింకూ సింగ్‌లలో ఎవరిని తప్పిస్తారనేది చూడాలి. దక్షిణాఫ్రికాతో అక్షర్ పటేల్‌ను కాకుండా వాషింగ్టన్ సుందర్‌ను ఆడించి తీవ్ర విమర్శలపాలైన



మేనేజ్‌మెంట్ ఇప్పుడు మళ్లీ అక్షర్‌ను టీమ్‌లోకి తీసుకోవచ్చు. జింబాబ్వే బ్యాటర్లలో ఎక్కువ మంది కుడిచేతి వాటంవారే కావడం అక్షర్ రాకకు మార్గం సుగమం చేసింది. మళ్లీ ఫామ్‌లోకి వచ్చేందుకు అభిషేక్‌కు ఇది సరైన సమయం కాగా... సూర్యకుమార్, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా ఎంత దూకుడుగా ఆడతారన్నది చూడాలి. బౌలింగ్ విషయంలో భారత్‌కు ఎలాంటి ఆందోళన లేదు. బుమ్రా, అర్ఈ?షదీప్‌లతో పాండ్యా పేస్ భారం మోస్తుండగా... ప్రధానాస్త్రం వరుణ్ జింబాబ్వేను బాగా ఇబ్బంది పెట్టగలడు. సొంతగడ్డపై ఇప్పుడు వరుణ్ వరల్డ్ నంబర్‌వన్ బౌలర్‌గా బరిలోకి దిగనున్నాడు.

### రజాపై భారం...

జింబాబ్వే జట్టుపై ఈ మ్యాచ్‌కు సంబంధించి ఎలాంటి ఒత్తిడీ లేదు. లీగ్ దశలో ఆస్ట్రేలియాను, సొంతగడ్డపై శ్రీలంకను ఓడించిన సంతృప్తితో ఆ జట్టు స్వదేశానికి వెళ్లవచ్చు. అందువల్ల కూడా ఇప్పుడు జింబాబ్వే మరింత ప్రమాదకరం. పోరాడితే భారత్‌పై కూడా పైచేయి సాధించవచ్చనే ధైర్యం ఆ జట్టులో కనిపిస్తోంది. ప్రధాన పేసర్లయిన ఎన్‌గరవా, ముజరబాని పవర్‌ప్లేలో వికెట్లు తీసి శుభారంభం అందించగలరు. లెగ్ స్పిన్నర్ క్రీమర్ కూడా బ్యాటర్లను ఇబ్బంది పెట్టగల సమర్థుడు. టోర్నీలో జట్టు తరఫున టాప్ స్కోరర్‌గా ఉన్న బెన్నెట్‌తో పాటు ర్యాన్ బర్ల్ కీలకం కానున్నారు. జట్టులో ఇద్దరు ఆల్‌రౌండర్లు ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. బ్రాడ్ ఇవాన్స్ తన మీడియం పేస్‌తో టోర్నీలో ప్రభావం చూపించగా, ప్రధాన గెలుపు భారం కెపట?టన్ సికందర్ రజాపైనే ఉంది. బ్యాటింగ్‌లో ముందుండి నడిపిస్తున్న రజా, తన ఆఫ్‌స్పిన్‌తో నిలకడగా రాణించాడు. విండీస్‌తో గత పోరులో భారీ తేడాతో ఓడినా... జింబాబ్వే పట్టుదలగా ఆడితే ప్రత్యర్థిని ఇబ్బంది పెట్టగలదు.

### పిచ్, వాతావరణం

చిదంబరం స్టేడియంలోని పిచ్‌లు ఈ టోర్నీ మొత్తంలో బ్యాటింగ్‌కు బాగా అనుకూలించాయి. బౌలర్లకు ఏమాత్రం సహకరించలేదు. కాబట్టి భారీ స్కోరుకు అవకాశం ఉంది. మ్యాచ్ రోజు వర్షసూచన లేదు.

1 టి20 వరల్డ్ కప్‌లో భారత్, జింబాబ్వే మధ్య ఒకే ఒక మ్యాచ్ జరిగింది. 2022లో జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్ 71 పరుగులతో గెలిచింది.

1 భారత్‌లో భారత్‌తో టి20ల్లో జింబాబ్వే తలపడటం ఇదే తొలిసారి. గతంలో భారత గడ్డపై జింబాబ్వే 5 టెస్టులు, 19 వన్డేల్లో టీమిండియాను ఎదుర్కొంది.

భారత్: సూర్యకుమార్ (కెప్టెన్), అభిషేక్, సామ్సన్, ఇషాన్ కిషన్, దూబే, పాండ్యా, రింకూ/ తిలక్, అక్షర్, అర్ష్ దీప్, వరుణ్, బుమ్రా.

జింబాబ్వే: రజా (కెప్టెన్), మరుమని, బెన్నెట్, మైర్స్, బర్ల్, మున్‌యోంగా, ముసెకివా, ఇవాన్స్, క్రీమర్, ముజరబాని, ఎన్‌గరవ

# శ్రీలంక ఖేల్ ఖతం




**కొలంబో:** టి20 ప్రపంచకప్‌కు సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్న శ్రీలంక సొంతగడ్డపై కనీసం సెమీఫైనల్‌కు కూడా చేరకుండానే నిష్క్రమించింది. ‘సూపర్ ఎయిట్స్’లో భాగంగా తొలి మ్యాచ్‌లో ఇంగ్లండ్ చేతిలో చిత్తయిన లంక... ఇప్పుడు న్యూజిలాండ్ చేతిలోనూ ఓడింది. ఫలితంగా రెండు పరాజయాలతో సెమీస్ అవకాశాలు కోల్పోయింది. బుధవారం జరిగిన ‘గ్రూప్––2’ మ్యాచ్‌లో న్యూజిలాండ్ 61 పరుగుల తేడాతో శ్రీలంకపై ఘన విజయం సాధించింది. ఈ గ్రూప్ నుంచి ఇంగ్లండ్ ఇప్పటికే సెమీస్ చేరగా, తాజా విజయంతో కివీస్ అవకాశాలు మెరుగయ్యాయి. శుక్రవారం ఇంగ్లండ్‌తో జరిగే మ్యాచ్‌లో గెలిస్తే కివీస్ కూడా సెమీస్‌లోకి అడుగు పెడుతుంది. ఓడితే శనివారం పాక్, లంక మ్యాచ్ ఫలితం కోసం ఎదురు చూడాల్సి ఉంటుంది. పాక్ ఓడితే కివీస్‌కు చోటు ఖాయమవుతుంది. పాక్ గెలిస్తే అప్పుడు రన్‌రేట్‌లో పోటీ పడాల్సి ఉంటుంది. టాస్ గెలిచిన శ్రీలంక ఫీల్డింగ్ ఎంచుకోగా... ముందుగా బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 268 పరుగులు చేసింది. కెప్టెన్ మిచెల్ సాంట్నర్ (26 బంతుల్లో 47; 2 ఫోర్లు, 4 సిక్స్‌లు), రచిన్ రవీంద్ర (22 బంతుల్లో 32; 3 ఫోర్లు, 1 సిక్స్), కోల్ మెక్‌కోన్‌కీ (23 బంతుల్లో 31 నాటౌట్; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) కీలక ఇన్నింగ్స్ ఆడగా... ఫిన్ అలెన్ (13 బంతుల్లో 23; 3 ఫోర్లు, 1 సిక్స్) ఫర్వాలేదనిపించాడు. 9.2 ఓవర్లు ముగిసేసరికి కివీస్ 75/2తో మెరుగైన స్థితిలోనే ఉంది. అయితే లంక బౌలర్లు చెలరేగడంతో 9 పరుగుల వ్యవధిలోనే ఆ జట్టు 4 వికెట్లు కోల్పోయి 84/6కు చేరింది. ఈ దశలో సాంట్నర్, మెక్‌కోన్‌కీ ఆదుకున్నారు. వీరిద్దరు ఏడో వికెట్‌కు 47 బంతుల్లో 84 పరుగులు జోడించి జట్టుకు గౌరవప్రదమైన స్కోరును అందించారు. చివరి 4 ఓవర్లలో న్యూజిలాండ్ 6 సిక్స్‌లు, 4 ఫోర్లతో 70 పరుగులు రాబట్టడం విశేషం. ఆరు వికెట్లు కోల్పోయే సమయానికి 84 పరుగులు చేసిన కివీస్... తర్వాతి వికెట్ భాగస్వామ్యంలో సరిగ్గా అన్నే పరుగులు చేయడం విశేషం. టి20 వరల్డ్ కప్‌లో గతంలో ఏడో వికెట్‌కు అత్యుత్తమ భాగస్వామ్యం 74 పరుగులు (మైక్ హస్సీ, స్టీవ్ స్మిత్ మధ్య 2010లో) కాగా...సాంట్నర్, మెక్‌కోన్‌కీ దీనిని సవరించారు. మహీశ్ తీక్షణ, దుష్మంత చమీర చెరో 3 వికెట్లు పడగొట్టారు. అనంతరం లక్ష్య ఛేదనలో లంక పూర్తిగా తడబడింది. 20 ఓవర్లలో 8 వికెట్లకు 107 పరుగులు చేసి ఓడిపోయింది. ఇన్నింగ్స్ తొలి బంతికే నిసాంక (0) బౌల్డ్ కావడంతో మొదలైన పతనం వేగంగా సాగింది. అసలంక (5), కుశాల్ మెండిస్ (11), పవన్ రత్నాయకే (10), షనక (3) వరుస కట్టి పెవిలియన్‌కు చేరడంతో 10.3 ఓవర్లలో 46 పరుగులకే జట్టు సగం వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత కమిందు మెండిస్ (31; 4 ఫోర్లు), వెలలాగె (29; 2 ఫోర్లు, 1 సిక్స్) పోరాడినా దాని ప్రభావం ఫలితంపై పడలేదు. రచిన్ రవీంద్ర (4/27) లంకను కుప్పకూల్చగా, హెన్రీకి 2 వికెట్లు దక్కాయి. రచిన్‌కు ‘ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్’ అవార్డు లభించింది.

# హీరోయిన్ షాకింగ్ కామెంట్స్




శ్రీ విష్ణు, నయన్ సారిక జంటగా నటిస్తున్న హిలేరియస్ జాయ్‌రైడ్ 'విష్ణు విన్యాసం'. యదునాథ్ మారుతీ రావు దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ఫిబ్రవరి 27న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ నయన్ సారిక సినిమా విశేషాలు పంచుకున్నారు. 'ఇందులో చాలా డిఫరెంట్ క్యారెక్టర్ చేశాను. నా క్యారెక్టర్‌కి చాలా షేడ్స్ వుంటాయి. కొంచెం ఫీమేల్ డామినేటింగ్‌గా ఉంటుంది. ఫస్ట్ ఆఫ్‌లో అబ్బాయిలకి కాస్త చిరాకు కలిగిస్తుంది. కానీ దానికి కారణం ఏమిటో సెకండ్ హాఫ్‌లో రివీల్ అయిన తర్వాత ఆ క్యారెక్టర్‌ని అందరూ అర్థం చేసుకొని, ఇష్టపడతారు. టీజర్‌లో చూసిన కొన్ని సీన్స్ క్యారెక్టర్ కోసం కథ కోసం చాలా ఇంపార్టెంట్. ఇద్దరు లెక్చరర్స్ మధ్య జరిగే ప్రేమ కథ. స్టూడెంట్స్, యూత్ చాలా బాగా కనెక్ట్ అవుతారు. ప్రేక్షకులను నవ్వించడం నిజంగా కష్టం. విష్ణుకి ఆ కామెడీ టైమింగ్ చాలా నేచురల్‌గా వచ్చేస్తుంది. ఆయనతో వర్క్ చేయడం వెరీ ఫన్ జర్నీ' అని తెలిపింది. ఇంకా తన డ్రీమ్ ప్రాజెక్టు గురించి మాట్లాడుతూ.. నాకు రాజమౌళి సినిమాలో పనిచేయాలని ఉంది. ఆయన సినిమాలో చేయడం నా డ్రీం ప్రాజెక్టుగా భావిస్తున్నా అని అన్నారు. ఇంకా మాట్లాడుతూ.. నేను లాయర్ కావాలనుకున్నాను. కానీ నాకు సినిమాలంటే చిన్నప్పటి నుంచి ఇష్టం ఉండేది. ఆ ఇష్టమే నా కెరియర్‌గా మారింది. నటన విషయంలో నేను చాలా హ్యాపీగా ఉన్నాను అని తెలిపింది.



# బ్రహ్మగిరుల్లో నిధి అన్వేషణ

నాగచైతన్య నిధి అన్వేషకుడి పాత్రలో నటిస్తున్న మిథికల్ అడ్వెంచరస్ థ్రిల్లర్ 'వృషకర్మ'. 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండు దర్శకుడు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ దశలో ఉంది. ఫస్ట్‌గ్లింప్స్‌ను మార్చి 5న విడుదల చేస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. ఇందులో నాగచైతన్య ఓ చీకటి గుహలో నిలబడి చేతిలో ఆయుధం,ౖక్లైంబింగ్ గేర్‌తో సీరియస్ లుక్‌లో కనిపిస్తున్నారు. ఈ సినిమాలో నాగచైత్య ట్రెజర్ హంటర్ పాత్రలో కనిపించనున్నారు. బ్రహ్మగిరి పర్వతాల్లో నిధి అన్వేషణ కోసం అతను చేసే సాహసాలు, ఈ క్రమంలో ఆయనకు పరిచమయ్యే ఓ మార్మిక ప్రపంచం ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచుతుందని, ఈ సినిమా కోసం నాగచైతన్య ప్రత్యేక శిక్షణ తీసుకొని శారీరకంగా మరింత దృఢంగా తయారయ్యారని మేకర్స్ తెలిపారు. మీనాక్షి చౌదరి, స్పర్ష్ శ్రీవాస్తవ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: అజనీష్ బి లోక్‌నాథ్, నిర్మాతలు: బీవీఎస్‌ఎన్ ప్రసాద్, సుకుమార్ బి, దర్శకత్వం: కార్తీక్ దండు.

# ఎమోషనల్ జర్నీగా 'మేడ్ ఇన్ కొరియా'



ప్రియాంక మోహన్, దక్షిణ కొరియా నటుడు పార్క్ హై-జిన్ ప్రధాన పాత్రల్లో నటించిన లేటెస్ట్ చిత్రం 'మేడ్ ఇన్ కొరియా'. తమిళనాడులోని ఒక చిన్న పట్టణానికి చెందిన శెన్బాకి దక్షిణ కొరియాకు వెళ్లాలని గొప్ప కల ఉంది.ఆ కల నిజమవుతున్న ప్రయాణాన్ని చూపించే ఈ సినిమా మార్చి 12న నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు రా.కార్తిక్ మాట్లాడుతూ.. "కొరియన్, తమిళ సంస్కృతుల మధ్య ఉన్న చారిత్రక అనుబంధాలు నాకు ఎంతో ఆసక్తిని కలిగించాయి. అదే ప్రేరణతో ఈ కథను రూపొందించాను. 'మేడ్ ఇన్ కొరియా' హత్తుకునే స్లైస్-ఆఫ్-లైఫ్ చిత్రం. భాషల్ని దాటి ప్రపంచ సంస్కృతులను కలుపుతున్న కథలను ప్రోత్సహించిన నెట్‌ఫ్లిక్స్‌కు ధన్యవాదాలు' అన్నారు. తన పాత్ర గురించి ప్రియాంక మోహన్ మాట్లాడుతూ.. "శెన్బా కలలు ఆశ్చర్యం, ఆసక్తి నుంచి పుట్టినవి. కథ మొదట వినగానే నాకు ఆ పాత్రతో బలమైన అనుబంధం ఏర్పడింది. నెట్‌ఫ్లిక్స్ చిత్రంలో భాగం కావడం మరింత ప్రత్యేకంగా అనిపిస్తోంది' అన్నారు. కాగా.. ఈ చిత్రంలో ప్రియాంక మోహన్ 'శెన్బా' పాత్రలో కనిపిస్తూ ఎమోషనల్ జర్నీని ఎంతో సహజంగా ఆవిష్కరించింది. 'స్క్విడ్ గేమ్' ఫేమ్ దక్షిణ కొరియా నటుడు పార్క్ హే-జిన్‌తో పాటు నో హో-జిన్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు.



# జాగ్రత్త పడకపోతే ఏమీ మిగలదు!

'దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి' అనే మాట చిత్ర పరిశ్రమలో బాగా వినిపిస్తుంటుంది. ప్రత్యేకించి హీరోయిన్ల విషయంలో ఈ మాటని ఇంకాస్త ఎక్కువగా వాడుతుంటారు. హీరోయిన్ తమన్నా కూడా ఇదే విషయాన్ని ఫాలో అవుతున్నారు. "నటీనటులకు దూరదృష్టి అవసరం. లేదంటే మనకంటూ చివరకు ఏమీ మిగలదు?" అని చెబుతున్నారామె. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తమన్నా ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ గురించి మాట్లాడుతూ-- "నేను ఇండస్ట్రీకి వచ్చిన తొలి రోజుల్లో నా ఆర్థిక వ్యవహారాలన్నీ మా నాన్నగారే చూసుకునేవారు. రియల్ ఎస్టేట్, జ్యువెలరీ బిజినెస్ వంటి వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టడం నేర్పించడంతోపాటు మార్గనిర్దేశం చేశారు.ప్రస్తుతం నేను రియల్ ఎస్టేట్, నగల వ్యాపారాలతోపాటు ఇతర రంగాల్లో పెట్టుబడులు పెట్టాను. భవిష్యత్తులో అవే నాకు ఉపయోగపడతాయి. ఇండస్ట్రీలో ప్రతి శుక్రవారం ఒకరి తలరాత మారిపోతూ ఉంటుంది. అందుకే అవకాశాలు ఉన్నప్పుడే సంపాదించిన డబ్బును సరైన మార్గాల్లో ఆదా చేసుకోవాలి. గ్లామర్ ఉన్నప్పుడే భవిష్యత్తు కోసం పెట్టుబడులు పెట్టాలి. లేదంటే చివరకు ఏమీ మిగలదు. కెరీర్ ముగిశాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది" అని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే... ప్రస్తుతం బాలీవుడ్‌లో వరుస అవకాశాలతో దూసుకెళుతున్నారు తమన్నా. 'వ్వాన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్, రేంజర్, ఐపీఎస్ మారియా, వి. శాంతారామ్, రాగిణి 3, నో ఎంట్రీ 2, బోలే చూడియా' వంటి హిందీ సినిమాలు ఆమె చేతిలో ఉన్నాయి.




# రెండో రిలీజ్‌లో కూడా రెచ్చిపోతున్న 'అతడు'

సూపర్ స్టార్ మహేష్ బాబు సినీ ప్రస్థానంలో క్లాసిక్ చిత్రాలలో ఒకటిగా నిలిచిపోయిన వాటిలో 'అతడు' ఒకటి. 2005లో విడుదల అయిన ఈ మూవీ బాక్స్ ఆఫీస్ దగ్గర పెద్ద నెంబర్లను రాబట్టలేకపోయినా ఎంతో మంది ప్రేక్షకుల హృదయాలను మాత్రం గెలుచుకుంది. గత కొద్దికాలంగా తెలుగు సినిమా పరిశ్రమకు సంబంధించిన ఎన్నో సినిమాలను రీ రిలీజ్ చేస్తున్నారు. అలాగే రీ రీ రిలీజ్ లు కూడా చేస్తున్నారు. అందులో కొన్ని సినిమాలకు మంచి కలెక్షన్లు దక్కుతున్నాయి. ఇక మహేష్ నటించిన 'అతడు' సినిమాను కూడా కొంతకాలం క్రితం రీ రిలీజ్ చేశారు. అప్పుడు ఈ క్లాసిక్ కి మంచి కలెక్షన్లు వచ్చాయి. ఇక ఇప్పుడు ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 28వ తేదీన రీ రీ రిలీజ్ చేయనున్నారు. దానికి కూడా అద్భుతమైన రెస్పాన్స్ జనాల నుండి లభిస్తుంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన టికెట్ బుకింగ్స్ బుక్ మై షో లో ఓపెన్ అయ్యాయి. ఇలా ఓపెన్ అయ్యాయో లేదో అలా ఈ సినిమా ట్రేండింగ్లోకి వచ్చేసింది. మహేష్ అభిమానులు ఈసారి కూడా 'అతడు' గట్టిగానే వసూళ్లను రాబడుతుందని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో త్రిష హీరోయిన్గా నటించగా మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహించాడు. సోనూసూద్, ప్రకాష్ రాజు, కోటా శ్రీనివాసరావు, బ్రహ్మానందం, సునీల్, అజయ్ తదితరులు ముఖ్యపాత్రల్లో నటించిన ఈ సినిమాకు మణిశర్మ సంగీతం అందించాడు. జయభేరి బ్యానర్లో ప్రముఖ నటుడు మురళీమోహన్ ఈ చిత్రాన్ని నిర్మించాడు.